

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 278 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, జనవరి, 10, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




### తొక్కిసలాట ఘటన పట్ల
## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

ఢిల్లీ,: బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధపడ్డారని, మృతులకుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమెకోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణిం చారని తెలిసి బాధపడ్డాను. మృతు ల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలి యజేస్తు న్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాల ని ప్రార్థిస్తు న్నాను" అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్ లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో.. ప్రధానమంత్రి కార్యా లయంఇలా పేర్కొంది. "ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జ రిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరి యు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సాను భూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలు గా సహాయం అందిస్తోంది." అని పేర్కొన్నారు.

### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును
## ప్రారంభించిన ప్రధాని మోదీ

**కోల్‌కతా,,జనవరి,09:** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మత పరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ ఛేవారు. ఢిల్లీ నుంచి



బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు.

### నేడు జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్
## సమావేశం



హైదరాబాద్,జనవరి,09, తెలంగాణ పత్రిక: సీఎం రేవంత్ రెడ్డి రేపు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సచివాల యంలో సీఎం అన్ని జిల్లాల కలెక్టర్లతో మీటింగ్ లో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. కాగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. ప్రజల్లోకి ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా తీసుకువెళ్లేం దుకు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టాలని ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాల మీద రేపు సీఎం కలెక్టర్లతో చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించేందుకు కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించిందని తెలుస్తోంది.



### కార్చిచ్చుతో
## కకావికలం

**లాస్‌ఏంజెల్స్‌ను చుట్టుముట్టిన దావానలం**
**వీధుల్లోకి హాలివుడ్ తారలు**
**రక్షిత ప్రాంతాలకు 30 వేల మంది తరలింపు**

లాస్‌ఏంజెల్స్ : అమెరికాలో హాలివుడ్ దిగ్గజ సినీ నటులు, సంపన్నులు అధికంగా నివసించే లాస్‌ఏంజెల్స్ ఈశాన్య ప్రాంతాన్ని దావానలం చుట్టుముట్టింది. దాదాపు 3 వేల ఎకరాలు మంటలకు ఆహుతయ్యాయి. ఇప్పటికే 30 వేల మందికి పైగా ప్రజలను తరలించారు. ఉధృతంగా గాలులు వీస్తుండడంతో మంటలు చాలా వేగంగా వ్యాపిస్తున్నాయి. అధికార యంత్రాంగం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. నగరంలో తీరం పొడవునా గల అత్యంత సంపన్నమైన పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతానికి కూడా మంటలు పాకాయి. ఫలితంగా టామ్ హాంక్స్, మార్క్ హామిల్, హైదీ మాంటెగ్ వంటి పలువురు హాలివుడ్ ప్రఖ్యాత నటులు, రియాల్టీ షో ప్రముఖులు ఇళ్లను వీడాల్సి వచ్చింది.





**అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం**
**కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా**
**అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం**
**బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా**
**బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు**
**అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం**

### తిరుపతి ఘటనపై చంద్రబాబు
## సీరియస్

తిరుపతి,జనవరి 9 : తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

### తిరుపతిలో తొక్కిసలాట
## తీవ్ర బాధాకరం
### - రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,జనవరి9: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తిరుపతి ఆలయంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర బాధాకరం అని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ఆయన సోష ల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు చేశారు. "తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాట తీవ్ర బాధాకరం. మృతులకుటుంబా లకు నా హృదయపూర్వక సంతా పం. గాయపడిన వారందరికీ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించా లని నేను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు.

### మాజీ మంత్రి హరీశ్‌రావు
## గృహ నిర్బంధం


**కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు**



హైదరాబాద్,జనవరి,09,తెలంగాణ పత్రిక: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్‌ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయా లన్న ప్రతిపాదనపట్ల సానుకూలంగా స్పందిం చలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రా వచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కేలక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

### ఓ వైపు చలి..
## మరో వైపు వైరస్..

**హైదరాబాద్,జనవరి,09,తెలంగాణ పత్రిక :** రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు.చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం విధులకు వెళ్లాల్సిన వారు సయితం చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. గీజర్ల వాడకం పెరిగిపోయింది. కరెంట్ బిల్లు కూడా తడిసి మోపెడవుతుంది. తెలంగాణ లో చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మెదక్ లో అత్యల్పంగా 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారుల



తెలిపారు. పటాన్‌చెరులో11.4డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. చలి మంటలతో చలి నుంచి అనేక మంది కాపాడుకుంటున్నారు. అయితే చలి తీవ్రత కారణంగా అనేక మంది వ్యాధుల బారిన పడుతున్నారు. జలుబు,దగ్గు, జ్వరం వంటి రోగాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ ఇటువంటి రోగాలతో వస్తున్న వారితో కిటకిట లాడుతున్నాయని వైద్యనిపుణుల చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఏరియా లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి చంపేస్తుంది. ఏపీలోని ఏజెన్సీల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పాటు హెచ్ఎంపీవీ వైరస్ ఈ కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని భావించి ప్రజలు భయాందోళనలకు గురిఅవుతున్నారు. హైదరాబాద్ వంటి నగరంలో ఉదయం పది గంటలవరకూ వీధులన్నీ నిర్మానుష్యంగాకే కనిపిస్తున్నాయి. చలి దెబ్బకు వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని చిరు వ్యాపారులు చెబుతున్నారు...

## ఆ కూతల పార్టీకి ఎలాంటి ఎజెండా లేదు: అతిషి

న్యూఢిల్లీ,,జనవరి,09: బీజేపీపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తీవ్ర విమర్శలు చెప్పారు. బీజేపీ ఎ ప్పుడూ ప్రత్యర్థి పార్టీలను దూషిస్తూ ఉంటుం దని, ఆ కూతల పార్టీకి ఒక ఎజెండా అంటూ లేనేలేదని ఆమె మండిపడ్డారు. ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ ను దూషించడమే వారికున్న ఏకైక ఎజెండా అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ చీఫ్ మినిస్టర్ అభ్యర్థి ఎవరో కూడా ప్రకటించే స్థితిలో లేదని విమర్శించారు.ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ఢిల్లీ ప్రజలే నిర్ణయించుకోవాలని, బీజేపీ వైఖరిని చూస్తుంటే ప్రజలకు నిర్ణయం తీసుకోవడం చాలా సులువే అనిపిస్తోందని అతిషి వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలోని గోవింద్‌పురిలో ఆప్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అతిషి మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో దిగుతుం డటంతో అక్కడ త్రిముఖ పోరు నెలకొంది.ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9: మాచారెడ్డి అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు పాల్వంచ మండలం వాడి గ్రామంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని మరియు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మాచారెడ్డి ఎస్ఐ అనిల్ పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్య తీసుకొనబడును

## పిట్లం అంబేద్కర్ చౌరస్తాలో సైబర్ నేరాలపై అవగాహన..




తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్–100పై అవగాహన కలిగి ఉండాలని ఏ ఎస్ఐ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్–100కు కాల్ చేయాలని చెప్పారు. మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాం టాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ లింబాద్రి మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09నిజామాబాద్ వినాయక్ నగర్ లో ని ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ తెరిచారు ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లులు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. అవసరమైన చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నడుమ మరమత్తు పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు.

## యాజమాన్యం మాకు అన్యాయం చెయ్యాలి, కార్మికులు నిరవధిక సమ్మె.



తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 9.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మెగా సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించినారు. మీడియాతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి కంపెనీలో వర్కర్ గా పనిచేస్తూ ఉన్నాము, మాకు జీతాలు ఇప్పటివరకు పెంచలేదు,మేము చేసే పని ఒత్తిడి పెరిగింది, పని గంటలు పెరిగినాయి, కానీ మాకు జీతాలు పెంచలేదు కావున మేము నిరవేదిక సమ్మె చేస్తున్నాము, కంపెనీ యజమాన్యానికి అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదు, కంపెనీ యాజమాన్యం మా కార్మికులతో చర్చలు జరపాలని, మీడియా ద్వారాతెలిపినారు. ఈ నిరవధిక సమ్మెలో దాదాపు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 9)జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలం పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గోవర్ధన్ అన్న గారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి విట్టల్ వైద్యనాథ్ యూత్ ప్రెసిడెంట్ మానిక్ దత్త పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## నిరుపేద కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 09 తెలంగాణ పత్రిక: వెల్దుర్తి మండలంలోని పలువురు లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న కుక్కునూరు గ్రామానికి చెందిన బాలమణి 60000, బొప్పిటి రమ 60000, దుంపల రవి 17500, పంతులు పల్లి గ్రామానికి చెందిన అబ్బంపేట సత్తయ్య 20000 నలుగురు బాధితులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఒక్క లక్ష 57వేల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. వారికి మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉపయోగపడే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు కేటాయిస్తున్నారని. నిరుపేదలకు త్వర త్వరగా నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్



రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్ ,మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అన్వేష్ ,వెంకట్ రెడ్డి ,సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధనకై వెయ్యి గొంతుల,లక్ష డప్పులతో లక్షలాదిగా తరలి రండి -ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ

### -మాదిగ జేఏసీ యాచారం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ సర్పంచ్ బోడ కృష్ణ



యాచారం జనవరి 09 (తెలంగాణ పత్రిక): -యాచారం మండలం గున్గల్ గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ యాచారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్,ఉపాధ్యక్షులు బండిమీద కృష్ణ మాజీ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే 59 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని,విద్యా ఉద్యోగం అన్నింటిలోనూ న్యాయం జరుగుతుందని ఆశ బావం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు జైల్లో కేసులు నిర్బంధాలు ఎదుర్కొని,2004 సంవత్సరంలో వర్గీకరణ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలైన తొలి రోజుల్లోనే 20వేల ఉద్యోగాలు 25 వేల మందికి ప్రమోషన్లు రావడం జరిగిందని గుర్తు చేశారు. మాలల కుట్రవల్ల సుప్రీంకోర్టు కేసును కొట్టివేసిందని ఆ సమయంలో చాలామంది ఉప కులాలు ఉద్యోగాలకు క్వాలిఫై అయిన వారు అవకాశం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి సుప్రీంకోర్టు ఏడు మంది జడ్జిలతో ధర్మాసనం మాదిగలకు అనుకూలంగా ఆగస్టు 1న తీర్పునిచ్చిందని,వెనుకబడిన మాదిగలు ఉపకులాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇచ్చిన తీర్పును అమలుకై తెలంగాణ రాజ్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహత్తర పోరాటానికి మాదిగలు సిద్ధమయ్యారని ఫిబ్రవరి 7న హైదరాబాద్ రాజ్యం ఉలిక్కిపడేలా మాదిగలు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా యాచారం మండలం మాదిగ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా జేఏసీ అధ్యక్షుడిగా బోడ కిష్ట,ఉపాధ్యక్షులుగా జోగుఅంజయ్య,కొమ్ము విష్ణు సెక్రటరీ,తొట్ల యాదయ్య,కొమ్ము యాదయ్య,గుంటి ఆగయ్య అశోక్,కట్ల కృష్ణ మస్కు,ఈశ్వర్,సతీష్ మహారాజ్,ఉపకులాల అధ్యక్షుడిగా కందుకూరి బాలరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చెప్పు ఎమ్ ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుంటి మల్లేష్,ఏర్పుల మల్లేష్,రంగారెడ్డి జిల్లా డప్పుల కోఆర్డినేటర్ అధ్యక్షులు అంబేద్కర్ మాదిగ,కాటిక శంకర్ మాదిగ,ఆకారం కృష్ణ,బోడ అబ్బయ్య,యం.ఏ. స్టాలిన్ మాదిగ,చెరుకూరి.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట టైమ్స్'సేవా నిరతి అభినందనీయం..

### తహసిల్దార్,ఎంపీడీవో,ఎస్సై.'నైనాల'లో'ధాన్య'స్మారక కంటి వైద్య శిబిరం..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 9: మానుకోట డిజిటల్ మీడియా సేవా నిరతి అభినందనీయమని తహసిల్దార్ రాజు,ఎంపీడీవో బాలరాజు, ఎస్సై చిర్ర రమేష్ బాబుఅన్నారు. మండలంలోని నైనాలలో గురువారం 'మానుకోట టైమ్స్' డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భూక్య ధాన్య నాయక్ స్మారక ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ షాద్ నగర్ టౌన్ తో కలసి శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మహబూబాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. దీనికి హాజరైె ఆఫీసర్స్ మాట్లాడుతూ.. న్యూస్ ఛానల్ వార్తలను అందించడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని కొనియాడారు. ప్రముఖ జనరల్ ఫిజియన్ డా.విజయ,డా.రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు అందజేసి కంటి సర్జరీలకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో డిజిటల్ మీడియా సిఈఓ బొడ్డు అశోక్,పల్లె దావఖాన వైద్యులు వినీత్,ఏ ఎస్ ఓ ప్రసన్న




రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గడ్డి అశోక్,బాలు నాయక్,మోహన్,భూసాని సోమయ్య, ఉపాధ్యాయులురాజు,ఆర్ఎంపి సంఘం జిల్లా నేత ఖమ్మంపాటి యాకయ్య,ఏఎన్ఎం రమ, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు లక్ష్మీ నరసమ్మ,మహేశ్వరి,కవిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు డబల్ బెడ్ రూమ్ ల

# కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం

### రౌండ్ టేబుల్ సమావేశంలోటి ఎఫ్ టి యు నాయకులు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి. 9 మహబూబ్నగర్ జిల్లా. కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నేడు మహబూబ్నగర్ పట్టణంలోని టిఎఫ్టియు కార్యాలయంలో సంఘం అధ్యక్షులు పి విజయకుమార్ అధ్యక్షతన డబల్ బెడ్ రూమ్ బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ప్రజా గాయకురాలు, అరుణోదయ సాహితీ సాంస్కృతిక సమైక్య అధ్యక్షు లు విమలక్కసమావేశంలో మాట్లాడుతూ వక్తలు ఈ క్రింది డిమాండ్లను చేశారు. సర్వే నంబరు 523 ఇంటి స్థలం పట్టా ప్రభుత్వానికి స్వాధీనం చేసిన వారికి వెంటనే న్యాయం చేయాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలకు పాల్పడిన అధికారులపై, నాయకులపై చర్యలు తీసు కోవాలి మహబూబ్నగర్ అర్బన్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల శ్వేతాపత్రం విడుదల చేయాలి. అక్రమన దారుల నుండి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలి. ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వ సహాయం రూపాయలు 15 లక్షలు ఇవ్వాలని తెలియజేశారు. సుమారుగా15000 మంది ఉన్నారని తెలియజేశారు. ప్రజా పోరాటాల ఫలితంగా 2008, 2013 వరకు అప్పటి ప్రభుత్వాలు దశలవారీగా విచారణ జరిపి సర్వే నంబరు 523లో పేదలకు ఇంటి స్థలం మంజూరు చేస్తూ పట్టాలు జారీ చేయాలని మండల తాసిల్దారు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన నిరసన తెలుపుతూ పోరాటం చేయుట కొరకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎంఎ రహమాన్, పి యాదగిరి,ఎండి జలాల్ పాషా, బాలకృష్ణ, జి గట్టన్న, చంద్రాయుడు, దళితరత్న ఎడ్ల కృష్ణయ్య, మహమ్మద్ అబ్బాస్, గులామ్ మమ్మద్ , మైనార్టీ నాయకులు ఇస్మాయిల్,బషీర్, డబల్ బెడ్ రూమ్ బాధితులు మాధవి, లలిత, ఖైర్ ఉన్నిసా బేగం, ఖాజా బేగం, పద్మావతి, చంద్రమ్మ, పాల్గొన్నారు.

## 'మానుకోట టైమ్స్'సేవా నిరతి అభినందనీయం..

### తహసిల్దార్,ఎంపీడీవో,ఎస్సై.'ధాన్య'స్మారకార్థం'నైనాల'లో కంటి వైద్య శిబిరం..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 9: మానుకోట డిజిటల్ మీడియా సేవా నిరతి అభినందనీయమని తహసిల్దార్ రాజు,ఎంపీడీవో బాలరాజు,ఎస్సై చిర్ర రమేష్ బాబుఅన్నారు. మండలంలోని నైనాలలో గురువారం 'మానుకోట టైమ్స్' డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భూక్య ధాన్య నాయక్ స్మారక ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ షాద్ నగర్ టౌన్ తో కలసి శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పి టల్ మహబూబాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. దీనికి హాజరైె ఆఫీసర్స్ మాట్లాడుతూ.. న్యూస్ ఛానల్ వార్తలను అందించడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని కొనియాడారు. ప్రముఖ జనరల్ ఫిజియన్ డా.విజయ,డా.రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు అందజేసి కంటి సర్జరీలకు రెఫర్ చేశారు. కార్యక్రమం లో డిజిటల్ మీడియా సిఈఓ బొడ్డు అశోక్,పల్లె దావఖాన వైద్యులు వినీత్,ఏ ఎస్ ఓ ప్రసన్న రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గడ్డి అశోక్,బాలు నాయక్,మోహన్,భూసాని సోమయ్య, ఉపాధ్యాయులు రాజు, ఆర్ఎంపి సంఘం జిల్లా నేత ఖమ్మంపాటి యాకయ్య,ఏఎన్ఎం రమ, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు లక్ష్మీ నరసమ్మ,మహేశ్వరి,కవిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



వట్టిపల్లి తెలంగాణ పత్రిక సంగారెడ్డి జనవరి 8 :-వట్ పల్లి మండలంలోని గ్రామానికి చెందిన కుటుంబానికి కాంగ్రెస్ మాజీ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు బాధితుడు గాజుల ఆనంద్ కు 47500 ల చెక్కును సంగారెడ్డి క్యాంప్ ఆఫీసులో అందజేశాడు. మండలంలో ఎలాంటి సమస్య అయినా ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఏ పార్టీ నాయకులైన ఏ పార్టీ కార్యకర్తలైన పార్టీపరంగా చూడకుండా మానవతా దృక్పథంతో ఎలాంటి ఏ పార్టీ కార్యకర్త అయిన నాకు తోచిన సహాయం చేస్తాం వెంటనే మంత్రిగారికి సమస్యల గురించి గారికి తెలియపరుస్తాం మంత్రి గారు అందుబాటు లేకపోయినా తన వంతు స్తోమతను బట్టి సాయం అందించడానికి ముందు ఉంటానని పట్లల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకుడు ప్రవీణ్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన వర్షిత్




పాలకుర్తి జనవరి 09(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా:పాలకుర్తి మండలంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న లకావత్ వర్షిత్ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో ఈనెల 6,7, 8వ తేదీల్లో నిర్వహించిన స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో పాల్గొని రాష్ట్రస్థాయిలో సెకండ్ అవార్డు సాధించారని పాఠశాల యజమాన్యం గురువారం తెలిపింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని సిస్టర్ లిజబెత్ అభినందించారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ నియామకం



గరిడేపల్లి,జనవరి 09(తెలంగాణ పత్రిక):బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడిగా తాళ్ళ మల్కాపురం గ్రామానికి చెందిన కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ కి గురువారం నియామక పత్రం అందజేశారు. గతంలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం అధిష్ఠానం కార్యాచరణ మేరకు నిబద్దుడనై కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ నల్గొండ పార్లమెంట్ ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి చల్లా శ్రీలత రెడ్డి రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వర్లు ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## నూతన హనుమాన్ దేవాలయానికి స్లాబ్ నిర్మాణం



ఎలిగేడు, జనవరి09, (తెలంగాణ పత్రిక)– ముప్పిరితోట గ్రామంలో గత మూడు వందల సంవత్సరాల నుండి పూజలు అందుకున్న హనుమాన్ దేవాలయం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో, శిథిలా వ్యవస్థలో ఉన్న హనుమాన్ దేవాలయం తొలగించి. కొత్తగా దేవాలయాన్ని పునర్ నిర్మించడంలో భాగంగా గురువారం రోజున దేవాలయానికి భక్తులు ఇచ్చిన విరాళాలతో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించామని వచ్చిన భక్తులందరూ అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు ఆలయానికి స్లాబ్ నిర్మించడం జరుగుతుందని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తన వంతు విరాళం అందించాలని ఆలయ నిర్మాణంలో భాగం కావాలని కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కోరారు.



# సంపాదకీయం

## నియంతృత్వానికి చెంపపెట్టు..!

ప్రజావ్యతిరేకత పెల్లుబికినప్పుడు పాలకులు దాని మూలాలను వీక్షించి, సమస్యలను పరిష్కరించటంపై దృష్టి పెట్టటం ప్రజాస్వామికం. అందుకు భిన్నంగా అసహనం పెంచుకొని, నియంతృత్వ ధోరణులకు కోరలు తొడగటం అప్రజాస్వామికం. దాదాపు రెండేళ్లుగా గొంతెత్తుతున్న ప్రజా నిరసనలను, ప్రతిపక్షాల ఘోషను పట్టించుకోని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ అహంకారపూరిత వైఖరి.. ఇప్పుడు అతడి పదవికే ఎసరు పెడుతోంది. మంగళవారం సాయంత్రం అతడు ఆకస్మికంగా తీసుకున్న సైనిక పాలన నిర్ణయంపై దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురై, లక్షలాదిగా వీధుల్లోకి వచ్చారు. తక్షణం ఆ నిరంకుశ ప్రకటనను ఉపసంహరించుకోవాలని గళమెత్తారు. సైనిక దళాల అవరోధాలను అధిగమించి, పార్లమెంటు సభ్యులు రాత్రంతా సభలో చర్చించి, ఆ నియంతృత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేశారు. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ, ఇంకో నాలుగు చిన్న పక్షాలతో పాటు అధికారిక పార్టీకి చెందిన 18 మంది సభ్యులూ అధ్యక్షుడి ప్రకటనకు వ్యతిరేకించారు. దీంతో, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే దక్షిణ కొరియా సైనిక పాలన కోరల నుంచి బయటపడింది. 1953 నుంచి అమెరికా చెప్పుచేతల్లో నడుస్తున్న దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ శుష్కించుకుపోతోంది. పెరిగిన ధరవరలకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. పరస్పర రక్షణ ఒప్పందం పేరుతో అమెరికా సైనిక దళాలు 70 ఏళ్ల నుంచి దక్షిణ కొరియాలో తిష్ట వేసుక్కూర్చొన్నాయి. దాంతోపాటు అమెరికా ఆర్థిక విధానాలకు అనుగుణంగానే దక్షిణ కొరియా నడుస్తోంది. అమెరికా సైన్యంతోనూ, సహకారంతోనూ తమ దేశం గొప్పగా రాణిస్తున్నట్టు దక్షిణ కొరియా పాలక పక్షాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. దీనికి భిన్నంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు యూన్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మరింత క్షీణించాయి. 2022లో 0.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో అధ్యక్షుడిగా ఎన్నికైన యూన్ రెండేళ్లు తిరక్కముందే ప్రజామోదాన్ని కోల్పోయాడు. 2024 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అతడి పీపుల్స్ పవర్ పార్టీ 300 స్థానాలకు గానూ 114 స్థానాలను మాత్రమే పొందింది. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ 156 స్థానాలు సాధించింది. అప్పటినుంచి పార్లమెంటులో అధ్యక్షుడి వైఫల్యాలపై నిలదీయడం పెరిగింది. పార్లమెంటు బయటా ఉద్యోగ, కార్మిక ఉద్యమాలు ఊపందుకున్నాయి. వైద్య రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్లు గత ఫిబ్రవరిలో సమ్మె బాట పట్టారు. తక్షణం సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే- 18 వేల పౌన్ల జరిమానా, మూడేళ్ల జైలుశిక్ష విధిస్తామంటూ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ప్రజాసమస్యలపై అధ్యక్షుడి స్పందనకు ఇదొక ఉదాహరణ మాత్రమే! అన్ని రంగాల ఆందోళనలూ, అభ్యర్థనల పట్లా ఇదే నిరంకుశ వైఖరి కొనసాగింది. నిత్యావసరాల ధరలు నాలుగైదు రెట్లు పెరిగినా ఎలాంటి ఉపశమన చర్యలూ చేపట్టలేదు. ఉల్లి ధరలు భారీగా పెరిగి, ఏప్రిల్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఒక ప్రచారాస్త్రంగా మారింది. అధిక ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే- యూన్ అమెరికాను సంతృప్తపరచటానికి 30 వేల కోట్ల డాలర్ల వ్యయంతో కూడిన అంతరిక్ష సైనికీకరణ ప్రాజెక్టును చేపట్టాడు. దీనిపై ప్రజల్లో, కార్మికుల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సంక్షేమ రంగానికి భారీగా నిధుల కోత పెట్టిన ఈ పద్దును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని స్పష్టం చేశాయి. దీంతో, అధ్యక్షుడు నిరాధారమైన నిందలు మోపాడు. ప్రతిపక్షాలు ఉత్తర కొరియాతో జత కట్టి, దేశద్రోహానికి పాల్పడుతున్నాయంటూ ఎదురుదాడికి దిగాడు. సైనిక పాలన విధించి, ప్రజాస్వామ్యం పీక నులమాలని చూశాడు. ప్రజలూ, ప్రజాప్రతినిధులూ వెంటనే స్పందించి, ఆ నియంతృత్వాన్ని తిప్పికొట్టారు. ఎలాంటి నిబంధనలూ పాటించకుండా ఏకపక్షంగా సైనిక పాలన అస్త్రాన్ని ప్రయోగించిన అధ్యక్షుడు యూన్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. మరోవైపు యూన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకుంటే దేశవ్యాప్త సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి.

## శంషాబాద్ మున్సిపల్ పరిధి చారి నగర్ లో దర్మజి గుంట,గొల్లకుంటను సందర్శించిన: హైడ్రా కమిషనర్ రంగనాథన్



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 09, తెలంగాణ పత్రిక.. చెరువులు,కుంటలు నాళాలు ఏది వదలకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి వాటిని కూలగొట్టి అక్రమార్కులను జైలుకు పంపడం ఖాయమని హైడ్రా కమిషనర్ రంగనాథన్ హెచ్చరించారు. గురువారంశంషాబాద్ మున్సిపల్ పరిధిలో చారి నగర్ లో దర్మజి గుంట,గొల్లకుంటను సందర్శించడం జరిగిందని హైడ్రా కమీషనర్ రంగనాథ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాలాల పక్కన ఉన్న నిర్మాలను వెంబడి తొలగించాలని అధికారులకు సూచించారు. శంషాబాద్ మండలం ధర్మోజికుంట గొల్ల కుంటలో ఉన్న భూమి విస్తరణను తగ్గించి భూ కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ భూమిలో ఉన్న అక్రమ నాళాలపై అక్రమ గోడలు,అక్రమ భవనాల వెంటనే తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రాజేంద్రనగర్,శంషాబాద్ పరిధిలో ఉన్న నాలాలపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణలు చేపట్టిన వాటిని వెంటనే కూల్చివేసి అక్రమార్కులపై ఎట్టి పరిస్థితుల్లోను వదలము అని అక్రమ కట్టడాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్య తీసుకొని సస్పెండ్ వేటు పడుతుందని అన్నారు. కనుక నాళాలు,బఫర్ జోన్ లో ఉన్న భూములపై నిర్మాణాలను వెంటనే అక్రమ కట్టడాలను తొలగిస్తామని హెచ్చరించారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట జనవరి 9( తెలంగాణ పత్రిక ప్రతినిధి) దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన నాచనపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజు సాంబాచారి కుటుంబానికి నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున పదివేల 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఇట్టి రూపాయలను గ్రామ కార్యదర్శి వేముల రవీందర్ రెడ్డి గారు మరియు గ్రామ పార్టీ నాయకులు కొమ్మెర మల్లన్న శ్రీరామోజు రమేష్ శ్రీరామోజు రాకేష్ కొమ్మెర దామోదర్ పాల్గొనడం జరిగినది...

## ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం



నర్సంపేట జనవరి 9( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండలం లోని గుడ్డె ఋగులపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్యాధికారిడా..వి.సోమశేఖర్, డా.బి. బాలాజీ, గార్లు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించవలెను దానివలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు మరియు దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైసర్ యండి జహంగీర్,గోపాల మిత్రులు ఈ. కుమారస్వామి, బి.మధుకర్,ఎండీ. అక్బర్, సి. హెచ్.ప్రసాద్, కె. రాజ్ కుమార్,కె.శివ, సుధాకర్ రెడ్డి గ్రామ రైతు సోదరులు హాజరైనారు .ఈ శిబిరంలో 78పశువులు రాగా 34ఎదకు రాని 29దూడలకు నట్టల నివారణ మందులు 6 గర్భకోశ వ్యాధులు మరియు 18 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## నూతనంగా ఎన్నికైన మండల మరియు పట్టణ అధ్యక్షులకు సన్మానం



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)ఇటీవల నూతనంగా ఎన్నికైన హుజురాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ ను మరియు పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతిని కలిసి సన్మానం చేసిన హుజురాబాద్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు ధూబాసి స్వరూప, అంబాల కోమల, బూరుగుల శృతి, శనిగరం తిరుమల, పులి దీపిక, గొస్కుల రిబ్కా, రాధ, తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## ప్రజాకవి నాగుల సత్యం గౌడ్‌కు భారత్ వరల్డ్ రికార్డు అవార్డు..



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక):హుజరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇంటర్నేషనల్ భారత్ ప్రతిభ రత్న అవార్డు గ్రహీత, ప్రజాకవి, రచయిత సామాజికవేత్త డాక్టర్ నాగుల సత్యం గౌడ్ భారత్ వరల్డ్ రికార్డ్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు కమిటీ సత్యం గౌడ్ సామాజిక, ఆధ్యాత్మిక సేవలను సేవలను గుర్తించి, చతుష్టి కలలు, సంక్రాంతి సంబరాలు, గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రపంచ భారత్ వరల్డ్ రికార్డు అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతిలో గురువారం అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు కమిటీ వ్యవస్థాపకులు కదిరి వెంకటరమణరావు తో పాటు డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ఫార్మర్ ఆఫ్ పార్లమెంట్ అండ్ మినిస్టర్, చకిలం అసోసియేషన్ డైరెక్టర్ చకిలం సుధాకర్, ఇంటర్నేషనల్ ఫిలిం జూరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కమిటీ డాక్టర్ నాగులపల్లి పద్మిని, టీవీ అండ్ మూవీ ఆర్టిస్టు బేబీ శ్రీదేవిలు చేతుల మీదుగా సత్యం గౌడ్ కు అవార్డు ప్రధానం చేశారు. అనంతరం సత్యం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారత్ వరల్డ్ రికార్డు కమిటీ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణ రావు మాట్లాడుతూ... సత్యం గౌడ్ సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రయోజకులుగా ఎదగాలనే సంకల్పంతో సెమినార్లు నిర్వహిస్తూ, ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదగాలని కాంక్షించే సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. కవిగా, రచయితగా సమాజానికి ఉపయోగపడే రచనలు రాణిస్తూ, విలువలు పెంపొందించే రచనలు చేస్తున్న సత్యం గౌడ్ రచనలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ప్రజాకవి రచయిత డాక్టర్ నాగుల సత్యం గౌడ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని, మంచి మార్గాన్ని ఎంచుకొని సన్మార్గంలో జీవిస్తూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశ రక్షణలో, దేశభక్తిలో ముందంజలో ఉండి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. ఎందరో నృత్య కళాకారులను, కవులను, కళాకారులను, సామాజిక వేత్తలను, సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను, ప్రోత్సహిస్తూ కలనే వృత్తిగా దైవంగా భావిస్తూ ఎందరికో సత్కారాలు అవార్డులు, వరల్డ్ రికార్డు అవార్డులు అందజేస్తున్న అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు సంస్థ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణారావు సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు, గురువులు, విద్యావేత్తలు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, వివిధ సంస్థల డైరెక్టర్లు, చైర్మన్లు, న్యాయవాదులు, చిన్నారులు, నృత్య కళాకారుల తదితరులు పాల్గొన్నారు.

## టి.టి.యు క్యాలెండరు ఆవిష్కరణ



సిరిసిల్ల, జనవరి 09,(తెలంగాణ పత్రిక) తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) రాజన్న సిరిసిల్ల జిల్లా క్యాలెండరును జిల్లా విద్యాధికారి బి. జగన్మోహన్ రెడ్డి టి.టి.యు నాయకులతో కలిసి గురువారం గీతానగర్ ఉన్నత పాఠశాలలో రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యా ప్రమాణలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరియు రాబోయే పదవ తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్టం లోనే మొదటి స్థానంలో నిలిపెం దుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంకాలం స్టడీ అవర్ ఉన్నందున అల్పాహారం అందించెందుకు కృషి చేయాలనీ జిల్లా విద్యాధికారిని టి.టి.యు నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో సిరిసిల్ల, తంగళ్లపల్లి, ముస్తాబాద్, గంబీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారులు దూస రఘుపతి, భూక్యా రాజు, రాజిరెడ్డి, గంగారాం, కృష్ణహరి,టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, తడుకల సురేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు స్వర్గం రాధకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల మాణిక్యం,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యాద రవి, దూస మధు, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ రవి, మడికంటి మల్లేశం, గంగారపు చిరంజీవి, వంగాల తిరుపతి రెడ్డి, మహిళ ఉపాధ్యక్షురాలు కె.పావని,జిల్లా కార్యదర్శులు బూర సుమన్, కొండికొప్పుల మంజుల, బి. స్వాతి,అలిశెట్టి శ్రీకాంత్,రాజలింగం, రామ్ బాబు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొబ్బరి చిప్పల సేకరణ వేలం పాట రూ.5,02,000 లక్షలు ఆదాయం



పాలకుర్తి, జనవరి 09(తెలంగాణ పత్రిక):శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో 2025-26 సంవత్సరం కొబ్బ రి చిప్పలు పోగు చేసుకునే బహిరంగ వేలం ద్వారా రూ.5,02,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సర్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం గురువారం ఉదయం 11గంటలకు ఆర్ జె సి ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం, హైదరాబాద్ లో బహిరంగ వేలం నిర్వహించగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మామిండ్ల శ్రీనివాస్ దక్కించుకున్నాడు. కొబ్బరి చిప్పల పోగుచేసుకునే హక్కు కోసం తేదీ,05-11-2024 నపాలకుర్తి మండల కేంద్రం చెందిన రంప నరేందర్ రూ.5,55,000 పాట పాడి హక్కు పొందినప్పటికీ ఆలయానికి డబ్బులు చెల్లించకపోవడంతో రూ.1,00,000 ధరావత్తు సొమ్ము జప్తి చేసి తిరిగి నాలుగోసారి వేలంపాట నిర్వహించినట్లు ఈవో తెలిపారు. ఈ వేలంపాటలో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,సూపర్డెంట్ వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ భవన్లో బి ఆర్ ఎస్ సీనియర్ నేతలతో కలిసి ఏసీబీ విచారణను మాజీ మంత్రి హరీష్ రావు సమీక్షిస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో తెలంగాణ భవన్లో ఉండి హరీష్ రావు మానిటరింగ్ చేస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత తదితరులు ఉన్నారు.

## నిన్న మొన్న వచ్చిన వారికి పదవులు అమ్ముకున్నారు. కాంగ్రెస్ నాయకులపై మహిళ నేతల ఆరోపణ. పార్టీ కోసం జండా మోసినోళ్ళను విస్మరించారు. కాంగ్రెస్ లో పదవుల లొల్లి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09ఇరవై ఏళ్లుగా సభ్యత్వ నమోదు చేసిన సీనియర్లను కాదని కొత్త వారికి పదవులు ఇవ్వడం ఏంటని మహిళ కాంగ్రెస్ నాయకురాలు టౌన్ ప్రెసిడెంట్ రేవతి ప్రశ్నించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డబ్బులు ఇచ్చిన వారికి పదవులు కట్టబెట్టారని ఆరోపిస్తూమహిళ కాంగ్రెస్ స్టేట్ ప్రధాన కార్యదర్శులు పద్మ,మల్లికా, సుజాత, తంబాకు చంద్రకళ, స్టేట్ సెక్రటరీ మల్లిక, టౌన్ ప్రెసిడెంట్ రేవతి అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పార్టీ కి పనిచేయని వాళ్ళను, ప్రతి సారి పార్టీ లు మారే వాళ్ళకు పదవులు అమ్ముకోవడం సిగ్గు చేటని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లో డబ్బుకు విలువ ఉంది గానీ పనిచేసే వారికి విలువ లేదా అని మహిళ నేతలు ప్రశ్నించారు. డబ్బులు తీసుకొని పోస్ట్ లు ఇవ్వడం దరిద్రమైన సంస్కృతి కొనసాగుతుందని,కాంగ్రెస్ పార్టీ అంటే గరీబొల్ల పార్టీ అని చెప్పి, డబ్బులు ఇచ్చిన వారికి పదవులు ఇవ్వడం సరికాదన్నారు. మాకు స్టేట్ లో పోస్ట్ లు ఇచ్చి వయసు ఎక్కువైందని, సరిగా పని చేయడం లేదని సాకులు చెబుతూ నిజామాబాద్ నుంచి మరో ముగ్గురికి పోస్ట్ ఇవ్వడం సరికాదన్నారు. టీ పీ పీ సీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని కష్ట పడి పని చేసిన వారికి న్యాయం చేయాలని కోరారు. పార్టీలు మారి జండాలు మార్చే వారికి పదవులు కట్టబెట్టడం మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బీరు సీసాలో వ్యర్థాలు.. ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) కోటగిరి ప్రతినిధి జనవరి09: మద్యం షాపులో కొనుగోలు చేసిన బీరు సీసాలో ఓ వ్యక్తికి వ్యర్థాలు కనిపించాయి. కంగుతిన్న మందుబాబు వెంటనే వైన్స్ సిబ్బందిని నిలదీశారు. పోతంగల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక వైన్‌షాపులో బీరు సీసా కొనుగోలు చేయగా.. అందులో మలినాలు వచ్చాయి. అది తాగిన ఆయనకు వాంతులయ్యాయి. దీంతో గురువారం బోధన్ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. సదరు మద్యం దుకాణంపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

# సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

## ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09 : సంక్రాంతి పండుగ సెలవులకు ఇంటికి తాళం వేసి వెళ్లే వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధు శర్మ సూచించారు. దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ సూచనలను ఆమె ప్రజలను కోరారు.ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్ లో భద్రపరచుకోవాలన్నారు. ఊరెళ్తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దన్నారు. డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడితే మంచిదన్నారు.గ్రామాలలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని ఆమె సూచించారు . సి.సి కెమెరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు పర్యవేక్షించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం సంబంధిత పోలీసులకు వెంటనే అందించాలన్నారు.. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం రెక్కీ నిర్వహించి , రాత్రి వేళ చోరీలకు పాల్పడుతుంటారని, వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని ముందుగానే చెప్పాలన్నారు.. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఊరికి వెళ్తే మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో వస్తే నమ్మ వద్దన్నారు. కాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ సూచించారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు..దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని ఆమె కోరారు..ఎప్పటికప్పుడు సమాచారం అందించేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని, డయల్ 100 ను కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాసరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక): ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరుల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం కలిసి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఎకరాకు ఏడాదికి రూ. 12,000 ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో సారిక రెడ్డి గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు పదివేలు మాత్రమే ఇచ్చేదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ఏడాదికి ఎకరాకు రూ. 12000 ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరిట గుట్టలకు, రోడ్లకు, ఇళ్ల స్థలాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, సాగుకు వినియోగంలో లేని భూములకు ఇచ్చి రాష్ట్ర ఖజానాను దోచుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలను ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటుపడుతుందని ఆమె పేర్కొన్నారు. అన్నదాతలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని, త్వరలోనే అమలు జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వం మనుగడ కోసం ప్రజల ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీకి ఉంటాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం అన్నారు.

# విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలి

## - దళిత బహుజన శక్తి జిల్లా అధ్యక్షులు డబ్బెట కృష్ణ

కుకునూరుపల్లి, జనవరి 09,(తెలంగాణ పత్రిక )కొండపాక సోషల్ వెల్ఫర్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ వాసు విద్యార్థులకు గేమ్స్ నేర్పించాల్సింది పోయి స్టడీ అవర్స్ కు ఆలస్యమయ్యారని సాకుతో సోయి లేకుండా రాక్షసుని మాదిరిగా 30మంది విద్యార్థులను గొడ్లను బాదినట్లు బాదిన సంఘటన ఎంతో అమానవీయమని దళిత బహుజన శక్తి జిల్లా అధ్యక్షులు డబ్బెట కృష్ణ అన్నారు. గురువారం ఆయన దెబ్బలు తిన్న విద్యార్థులను పరామర్శించి, వారి యొక్క యోగ క్షేమాలను తెలుసుకున్నారు. విద్యా బుద్ధులను నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ఇలా బరితెగించి వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు. ఫిజికల్ డైరెక్టర్ వాసును సస్పెండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించాలని ఆయన కోరారు. చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. టీజీబీఏ జిల్లా గౌరవ అధ్యక్షులు తాడెం దశరథం, కుమార్, స్వామి, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఆఫీసులపై, వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావు: బోసుపల్లి ప్రతాప్

## బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపల్లి ప్రతాప్ పేర్కొన్నారు, "కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి దారుణం

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :హైదరాబాద్, నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై మంగళవారం జరిగిన రాళ్ల దాడిలో గాయపడిన బీజేపీ ఎస్సీ మోర్చా ఆఫీస్ ఇంచార్జ్ నందరాజ్ గారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, యెంకనోళ్ళ వెంకటేష్ (బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), విట్యాల నరసింహ (రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు) పాల్గొన్నారు. బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమై, ఇలాంటి దాడులకు పాల్పడటాన్ని ప్రజలను పక్కదారి మళ్లించేందుకు ప్రయత్నమని విమర్శించారు. రాజకీయ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం గానీ, భౌతిక దాడులకు దిగడముగానీ చేయకూడదని హితవు పలికారు. యెంకనోళ్ళ వెంకటేష్ వ్యాఖ్యలు:ఈ దాడిపై స్పందిస్తూ, "నందరాజ్ గారిపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి," అని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. అవరోధాలు ఉన్నప్పటికీ బీజేపీ ప్రజల పక్షాన నిలబడతుందని, కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, బీజేపీ భౌతిక దాడులకు పాల్పడే పార్టీ కాదని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కలిగిన పార్టీగా బీజేపీ నిలుస్తుందని, ఇలాంటి సంఘటనలు తమ పార్టీని ప్రజల కోసం పనిచేయడంలో ఆపలేవని యెంకనోళ్ళ వెంకటేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం: బీజేపీ నాయకుల పట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తీరును ఖండిస్తూ ముగిసింది.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక):ఆహా ఏమి రుచి తినరా మైమరచి అనే సినిమా పాటను మైమరిపించేలా పలు రకాల వంటకాలను తయారు చేసిన గజ్వేల్ పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు. స్వయంగా విద్యార్థులే తయారు చేసిన పిండి వంటలను పాఠశాలలో ప్రదర్శించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులు తయారు చేసిన పలు రకాల పిండి వంటలు, స్వీట్స్, పాయసం, లడ్డు, జొన్న రొట్టెలు, మిర్చీలు, బజ్జీలు తయారు చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల కరస్పాండెంట్ హరిణ పవన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జంక్ ఫుడ్ అలవాటై పోశకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మంగా ప్రజా పరమైన ధర్మచెరువు

- తెలంగాణ పత్రిక ప్రతినిధులకు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు
- ఆక్రమణ దారుల పట్ల కఠినంగా ఉంటామని హెచ్చరించిన అధికార యంత్రాంగం
- రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



కుకునూరుపల్లి, జనవరి 09,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామంలో గల ధర్మ చెరువు గురించి తెలంగాణ పత్రికలో ప్రచురితమైన ధర్మ చెరువు అన్యాక్రాంతం కథనం పట్ల స్పందించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డికి చెరువు అన్యాక్రాంతంపై సర్వే జరిపి అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం గురువారం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రయివేట్ వ్యక్తుల నుండి దాదాపు ఎకరా భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించారు. గుర్తించిన భూమికి హద్దులు నిర్ణయించారు.

– తెలంగాణ పత్రిక ప్రతినిధులకు అభినందనలు తెలిపిన ప్రజలు

ధర్మ చెరువు అన్యాక్రాంతంపై కథనం ప్రచురించి పత్రికా ద్వారా చెరువు పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సర్వే జరిపి ప్రయివేట్ వ్యక్తుల పరం కాబడిన ప్రభుత్వ భూమిని గ్రామ ప్రజల పరం అవ్వడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ పత్రికకు, పత్రిక ప్రతినిధులకు బొబ్బాయిపల్లి గ్రామ ప్రజలు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. డబ్బున్న వాళ్ళకే కాదు పేద ప్రజలకు కూడా న్యాయం జరుగుతుందని మరొకసారి పత్రిక ప్రతినిధులు నిరూపించారని గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

– ఆక్రమణ దారుల పట్ల కఠినంగా ఉంటామని హెచ్చరించిన అధికార యంత్రాంగం

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారు ఎంతటి వారైన సరే కఠినంగా ఉంటామని జిల్లా అధికార యంత్రాంగం ధర్మ చెరువు వ్యవహారంలో సంకేతం ఇచ్చినట్లు కనిపిస్తుంది. పారదర్శకంగా విచారణ జరిపి ఎన్నో ఏళ్లుగా మరుగున పడి ఉన్న ధర్మ చెరువు అన్యాక్రాంతం పట్ల వృత్తి నిబద్ధతగా వ్యవహరించిన జిల్లా అధికార యంత్రాంగం పట్ల ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు.

– రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు

ధర్మ చెరువు వ్యవహారంలో న్యాయంగా వ్యవహరించిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు బొబ్బాయిపల్లి గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు. అన్యాక్రాంతం కాబడి ప్రయివేట్ వ్యక్తుల పరం అయినా ధర్మ చెరువులో సర్వే జరిపి అన్యాక్రాంతం ప్రజల పరం చేసిన కుకునూరుపల్లి మండల తహసీల్దార్, ఇతర రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ప్రజలు వినమ్ర వందనం సమర్పించారు. ప్రభుత్వ భూమిగా గుర్తించి సూచికలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో ఏదైనా శాశ్వతంగా ప్రభుత్వ భూమి అని సూచించే ఏదైనా కాంక్రీట్ నిర్మాణం జరుపవల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఆధ్యాత్మిక శోభతో మామిడిపల్లిలో మాఘ అమావాస్య జాతర నిర్వహించాలి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి-కళ్యాణ వేదిక నిర్మాణానికి ప్రణాళికలు- మాఘ అమావాస్య జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్

వేములవాడ, జనవరి 09,(తెలంగాణ పత్రిక):మాఘ అమావాస్య జాతర కు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్త దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.జనవరి 29 రోజున మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్ళు వేయాలని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధాంతం చేయాలని అధికారులను ఆదేశించారు.. అలాగె 50 వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.. ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వెంటనే కాంట్రాక్టు రద్దుచేసి నూతనంగా టెండర్లకు పిలవాలని తెలిపారు.ఇప్పటికే వేములవాడ రాజన్నఆలయ అభివృద్ధి, పలు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు..మా ప్రాంతాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని పేర్కొన్నారు..



# ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా మార్నేని ఫణిందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 9 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షునిగా మార్నేని ఫణిందర్ కు అవకాశం దక్కినట్టుగా తెలుస్తుంది, గత ఐదు సంవత్సరముల నుండి డివిజన్ కమిటీని చేయడంతో ఈ సంవత్సరము కార్యకర్తలతో ఎన్నికల పద్ధతిలో డివిజన్ అధ్యక్షునికి దాదాపు ఎదుగురు పోటీ చేయగా అత్యధిక మెజార్టీతో మార్నేని ఫణిందర్ విజయం సాధించాలని తెలుస్తుంది, సీనియర్ నాయకులు సైతం అండగా నిలబడి మార్నేని ఫణిందర్ కు అవకాశం ఇప్పించారని తెలుస్తుంది, ఉప్పల్లో భారతీయ జనతా పార్టీ డివిజన్ కమిటీ గత ఐదు సంవత్సరాలుగా పాత అధ్యక్షుడు ఇతర కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు కార్పొరేట్ ఎలక్షన్స్ ఎమ్మెల్యే ఎలక్షన్స్ కొన్ని ఎలక్షన్లలో పాల్గొని పార్టీకి ముందుకు నడిపించారు అందులో భాగంగా గతంలో జిల్లా, రాష్ట్ర, మజ్దూర్ విభాగంలో నాయకులుగా పనిచేసిన అనుభవం కార్యకర్తలు అందరిని కలుపుకుపోయే గుణం పూర్తిస్థాయిలో పనిచేసే బిజెపి రాష్ట్ర జిల్లా నాయకుల మన్ననలు పొందిన అలాగే జరిగిన ఎంపీ ఎలక్షన్లలో సైతం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి ఉప్పల్ నాయకుల సహాయంతో ఈటల రాజేందర్కు అత్యధిక మెజారిటీతో గెలిపించిన మర్నేని ఫణిందర్ కు డివిజన్ అధ్యక్షుడిగా ఓటు వేసి గెలిపించారని కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుకు నడిచే నాయకుడు కావాలనే ఉద్దేశంతో ఫణిందర్ను డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు అన్నట్టుగా తెలుస్తుంది ఎట్టకేలకు భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షునిగా మారినేని ఫణిందర్ కు అవకాశం దక్కుతున్నదనేది నిజం,



# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పర్యావరణ, ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలో సత్తా చాటిన సిద్దిపేట జిల్లా గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక):మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న రాష్ట్రస్థాయి 52వ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్షిణ 2024-25, ఇన్స్పైర్ మానక్ -2024 ప్రదర్శనలో సిద్దిపేట జిల్లా నుండి 18 ఇన్స్పైర్ ప్రదర్శనలను, 14 సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను, ఒకటి టీచర్ ఎగ్జిబిట్ లో పాల్గొనడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అహమ్మదీపూర్, మండలం గజ్వేల్ విద్యార్థి వికాస్ గైడ్ టీచర్ హఫీజ్ సారథ్యంలో జాతీయ స్థాయికి ఎన్నిక అయ్యారు. జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థులను స్థానిక శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని వారిని ప్రశంసా పత్రాలతో, మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, అహ్మదీపూర్ పాఠశాల ప్రాధానోపాదయులు సుగుణాకర్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణా జాతీయస్థాయికి ఎన్నికైన విద్యార్థులకు గురువారం శుభాకాంక్షలు తెలిపారు.



# అటవీ కళాశాలలో ఉచిత హెల్త్ క్యాంప్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి(ములుగు), జనవరి 09, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్సీఆర్ఐ)లో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనిధి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అటవీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, లయన్స్ క్లబ్, హైదరాబాద్ ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఉచితంగా నేత్ర పరీక్షలు, రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. అనంతరం అందరూ రక్త దానం చేశారు. ఈ శిబిరంలో కళాశాల జాయింట్ డైరెక్టర్ పి శ్రీనివాస్ రావు, డిప్యూటీ డైరెక్టర్ కవిత, ఫిజికల్ డైరెక్టర్ ఉపేంద్ర, పీఈటీ నరేష్, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం స్థలం ఆక్రమణల మాట పూర్తిగా అవాస్తవం



బెల్లంపల్లి 09 జనవరి (తెలంగాణ పత్రిక): స్థానిక బెల్లంపల్లి బస్తీలో గణేష్ మండపం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేశారన్న చర్చ నిరాధారమని సోమవారం కొందరు వ్యక్తులు గణేష్ మండపాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆ బస్తీ మహిళలు తెలిపారు. గణేష్ మండపం స్థలం లో కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఫోటోలు దిగుతున్న విషయం తెలుసుకున్న అక్కడి ప్రజలు కొంత డబ్బు వసూలు చేసి డిసెంబర్ 29 ఆదివారం రోజు ఆ భూమిలో తాత్కాలికంగా ఫైర్వాల్ నిర్మించారు.ఈ విషయమై కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఇలా చేసి జర్నలిస్టులను కూడా తప్పుదోవ పట్టించారని అన్నారు. బస్తీ వాసులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

# నీరు వృధా పట్టించుకోని మున్సిపల్ అధికారులు



దుబ్బాక ప్రతినిధి, జనవరి09(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధి మల్లాయపల్లి రోడ్డులో మిషన్ భగీరథ పైపు లీకేజి కావడంతో వారం రోజులుగా నీరు వృధాగా పారుతున్నాయి. దీనితో రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అర కొరగా నీరు రావడంతో కాలనీ వాసులు నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్, ఛైర్మన్ గన్నే వనితా భూంరెడ్డి మిషన్ భగీరథ పైపు లికేజ్ విషయాన్ని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తులు చేయించాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# (2,520) కిలోల ఎండు గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 ( తెలంగాణ పత్రిక)డి పి ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు వారి పర్యవేక్షణలో గురువారం మధ్యాహ్నం (09.01.2025) స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఉప్పల్ మల్లాపూర్ లో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని ఎస్ వి వి నగర్, మల్లాపూర్ లో పట్టుకున్నారు 1: మదన్ రావ్. శ్రీ దేవ్నాథ్ రామ్, ఎస్ వి వి నగర్, మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (2.520) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను బీహార్ రాష్ట్రం నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.కేసులో పాల్గొన్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్2. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్3. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్కాన్ చేయండి పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయం తెలపండి

## రామగుండం సీపీ శ్రీనివాస్ ఐపిఎస్ -ఐజీ





రామగుండం // జనవరి 09// తెలంగాణ పత్రిక : -పోలీసుల పనితీరు, ప్రవర్తన, ఇతర సమాచారం, అబిప్రాయం తెలపడం కోసం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ సేకరణ తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పోలీస్ స్టేషన్ ల యందు ఫిర్యాదుదారుల, బాధితులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రవర్తన, స్పందించిన విధానం, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ పద్దతిని గురువారం రాష్ట్ర డి.జి.పి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి ఈ క్యూ ఆర్ కోడ్ పద్దతిని ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి రామగుండం పోలీస్ కమీషరేటు పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఈ క్యూఆర్ కోడ్ కు సంబందించిన పోస్టర్ లను పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు, ఆదేశా లను జారి చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుం డా ఏర్పాటు చేయాలి. ప్రతి పోస్టర్ A% సైజ్ లో ఉం డాలి. పోలీస్ స్టేషన్ గేట్లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్ స్టేషన్ వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలి క్యూఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన/వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత స్టేషన్ హౌస్ ఆఫీసర్ వహించాలి. పోలీస్ స్టేషన్ తనిఖి చేసే అధికారులు సిటిజన్ ఫీడ్బ్యాక్ పోస్టర్లు కనిపించేలా మరియు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలి. ప్రజలకు సులభంగా కనిపించే/సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ళ వద్ద, జనసమీకరణ ఉన్నదే ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రజలు, ఫిర్యాదుదారులు,బాదితులు తమ అభిప్రాయాన్ని ఈ క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా తెలియచేయడం కోసం కమీషనరేట్, డిసిపి, ఎసిపి, సర్కిల్, ప్రతి పోలీస్ స్టేషన్ వెబ్సైట్లు, ఫేస్ బుక్ పేజీలు, ఇన్స్టాగ్రామ్ మరియు ట్విట్టర్ పేజీల లో ఈ క్యూఆర్ కోడ్ మరియు దాని డైరెక్ట్ లింక్తో అప్డేట్ లను అప్లోడ్ చేయాలి అని సూచించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్బ్యాక్ పోస్టర్ గురించి డిసిపి లు, ఎసిపిలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. క్యూఆర్ కోడ్ సంబందించిన మైంటెనెన్సు గురించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్/ తెలియజేసే అంశాలు

- ఫిర్యాదులు/ పిటిషన్
- ఎఫ్ఐఆర్ /ఫైర్
- ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు
- పాస్ పోర్ట్ ధ్రువీకరణ
- ఇతర అంశములు:ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ .... పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్ మరియు పాస్పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజల ,బాదితుల అభిప్రాయం నమోదు చేయబడుతుందని రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పోస్టర్లు ప్రధాన కూడళ్ళ వద్ద, జనరద్దీ గల ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై పిటిషనర్లు మరియు బాధితులు తమ అభిప్రాయాన్ని సులభంగా అందించడానికి అవకాశం ఉంటుంది కావున పౌరులు ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని సిపి గారు తెలిపారు.

ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్స్ ,సిఐ లు ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు రవీందర్ , చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ , శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, సిసి హరీష్ ,ఐటి కోర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులను పైసాచికంగా, నిర్దాక్షిణ్యంగా చితకబాదిన పీడీ వాసు

## - ఫిజికల్ డైరెక్టర్ వాసును ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలి
## - గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కొండపాక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ జూనియర్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ వాసు విద్యార్థులకు గేమ్స్ నేర్పించాల్సింది పోయి, వారికి క్రమశిక్షణ నేర్పించాల్సింది పోయి, స్టడీ అవర్స్ కు ఆలస్యంగా వచ్చారని మానవత్వం లేకుండా రాక్షసుని మాదిరిగా వ్యవహరించి దాదాపు 30 మంది విద్యార్థులను ఎక్కడ పడితే అక్కడ కొడితే విద్యార్థులకు వాతలు రావడం జరిగిందని, ముగ్గురు విద్యార్థులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న ప్రతాప్ రెడ్డి కొండపాక లోని సోషల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీని గురువారం సందర్శించి విద్యార్థుల నుంచి బుధవారం జరిగిన ఘటన విషయాలు తెలుసుకొని విద్యార్థులను ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులపై పైశాచికంగా నిర్దాక్షిణ్యంగా చితకబాదిన పీడీ వాసుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి ఫిజికల్ డైరెక్టర్ వాసును ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు చదువుకోడానికి వచ్చిన పేద విద్యార్థులు తెలంగాణ నలుమూలల నుండి వచ్చారని, కాబట్టి విద్యార్థుల పట్ల ప్రేమతో, ఆప్యాయతతో పలకరించి సరియైన పద్ధతిలో నచ్చచెప్పి విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది పోయి సోయిలేకుండా గొడ్లను చితకబాదినట్టు విద్యార్థులను కొట్టడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొండపాక సోషల్ వెల్ఫేర్ స్కూల్, కాలేజీలోని విద్యార్థులతో మాట్లాడుతున్నప్పుడు విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని, వారిలో అభద్రత భావం పెరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు కానీ పీడీలు కానీ విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా ఉంటూ వారికి తెలియని విషయాలు తెలియచెప్పి క్రమశిక్షణ నేర్పించి విద్యను బోధించి విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రతాపరెడ్డి తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. కనీసం విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చినా విద్యార్థులను కలవనీయకపోవడం చాలా దారుణమని ప్రతాప్ రెడ్డి మీడియాకు తెలిపారు. అంతేకాకుండా ప్రతిపక్ష నాయకులు గురుకుల పాఠశాలలను రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శనకు వెళితే కనీసం లోపలికి కూడా అనుమతించకపోవడం చాలా దారుణమని ఇది రేవంత్ రెడ్డి సర్కారుకు సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాలలోని విద్యార్థులు ప్రాణాలను చేతిలో పెట్టుకొని విద్యను అభ్యసిస్తున్నారని ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాంగ్రెస్ సర్కార్ గురుకుల పాఠశాలలను పట్టించుకుని విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారాన్ని పెట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతాపరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, జెడ్పిటిసి రాణి, సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న పెట్రోల్ బంకులు


## ...అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని ప్రజల విమర్శలు



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి09, తెలంగాణ పత్రిక.. వ్యవసాయ పొలాల ప్రక్కన ఓవైపు సెల్ టవర్లు మరోవైపు పెట్రోల్ బంకులు పంటల మీద ఎలాంటి ప్రభావం చూపిస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పెట్రోల్ బంకులు విచ్చలవిడిగా వెళుతున్నాయి. పచ్చని పల్లె గ్రామాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు అవుతున్నాయని దీనివల్ల పంటలపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలతో కళకళలాడాల్సిన పల్లెల్లో సైతం సెల్ టవర్లు ఏర్పాటు చేశారని దీనిపై రేడియేషన్ ప్రభావం ఇప్పటికే ఎంతో దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. అదే మాదిరిగా గ్రామాలలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడం దీనివల్ల ఎలాంటి ప్రభావం చూపనుందోనని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పెట్రోల్ బంకులు ఏర్పాటు కావడం ఆందోళన కలిగించే విషయమని రైతులు మండిపడుతున్నారు. ఓవైపు వరిచేలు మరోవైపు పూల తోటలు ఇలా పచ్చగా ఉండాల్సిన పల్లెల్లో విషపుకుంపటిలా పెట్రోల్ బంకులు ఏర్పాటు కావడం దారుణమైన విషయమని వాపోతున్నారు. మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గొల్లపల్లి తదితర ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు వెలుస్తున్నాయి. వీటికి అనుమతులు ఉన్నాయా ఉంటే ఊరికి ఎంత దూరంలో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు అనేదానిపై ఆరా తీసి విచ్చలవిడిగా వెలుస్తున్న పెట్రోల్ బంకులపై దృష్టి సారించాలని స్థానికులు రైతులు కోరుతున్నారు.

# ఆర్ ఓ ప్లాంట్ మరమ్మతుకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

## హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ..



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన 1986 -88 బ్యాచ్ కు సంభందించిన ఎంపీసీ, బిపిసి విధ్యార్థులు కలిసి మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు.ఇటీవల అట్టి బ్యాచ్ కు సంభందించిన వేల్పుల రత్నం కళాశాలను సందర్శించారు,ఈ క్రమంలో కళాశాలలో శితిలావస్థలోవున్న ఆర్ ఓ వాటర్ ను గమనించి, వారియొక్క అధ్యక్షులతో చర్చించి అట్టి ఆర్ ఓ వాటార్ ప్లాంట్ పునరుద్దరణ కు గాను కాలసిన మొత్తాన్ని మిగతా సభ్యులతో కలిసి గురువారం రోజున కళాశాలకు వచ్చి 25000/- లను చెక్కు రూపేణా కళాశాల ప్రిన్సిపాల్ వి.అంజనేయరావు కి అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ వి అంజనేయరావు మాట్లాడుతూ మీ యొక్క ఆర్థిక సహాయం వల్ల కళాశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందజేసినవారు గా, ముందు తరాలకు ఆదర్శవంతంగా ఉంటారు అని,కొనియాడి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమం లో మైత్రి వేల్పేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి సురేందర్ రెడ్డి,కార్యదర్శి జి రవీందర్,బండ శ్రీనివాస్, గోస్కుల.శ్రీనివాస్,వేల్పుల రత్నం,మిగతా సభ్యులు పాల్గొన్నారు.వీ

# ఉత్సాహంగా రెండవ రోజు క్రీడలు










తెలంగాణ పత్రిక ప్రతినిధి జహీరాబాద్ (జనవరి 9) జహీరాబాద్ పట్టణంలోని స్థానిక డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో మూడు రోజులు ఆట పోటీలు నిర్వహిస్తుట్లు డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ ఆర్ లక్ష్మారెడ్డి తెలియపరిచారు ఆట పోటీలలో భాగంగా కోకో రన్నింగ్ రేస్ లాంగ్ జంప్ స్కిప్పింగ్ మొదలగునవి నిర్వహిస్తున్నారు పిల్లలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఎంతో అవసరమని తెలిపారు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో తోడ్పడుతా యని చెప్పారు ఈ క్రీడలలో పిల్లలతో పాటు ఉపాధ్యాయునిరాలు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు పాఠశాల ప్రిన్సిపల్ జి కవిత శ్రీదేవి సయ్యద్ అజీజ్ పీఈటి మహేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహ పోస్టరు ఆవిష్కరణ..

**- జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ రావుఫ్ సమక్షంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 9యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,తెలంగాణకు ప్రజలకు మొట్టమొదటి ఫ్లోరైడ్ లేని నీటిని అందించిన సుజలదాతఅభినవవివేకానంద,యువజన సంఘాల వారిది భువనగిరి ముద్దుబిడ్డ, స్వర్గీయ జిట్ట బాలకృష్ణారెడ్డి కాశ్య విగ్ర ఆవిష్కరణ మహోత్సవం ఈనెల 12 భువనగిరిలో అమరవీరుల స్తూపం ప్రక్కన ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా, జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య ఆవిష్కరణ జరుగుతుందని జిల్లా మైనార్టీ సెల్ నాయకులు,జిట్టా అభిమాని మహమ్మద్ రాహుప్ మీడియా ద్వారా



తెలిపినారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ కంకల కిష్టయ్య చిలుగూరి సత్తిరెడ్డి శ్రీను సాయిని యాదగిరి కొండూరు సత్తయ్య బత్తిని రవి శీలం స్వామి మచ్చగిరి కలిసి విగ్రహా ఆవిష్కరణ పోస్టర్ ను విడుదల చేశారు,


# సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

చెన్నూర్/ జనవరి 9 (తెలంగాణ పత్రిక):మందమర్రి లో సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని ఒకటో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మండపం ఆవరణలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంకు హాజరైన వారికి కంటి వైద్యులుచిందంఅభిషేక్వైద్యపరీక్షలునిర్వహించారు.అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించడంతో పాటు పలువురికి కళ్ళ జోళ్ళు అందచేశారు.ఈ సందర్భంగా సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ మాట్లాడుతూ. నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్యం బారం కాకూడదనే సదాశయంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించమని. ఇప్పటి వరకు పట్టణంలో నాలుగు వైద్య శిబిరాలు



నిర్వహించి వందలాది మంది నిరుపేదలకు నేత్ర వైద్యం అందించమని.ఉచిత నేత్ర చికిత్సకు ముందుకు వచ్చిన వైద్యుడు చందం అభిషేకం ఆయన పీపీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ లో నమోదు చేయాలి




**-క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ**

**-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 09:జిల్లాలో పోలీస్ లు అందిస్తున్న సేవలపైన ప్రజల అభిప్రాయం తెలుపుట జిల్లా పోలీసు కార్యాలయంలో సిటిజెన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ కలిగిన పోస్టర్ ను జిల్లా ఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ల సేవలు వారి పని తీరు అనగా పోలీస్ స్టేషన్లో పిర్యాదు తీసుకొనుట, ఎఫ్ఐఆర్ నమోదు చేయుట,



ఈ చాలన్ (ట్రాఫిక్ ఉల్లంఘన) పాస్ పోర్ట్ ధృవీకరణ,ఇతర అంశాల పైన మీ యొక్క అభిప్రాయాన్ని ఇక నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా తెలియపరచవచ్చునని జిల్లా ఎస్పి తెలిపారు.జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ లో ఈ యొక్క క్యూఆర్ కోడ్ తో కలిగిన పోస్టర్ అందుబాటులో ఉంటాయని ఎవరికైనా పోలీస్ లు అందిస్తున్న సేవల పైన అభిప్రాయాలు తెలియజేయాలి అంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాన్ని తెలియజేయండి అని అన్నారు.మీ యొక్క అభిప్రాయాన్ని తెలియజేయుటకు ముందుగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి %ట్ట్రజూం://నతీ.ఎవ-నతీ.ఏశీఎ/గ్గుమీఇ-ఎణఎ% లింక్ ఓపెన్ చేసి అందులో తెలపబడిన విధంగా మీ అభిప్రాయాలు తెలపాలని కోరారు.

# గుడి చేరవు,మూల వాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు

**-త్వరలోనే నెరవేరునున్న భక్తుల, పట్టణ ప్రజల చిరకాల స్వప్నం**

**-గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా మరో 2 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు**

వేములవాడ, జనవరి 09,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గుడి చెరువు, మూల వాగులోకి మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.గతంలో మూలవాగులోకి, గుడి చెరువులోకి మీరు కలవకుండా చేస్తానని ఇచ్చిన హామీ మేరకు వేములవాడ పట్టణంలోని బెడ జంగాల కాలనీ నుండి కట్టు కాలువ మీదిగా న్యూ అర్బన్ కాలని వరకు 2 కోట్ల 30 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది.. ఇప్పటికే 2 కోట్ల 90 లక్షలతో న్యూ అర్బన్ కాలనీ నుండి గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా జగిత్యాల బస్టాండు వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి..అలాగే 3 కోట్ల 80 మూల వాగులోకి మురికి నీరు కలవకుండా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగింది.ప్రభుత్వ విప్, వేమలవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో 9 కోట్లతో గుడి చెరువు, మూల వాగు డ్రైనేజీ మల్లింపు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి

# మా భూములను మాకు ఇప్పించండి..






**-పాలేరు సంఘం రైతులు**

భీమారం జనవరి 08(తెలంగాణ పత్రిక ):మా భూములు మాకు ఇప్పించాలని పాలేరు సంఘం రైతులు అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంలోని 138 సర్వే నెంబర్ లో గల పాలేరు సంఘం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి ఇవ్వాలని మా తాత తండ్రుల నుంచి మా వరకు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, ఆ భూమి మాకు జీవన ఉపాధి అని ఆ భూమి మాకు అప్పటి ప్రభుత్వ అధికారులకు ఎన్నో సంవత్సరాలు ఎలాంటి ప్రతిఫలం లేకుండా సేవ చేసినందుకు ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మాకు 138 సర్వేనెంబర్ లో గల భూమిని మనిషికి ఒక ఎకరం చొప్పున 45 మంది రైతులకు భూమిని ఫైనల్ పట్టా చేసి ఇచ్చారు. కానీ గత ప్రభుత్వం అభివృద్ధి అనే పేరుతో పాలేరు సంఘం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన భూములు అన్యాయంగా లాక్కోవడం జరిగిందని వారు వాపోయారు. దీనిపై అప్పటి ప్రభుత్వాన్ని మరియు అధికారులను నిలదీసి, నిరాహార దీక్షలు చేసి, నిరసనలు తెలుపగా వెంటనే స్పందించిన ప్రభుత్వం మీకు వేరే ప్రాంతంలో భూమిని ఇవ్వడం జరుగుతుంది అనే హామీ ఇచ్చారని కానీ దానిని నిలబెట్టకపోవడంతో అప్పటి ప్రతిపక్షమైన కాంగ్రెస్ నాయకులు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే మీ భూములను మీకు తిరిగి ఇస్తానని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మరియు మా ప్రాంతానికి వచ్చిన అద్దంకి దయాకర్ మరియు ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాకు హామీ ఇవ్వడంతో మేము అందరం కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి మా నియోజకవర్గంలో మేము కృషి చేసాము, కానీ ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకుండా పోయింది. అధికారులను ఎన్నిసార్లు అడిగిన ఇది మా పరిధిలో లేదు అని మమ్మల్ని మీ ఇష్టం వచ్చిన కాడ చెప్పుకోండి. అనే సమాధానాలు విసుకు చెందిన మేము చేసేది ఏమి లేక దేనికైనా సిద్ధమై ఎన్నో సంవత్సరాల నుండి రెవెన్యూ రికార్డులలో పట్టా పాస్ బుక్కులు ఉన్న కానీ మమ్మల్ని అన్యాయంగా మా భూములను గుంజుకున్న ప్రభుత్వం వెంటనే మాకు మా భూములు ఇవ్వాలని లేకుంటే మాకు వేరొక ప్రాంతంలో భూమిని చూపించాలని లేకుంటే మా భూములలో మేము వ్యవసాయం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి మా భూములు మాకు ఇవ్వాలని వారు కోరారు.

# రామాలయం దేవాలయం కు నవగ్రహాలకు ఆర్థిక సాయం

**-ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు**

తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (జనవరి 9) మండలంలోని కలకొడిమ గ్రామంలో కలకొడిమేశ్వర రామాలయంలో నవగ్రహాల నిర్మాణానికి గురువారం దాతలు వితరణ అందించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం రాఘవరెడ్డి, వాణి దంపతుల కుమార్తె ప్రముఖ ఎన్నారై భావన 30వేలు వితరణ అందించారు. ఈ నగదును ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసురావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ముందుకొచ్చిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. అనంతరం దాతలను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి



సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, చింతనిప్పు భద్రయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల వెంకటయ్య, వడ్డే కృష్ణవేణి, చెరుకుమల్లి పుష్పావతి, వడ్డే వెంకటయ్య, యలుగోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బర్కత్ పుర పాఠశాలలో సంక్రాంత్రి రంగోలి వేడుకలు.





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09 వాసవి క్లబ్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్పుర పాఠశాలలోని పిల్లలకు రంగుల పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కృపాల్ సింగ్ తెలిపారు. ఈ పోటీలలో 24 మంది బాలికలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు. అందమైన ముగ్గులకు వాసవి క్లబ్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ బహుమతులను అందజేశారు. బాలురకు గాలిపటాలు వితరణ చేశారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించి అందులో ఉపాధ్యాయులు భాగస్వాములై ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు కృపాల్ సింగ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత మరియు గాలిపటం లో ఎగుర వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసుకురావడానికి మరియు ప్రోత్సాహ%శీ% ఇవ్వడానికి పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆఫ్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చెన్న రవీంద్రనాథ్, సెక్రటరీ చింతల బైరయ్య మరియు పాఠశాల సిబ్బంది జోష్న సుచిత్ర ,హర్షిదా ఫిర్దోస్, వింధ్య తాయి ఆనంద్ దిలీపులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసయి జీవితాల్ని నాశనం చేసుకోవద్దు : గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

గోదావరిఖని//జనవరి 09// తెలంగాణ పత్రిక గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో %చీూ% ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ అధ్యక్షతన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ. డ్రగ్స్ మరియు గాంజ సేవించడం వల్ల జీవితంలో అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా గోదావరిఖని లో యువత ఎక్కువగా మత్తు%శ్రీ% పదార్థాలకు బానిసవుతున్నారని దానికి దూరంగా ఉండి మీ కన్నవారి కలలని నిజం చేసి, సమాజంలో ఒక ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, %చీూ% ప్రోగ్రాం ఆఫీసర్ జీడి కనకయ్య, అధ్యాపకులు అబ్దుల్ రెహమాన్,మంతెన శ్రీనివాస్, రాజిరెడ్డి,శంకరయ్య, సతీష్, కమలాకర్,శ్రీ గోదా, ఎస్తేరు రాణి, , శారద, రమాదేవి, శైలజ,రఫిక్, అల్తాఫ్ లు పాల్గొన్నారు.

# శ్రీవేద హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు.

కోటగిరి (తెలంగాణ పత్రిక)జనవరి 9.కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్ లో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా ముగ్గులను వేశారు. ముగ్గులు సాంప్రదాయాలకు చిహ్నమని కొనియాడారు నేటి విద్యార్థులు ముగ్గులను మరిచిపోయే పరిస్థితి ఉందని వాటిని భావితరాలకు గుర్తు చేసేలా పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు రంగోలి పోటీలలో పాల్గొనగా పర్యావరణం పరిరక్షణ ఆడపిల్లలను సంరక్షించుకోవడం షీ టీం ఆవశ్యకత సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేలా విద్యార్థులు వివిధ రకాల ముగ్గులను వేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గులు వేసిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ ప్రిన్సిపల్ అక్షర



ఉపాధ్యాయ బృందం నిర్మల రేష్మ చంద్రకళ నందిని షామిలి హారతి సంధ్య రమ్య శిరీష శ్రీలత సంగీత ప్రవళిక సునీత సావిత్రి సాయి పవన్ సాయిరాం భీమ్రావు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదు.

**-తోట్ల మల్లేష్ యాదవ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు).**



తెలంగాణ పత్రిక జనవరి 9 దండేపల్లి దండేపల్లి మండలంలోని వాస్తవాలను వెలికితీస్తున్న జర్నలిస్టులను తప్పుడు కేసులు బనాయిస్తూ వేధించడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ అన్నారు. జన్నారం మండలంలో ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం మహ్మదాబాద్ సమీపంలోని కడెం ఉప కాలువలో పడి ఉన్న జింక మృత కళేబరం వార్తను ప్రసారం చేసిన రిపోర్టర్ రాజేష్ పై కక్ష్యపూరితంగా వ్యవహరించి తన క్రింది స్థాయి సిబ్బందితో తప్పుడు వార్త అంటూ అసత్య ప్రచారం చేసి ఫిర్యాదు చేయించడం గర్హనీయమని అన్నారు. ప్రభుత్వానికి -ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న జర్నలిస్టులను తప్పుడు కేసులతో బెదిరించాలనుకోవడం హేయమైన చర్య అని అసలు అక్కడ ఉన్న జింక కళేబరం ఏమైంది, జింక మృతి గల కారణాలపై అటవీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు వన్యప్రాణులను రక్షించలేక పోతున్న అటవీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జన్నారం ఎఫ్ఆర్ ఓ జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చెపడాతామని హెచ్చరించారు.,,

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09 సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ విభాగం ఏసిపి వెంకటేశ్వర్ రావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవలి కాలంలో చోటుచేసుకుంటున్న సైబర్ మోసాల గురించి ఏ సీ వెంకటేశ్వరరావు వివరించారు.వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రజల అమాయకత్వం, అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఆర్థిక పరమైన మోసాలకు పాల్పడుతుంటారని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి కూడా ఓటిపి నెంబర్ వెల్లడించకూడదని సూచించారు. బ్యాంకులు ఫోన్ ద్వారా ఓటిపి అడగవని అన్నారు. పోలీసుల పేరిట, కస్టమ్ అధికారుల పేరుతో కూడా ఇటీవలి కాలంలో ఫోన్ కాల్స్ చేస్తూ, కేసుల పేరిట భయభ్రాంతులకు గురి చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా సైట్ల ద్వారా కొందరు యువతులు పరిచయం అయ్యి మాయమాటలతో మభ్యపెట్టి మోసాలకు గురి చేస్తుంటారని అన్నారు. ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్ల ఆచూకీ తెలుసుకొని వారిని కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ సైబర్ విభాగం ద్వారా కృషి చేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురైన వారు ఏమాత్రం సంకోచించకుండా వెంటనే సైబర్ విభాగాన్ని సంప్రదిస్తే మోసగాళ్లను గుర్తించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. అయితే సైబర్ నేరాల పట్ల కనీస అవగాహన ఏర్పరచుకుని అప్రమత్తంగా ఉంటే మోసాలకు ఆస్కారం ఉండదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు,

# నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఎస్సై ఉదయకిరణ్



తెలంగాణ పత్రిక జనవరి 9 దండేపల్లి దండేపల్లి మండలంలోని నేరనియంత్రణలో భాగంగా మేదరిపేటలో నిఘా కెమెరాలను ప్రధాన మైన దుకాణాల వద్ద మెయిన్ చౌరస్తాలో వద్ద ఏర్పాటు చేసుకోవాలని దండేపల్లి ఎస్సై ఉదయకిరణ్ సూచించారు. గురువారం మ్యాదరిపేటలో వ్యాపారస్తుల తో సమావేశం నిర్వహించారు నిఘా నేత్రాలతో నేరాలను నేరస్తులను సులభంగా గుర్తించ వచ్చని అన్నారు అందుకోసం దుకాణదారులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు ఈ సమావేశంలో వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,,

# పద్మశాలి సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ...



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జిల్లా పద్మశాలి సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సిరిగాద లక్ష్మీనరసింహులు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, కోశాధికారి సబ్బని ధర్మపురి, గౌరవ అధ్యక్షులు పేర్ల రాములు, ప్రతినిధులు భీమ్నాని నరసయ్య అడ్వకేట్ నాగభూషణం, లీగల్ అడ్వైజర్, భోగ వెంకటనారాయణ సెక్రటరీ, మహిళా ఉపాధ్యక్షురాలు గుజ్జ రాజమణి, జాయింట్ సెక్రెటరీ సిరిసిల్ల భారతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యవర్గ సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆదేశాలకు పట్టింపేలేదు....





**-డిసెంబర్ 19న,తీసిన ట్రెంచ్ పూడ్చివేత..**

**-యధావిధిగా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..**

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 9:ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల తహసీల్దార్ కోనే చింతల రాజు జారీ చేసిన ఆదేశాలను అక్రమ ఇసుక రవాణా దారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి శివారు పరిధిలోని ఆకేరు వాగు నుంచి ట్రాక్టర్లు ఇతర వాహనాల ద్వారా ఇసుక రవాణా చేయకుండా దారుల వద్ద తహసీల్దార్ రాజు రెవెన్యూ సిబ్బంది ద్వారా జెసిబి యంత్రంతో డిసెంబర్ 19న ట్రెంచ్ కొట్టించారు.ఎవరైనా సంబంధిత కందకం పూడ్చి వేసి ఇసుక అక్రమ దందాకు పాల్పడితే కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త దారుల ద్వారా ఇసుక అక్రమ రవాణా కు పాల్పడుతూనే మరోవైపు ఈ కందకం తమ ఇసుక దందాకు అడ్డుగా ఉందని భావించిన ఇసుక అక్రమ రవాణా దారులు తహసీల్దార్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ట్రెంచ్ పూడ్చి వేశారు.యధావిధిగా యదేచ్ఛగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నారు. మండలం మెజిస్ట్రేట్ మాటలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి అక్రమ ఇసుక రవాణా దారులు ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకోవడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకొని ఇసుక కోసం వెళ్లే దారులన్నీ కందకాలు తీయించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పిఆర్టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ...



పెద్ద గూడూరు కొత్తగూడెం గంగారం :- జనవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున స్థానిక ఎంఈఓ. కార్యాలయంలో, పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల శాఖ క్యాలెండర్ ను ఎం ఈ ఓ. జె. రవి కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి బాలికల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎ. సుజాత, మచ్చర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి. మంగీలాల్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ. పి. సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ. మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాసమల్ల లక్ష్మపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల, పెండింగ్ బిల్లుల పట్ల, పెండింగ్ డి ఎ ల పట్ల దృష్టి సారించాలని, వాటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరునగరి నమ్మాలవార్ మాట్లాడుతూ.. జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ అలీ మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సోదర, సోదరీమణులందరికీ పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల శాఖ తరఫున అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనక విజయ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఊక లక్ష్మయ్య, ఎం. బాల మురళీధర్, వాంకుడోత్ రాముడు, జిల్లా కార్యదర్శి కమలాకర్ రెడ్డి, అనిల్ కుమార్ జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు బి. రేణుక, మండల కార్యదర్శి మంచోజు మనోహర్, బోల్లం గోపి, డి.పగడయ్య, వి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..



**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ సైకిల్ యాత్ర.**

హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రజా ప్రభుత్వం, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల అంశం చేర్చి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది అని టి యు ఎఫ్ నాయకులు అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వానికి శక్తిని అందించాలని టి యు ఎఫ్ ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ పటేల్ 41 రోజుల అయ్యప్ప దీక్షలో 41 దేవాలయాల దర్శనం సైకిల్ యాత్ర ద్వారా కార్యక్రమం చేపట్టారు.ఈ యాత్ర ఈ రోజు ఇల్లందకుంట మండలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి చేరుకుంది.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు పాల్గొని శ్రీనివాస్ కి పూల దండలతో సత్కరించి శాలువాలతో సన్మానం చేశారు. ఈ యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఉద్యమకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చేందుకు సానుకూలంగా ఉందని త్వరగా నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు, రాజీరు నాయకులు కారింగుల రాజేందర్, గైకోటి రాజు, కుమారస్వామి, బుడిగె శ్రీకాంత్, బిజిగిరి శ్రీకాంత్, అరుణ్ రెడ్డి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# ఐఎం ఎ ఆధ్వర్యంలో ఎచ్ఎంపివి వైరస్ పై అవగాహన



జనవరి 8(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కేంద్రం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఎచ్ ఎం పి వి వైరస్ వ్యాప్తి పై భయం వీడుదాం – జాగ్రత్తలు పాటిద్దాం అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్, డాక్టర్ వోద్నాల రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల సభను విజయవంతం చేయండి



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 9.కోటగిరి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సొంపూర్ పోచిరాం ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా పోచిరాం మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న హైదరాబాద్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల సభను విజయవంతం చేయాలని మాదిగ బిడ్డలకు కోరడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కమిటీలో ప్రతి గ్రామం నుండి కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో విశిష్ట అధ్యక్షులుగా మాదిగ జాతి ముద్దుబిడ్డ గాయక్వాడ్ హనుమంతు,అధ్యక్షులుగా సుద్దులం మాజీ సర్పంచ్ గోపు సాయిలు, సభ్యులుగా ఎత్తొండ మాజీ సర్పంచ్ వాగ్మారే ఆనంద్, లింగాపూర్ మాజీ సర్పంచ్ లు దేగం హనుమంతు, హంగర్గ జెండా గంగారాం, దేగం సాయిలు, కన్నం సాయిలు, జెండా దినేష్, కన్నం శ్రీనివాస్, రేణి సాయిలు, రేణి సంజీవ్, నక్కెవార్ సంజీవ్,నక్కెవార్ డ్రైవర్ సాయిలు, సుంకిని గాయక్వాడ్ లాలయ్య, ఎర్రోళ్ల యాదవ్ ఎర్రోళ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖుల మధ్య 'మగువ' పుస్తక ఆవిష్కరణ... రచయితకు విశేష ఆదరణ..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09 ముప్కాల్ మండల కేంద్రంలో 'మగువ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ, లయన్స్ క్లబ్ సంయుక్తంగా జివిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ధ రమేష్ మాట్లాడుతూ ముప్కాల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ కవి,రచయిత అయిన తొగర్ల సురేష్ రచించిన 'మగువ' పుస్తకంను ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖులు తొగర్ల సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఎస్సై వి.రజినీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సైతం సురేష్ ను అభినందిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పుస్తక ప్రియులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పై మండిపడ్డ బిజెపి



నార్సింగి జనవరి 9 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు వివిధ గ్రామాలకు మంజూరు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 30 లక్షల రూపాయలు సీసీ రహదారులకు నార్సింగి మండలంలో మంజూరు చేయగా,మండలం లో స్థానిక బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేమే ఇట్టి నిధులు తెచ్చామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. ఇట్టి విషయాన్ని మండల శాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాంని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టు బడి వుందని రానున్న ఎన్నికలలో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే రోజుల్లో దగ్గరలో వున్నాయని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చంద్ర శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ,సీనియర్ నాయకులు యెన్నం లింగా రెడ్డి,గురు పాదం,పెంటా రెడ్డి మల్లికార్జున్,శ్రీనివాస్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కబురస్తాన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9:గురువారం కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులో కబురస్తాన్ లోని పిచ్చి మొక్కల సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి పిచ్చి మొక్కలను మున్సిపల్ అధికారులతో వెళ్లి దగ్గరుండి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, చాట్ల వంశీ,తయాబ సుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు, పాల్గొన్నారు.

# 4వ,వార్డు లో మహాత్మ జ్యోతి బాపూలే ప్రభుత్వ బాలికల పాఠశాల పరిశీలన





## -మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డిలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9:గురువారం కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులోని అకస్మాత్తుగా, మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలికల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కోరిక, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని,ఆదేశించారు, అలాగే మెనూ ప్రకారం భోజనాన్నిఆకుకూరగాయలను,గుడ్లు,పప్పు, ఉండేటట్టు చూడాలని,పాఠశాల సిబ్బందికి,మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్, పిడుగు మమతా సాయిబాబా, చాట్ల వంశీ, తయబసుల్తానా సలీం,లడ్డు ఇమ్రాన్,పాఠశాల ప్రిన్సిపాల్, మాధవి, స్టాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 09:నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు కార్యదర్శి మేడిపల్లి సైదులు పుష్పలతల గారాల పట్టి నాగ సాహితి, గారాల కుమారుడు రేవంత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవమును శ్రీ లక్ష్మీ కళ్యాణ మండపం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్,పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహాలతో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ మహోత్సవంకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాకతో అందరూ పూలతో వెల్కమ్ చెప్తూ కుటుంబ సభ్యులతో అందరూ కలిసి సెల్ఫీలు దిగుతూ,ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి రాయించు వెంకన్న, నేమ్మి కంటి నరసింహ,ఇటికాల



సత్యనారాయణ,వెంకటయ్య హనుమంతు,పాండు,తాండవ కృష్ణ,అలుగుబెల్లి వెంకట్, జంపాల పాండు,జానయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల నుండి వేతనాలు లేక ఇంటిల్లపాది కష్టాలు

ఎలిగేడు, జనవరి09, (తెలంగాణ పత్రిక)– ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు, స్కావెంజర్స్ కార్మికులకు వెంటనే జీతాలు మంజూరు చేయాలి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాల పారిశుద్ధ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అయిన కవ్వంపల్లి నారాయణ, మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు దిన దినాన కుటుంబ ఖర్చులు భారం పెరగడంతో ఇబ్బంది పడుతున్నామని జీతాలు వస్తేనే తప్ప ఇల్లు గడిచే మార్గం లేదని, ఈ పని పైనే ఆధారపడి ఉన్న మాకు వేతనాలు అందించాలి మమ్మల్ని



ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. కవ్వంపల్లి నారాయణ, ఉపాధ్యక్షులు లింగయ్య, ప్రధాన కార్యదర్శి స్వరూప , రాజేశం, దేవయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 9.కోటగిరి మండల కేంద్రంలోని కుమ్మర గల్లిలో గురువారం కుమ్మరి సాయిలు అనే వ్యక్తి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు నిరుపేద కావడంతో ఆయన అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించారు మృతిని సోదరురాలు కుల పెద్దలకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ యువసేన అధ్యక్షులు తెల్ల రవికుమార్ ఎడ్డడి డాన్ రాజు మాశెట్టి వర్షిత్ మారుతి కుమ్మరి సంఘం పెద్దలు కుమ్మరి పోశెట్టి హనుమాన్లు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ. జిల్లా కలెక్టర్ తో భేటీ..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09 మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. గురువారం ఆయన నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు %-% భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నందున, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యత్రాంగం తరపున చొరవ చూపాలన్నారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు.బాల్కొండ మండలం జలాల్పూర్, వేల్పూరు లలో ముస్లిం స్మశాన వాటిక స్థలాలు ఆక్రమణకు గురైనట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, కమ్మర్పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. నిజామాబాద్ నగర సమీపంలోని సారంగపూర్ వద్ద ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగే ఇజ్తెమాకు నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 30 వేల పైచిలుకు మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి వసతి, శానిటేషన్ వంటి సదుపాయాలు కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ రెడ్డి కి సూచించారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమావేశాలు

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9:దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించవచ్చునీ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. దివ్యాంగులకు స్వయం సహాయక గ్రూప్ లు ఉన్నప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకొని ఋణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించేందుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో 5 శాతం కేటాయించాలని కోరిన మేరకు చర్యలు




చేపడతామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తామని తెలిపారు. రైల్వే పాసుల విషయంలో రైల్వే అథారిటీ వారికి లేఖలు రాస్తామని తెలిపారు. అలీంకో వారిచే క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చౌక ధరల దుకాణాల కేటాయింపులు ఆయా ఆర్డీఓ లతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ర్యాంపు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. అంతకుముందు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, ఎల్.డి.ఎం. రవికాంత్, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కెజిబివి లలో ఐ.ఐ.టి,జే.ఈ.ఈ,నీట్ పోటీ పరీక్షలకు ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభం

## -హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

## -ప్రభుత్వ సహాయం, కలెక్టర్ ప్రత్యేక చొరవ తో షురూ

రుద్రంగి/చందుర్తి/వేములవాడ, జనవరి09,(తెలంగాణ పత్రిక) ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభించామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి) లలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి, చందుర్తి, వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి కెజిబివిల్లో విద్యార్థినులకు ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమర్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం చందుర్తి, మర్రిపల్లి లోని పాఠశాలలో స్టోర్ రూం, వంటగదిలను, భోజనశాలను వారిద్దరు కలిసి పరిశీలించారు. నిత్యవసరాలను, బియ్యం, కూరగాయలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. చందుర్తిలో టాయిలెట్స్ నిర్మాణం చేపడతామని విప్ పేర్కొన్నారు.పాఠశాలలో పిచ్చి మొక్కలు, గడ్డి వంటి వాటిని తొలగించి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.చందుర్తి కేజీబీవీ పాఠశాలకు నూతన రంగులు వేయాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రుద్రంగిలోని కేజీబీవీ లో ఇప్పటికే ప్రహరీ గోడ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయనీ విప్ చెప్పారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజాన్న సిరిసిల్ల జిల్లా లోని 13 కెజిబివి లలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటి, జేఈఈ,నీట్,యూజి ఫౌండేషన్




కోర్సులను ఆన్లైన్ కోచింగ్ , లైవ్ క్లాసెస్ చెప్పి, విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి అవకాశం, వారంతరాల్లో టెస్టులు నిర్వహిస్తారని వివరించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీబీవి లలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. డిల్లీ, హైద్రాబాద్, రాజస్థాన్, కోట లలో ఇచ్చే కోచింగ్ అన్ అకాడమీ సౌజన్యంతో ముందుకు పోతున్నారనీ తెలిపారు. కోచింగ్ సద్వినియోగం చేసుకొని ఐఐటి, జేఈఈనీట్ లలో సీట్లు సాధించాలనీ ఆకాంక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు.ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టినని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు



సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 10వ తరగతిలో 10/10 జి.పి.ఏ సాధిస్తే స్వయానా వచ్చి సన్మానం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సహాయంతో...జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో... ఐఐటి, జేఈఈ,నీట్ యు.జి. ఫౌండేషన్ కోర్సులను జిల్లాలోని కేజీబీవీపీలలో అందించడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాల ల్లో ఇచ్చే కోచింగ్ ప్రభుత్వ సహాయంతో కేజీబీవి లో అందిస్తున్నామని వివరించారు. తాను మధ్యతరగతి కుటుంబం నుండి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు.ఈ కోర్సుల వలన మధ్యతరగతి కుటుంబాలలోని విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలో కోచింగ్ సెంటర్లలో లభించే కోచింగ్ కేజీబీవీ లలో లభిస్తుందని, వారు అనుకున్న లక్ష్యాలు చేరుకునే మంచి అవకాశం ఉందని తెలిపారు. దేశంలోనే ఉత్తమ సంస్థల్లో అందించే కోచింగ్ ను ఇక్కడ అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు.ఇక్కడ జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, రుద్రంగి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు చేలకల తిరుపతి, రోండి రాజు, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జనవరి 8(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహని వారి కార్యాలయం లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణములో మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణాము పనులు నిలిచిపోయి వున్నవని, ముఖ్యముగా వైద్య కళాశాల భవనము నిర్మాణము నిలిచిపోవడం వల్ల ఇబ్బంధిగా వున్నదని, మరియు వైద్య కళాశాల ప్రిన్సిపల్ పోస్ట్ ఖాళీగా వున్నది. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ కూడా ఖాళీగా వున్నదని, అందువల్ల నిర్వహణ కష్టముగా ఉన్నదని ,వైద్య కళాశాల కు అనుబంధ 200 పడకల ఆసుపత్రి మంజూరీ కాలేదని దీనివలన వైద్య కళాశాల గుర్తింపుకు ఇబ్బంధిగా వుండగలదని కావున వైద్య కళాశాల భవనము తో పాటు అనుబంధ అసుపత్రి వెంటనే మంజూరీ చేయగలరని, మరియు ఖాళీగా వున్న, ప్రిన్సిపల్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ లు కూడ వెంటనే భర్తీ చేయగరని వినతి పత్రాన్ని అందజేయగా మంత్రిసానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## సుస్థిర భవిషత్తు కోసం పుడమి నాయకులు అవ్వాలి





### - కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసిసర్ పాలడుగు నగేష్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 8) ఖమ్మం : జిల్లా లోని వివిధ మండల కేంద్రంలాలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లలో , కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్ మాట్లాడుతూ సుస్థిర భవిషత్తు కోసం పుడమి నాయకులు అవ్వాలని అన్నారు.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణ లో భాగం గా పిల్లలు అందురు భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉంది.పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని,మనం మట్టి,గాలి, నీరు, కు నిత్యం సంబందం కలిగి ఉన్నాం. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, మెంటార్ టీచర్లు,ఉపాధ్యాయుల బృందం, సిజిఆర్ జిల్లా ఇంచార్జి మామిడి శంకరయ్య, లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09 భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి నిరసనగా నిజామాబాద్ పట్టణంలోని పూలంగ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బిఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ పోలీస్ వ్యవస్థను వారి అనుకూలంగా మలుచుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన దాడి చేయడం హేమమైన చర్య ముఖ్యంగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలు పార్టీ కార్యాలయాన్ని దేవాలయంగా భావిస్తారని ఆ దేవాలయం పైనే దాడి చేస్తే కార్యకర్తల యొక్క ఆవేదనను అర్థం చేసుకోవాలని ముఖ్యంగా ఈ చర్యకు పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని నిరసన చెప్పే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది కానీ ఇలా దాడి చేయడం చాలా బాధాకరం. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, ఇప్పాకాయల కిషోర్, ముత్యాలు, బాలకృష్ణ, దేవర్ సంజీవ్, కెప్టెన్ రాజు, గిరి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులు మాయం...

### - స్టేషన్కు సమీపం నుంచే చోరీ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09 మిషన్ భగీరథ పథకంలో భాగంగా తాగునీటి పైపులైన్ వేయడానికి తెచ్చిన పైపులు మాయం కావడం జరిగింది చర్చాంశం అయింది. మోర్తాడ్ పోలీస్ స్టేషన్ కు సమీప దూరంలోనే డంపు చేసిన 500 పైపులు రాత్రికి రాత్రి మాయం కావడం మండలంలో హాట్ టాపిక్ అయింది. పైపు విలువ ఒకటి పదివేల పై చిలుక ఉంటుందని చెబుతున్నారు.

# అక్రమ ఇసుక నిల్వలు రహస్యంగా తరలింపు ?


- వందల కొద్ది మెట్రిక్ టన్నుల ఇసుకను నిలవ చేసిన మాఫియా !
- నిలవలను అడ్డుకునేందుకు 20 నుండి 30 మంది అడ్డగింత
- రహస్యంగా అర్ధరాత్రి భారీ వాహనాల్లో తరలింపు
- సందర్శించిన సిబ్బందిపై దాడికి ప్రయత్నించిన దుండగులు
- అక్రమ ఇసుక నిలువలపై విచారణకు ఆదేశించిన డి.టి భాగ్యలక్ష్మి
- సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని ఆగ్రహించిన గ్రామస్తులు
- రెవెన్యూ శాఖ విధులను అడ్డగించిన వారిపై కేసులు
- అక్రమ నిల్వల ముఠా పదిమందిపై అనుమానాలు
- కేసులు నిలబడతాయా రాజకీయానికి లొంగుతారా అంటూ నిందలు
- ములకలపల్లి పట్టణంలోని అక్రమ ఇసుక పై వింత ఘటన






అశ్వారావుపేట జనవరి 9 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో ఇసుక మాఫియా బరితెగించింది కొందరు నాయకులు అండదండతో వాగుల్లోని ఇసుకను అక్రమంగా వందలకొద్దీ మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు చేయటం సమాచారం తెలుసుకున్న రెవెన్యూ శాఖపై ఇసుక మాఫియా సుమారు 20 నుండి 30 మంది తో ముకుమ్మడిగా దాడి చేసే స్థాయికి చేరుకున్నారంటే ఇసుక మాఫియా ఎంత స్థాయిలోకి బరితెగిస్తుందో కళ్ళకు కట్టినట్లు తెలుస్తుంది అక్రమ ఇసుక నిల్వలపై ఆదేశాలను జారీ చేసిన అధికారిని సైతం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది సమాచారం ఇచ్చిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రాత్రికి రాత్రే 15 నుంచి 50 లారీల ఇసుకను పదుల ముఠా సభ్యుల ద్వారా భారీగా వాహనాలను ఇసుకను తరలించి లక్షలు గడుస్తున్న వారిని మందలిచ్చేవారు లేరని గ్రామంలో ప్రచారాలు కోడైకొస్తున్నాయి సోమవారం నాడు ములకలపల్లి మండల పరిధిలోని పూసుగూడెం, సీతారాంపురం, గుర్రాలగుంట. గ్రామ సమీపంలో సీతారాంపురం కి చెందిన సుమారు పదిమంది ముఠా సభ్యులు సుమారు 20 నుంచి 30 మంది కూలీల ద్వారా వందల మెట్రిక్ టన్నులను నిలవ చేయడం పై కొందరు స్థానిక రెవెన్యూ కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో సమాచారం తెలుసుకున్న డిప్యూటీ తాసిల్దార్ మరియు 8 మంది సిబ్బంది కలిసి సంఘటనా స్థలానికి చేరుకోగా ఇసుక ముఠా వారైనా సుమారు పదిమంది కూలీల ద్వారా దాడికి ప్రయత్నం చేశారని ప్రత్యక్ష సాక్షులు మీడియా ముఖంగా తెలపడం జరిగింది ఇటువంటి ఘటన సంభవిస్తుందని గ్రహించిన రెవెన్యూ సిబ్బంది పైస్థాయి అధికారైన ఎమ్మార్వో దుర్గారావుని చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా బుధవారం నాడు స్వాధీనం పరుచుకుందామని వారితో తెలపగా తిరిగి కార్యాలయానికి చేరుకోవడం జరిగిందని సంబంధిత అధికారి డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి మీడియా ముఖంగా తెలపడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రహించిన అక్రమ ఇసుక ముఠా బుధవారం రాత్రి సుమారు 15 నుంచి 50 లారీల ఇసుకను యంత్రాల ద్వారా మరియు ముఠా సభ్యుల ద్వారా ఎగుమతి చేసి సుధీర ప్రాంతానికి తరలించడం జరిగిందని కొందరు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సీతారాంపురానికి చెందిన పదిమందిపై చర్యలు కొనసాగుతాయా లేక రాజకీయానికి అనుసంధానంగా సిబ్బంది పనిచేస్తుందా వేచి చూడాలిమరి.

### ఇట్టి విషయంపై ములకలపల్లి రెవెన్యూ అధికారి ఎమ్మార్వో



చరవాణి ద్వారా వివరణ కోరగా గత కొన్ని రోజుల నుండి పట్టణం పరిధిలోని సీతారాంపురం గుర్రాలగుంట పూసు గూడేం సమీపంలో వందల కొద్ది మెట్రిక్ టన్నుల ఇసుకను కొందరు ముఠాగా ఏర్పడి నిలువలు చేసిన మాట వాస్తవమేనని ఇట్టి విషయంపై స్థానిక డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి సమాచారం ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం వారు స్థానిక ఆర్ఐ ను సంఘటన స్థలానికి వెళ్లి పూర్వపలాలను పరిశీలన చేయమని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ప్రస్తుతం బుధవారం నాడు నేను కార్యాలయానికి సెలవు పెట్టడం జరిగిందని శుక్రవారం విధులకు హాజరవుతానని రెవెన్యూ విధులకు ఆటంకం కలిగించిన సీతారాంపురం ఇసుక ముఠా సభ్యులు పదిమందిపై తక్షణమే కేసులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సమాచారం తెలపడం జరిగింది

## కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే





గోదావరిఖని // జనవరి 09// తెలంగాణ పత్రిక -గోదావరిఖని కోదండ రామాలయం, అయ్యప్ప స్వామి మరియు శివాలయం లో ప్రత్యేక పూజలు-ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులుగోదావరిఖనిలోని కోదండ రామాలయం, శివాలయం, అయ్యప్ప స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు , వారి గురించి తెలిసుకుంటు, ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అదేవిధంగా సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి తగినంత పెట్టుబడులు ప్రభుత్వ పెద్దల సహకారాన్ని అందిపుచ్చుకుని రామగుండం నియోజకవర్గంను అభివృద్ధి చేసేలా ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకుకు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## యువతి వివాహానికి అండగా నిలిచిన ఎం.ఏ. హకీమ్





పోతంగల్ (తెలంగాణ పత్రిక) జనవరి 9. పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామానికి చెందిన షేక్. నజీర్ కూతురు వివాహానికి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు,సామాజిక సేవమూర్తి ఎం.ఏ. హకీమ్ ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.షేక్ నజీర్ వ్యక్తిగత,ఆర్థిక పరిస్థితులను స్థానిక గ్రామ పెద్దలు ఎం.ఏ హకీమ్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి నజీర్ కుమార్తె వివాహానికి అవసరమయ్యే 40000 విలువ గల వస్తువులను గురువారం రోజున గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా సామాజిక సేవ మూర్తి ఎం.ఏ హకీమ్ గ్రామ పెద్దలు,నజీర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, ఏజాజ్ ఖాన్, నిసార్, సర్దద్, డిష్ పాషా, జల్లపల్లి మాజీ సర్పంచ్, షేర్ టిఆర్ఎస్ ఇస్మాయిల్ , తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి....



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9: గురువారం కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,వార్డు కౌన్సిలర్, పిడుగు మమతా సాయిబాబా, చాట్ల వంశీకృష్ణ, తయబసుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వరకు హొటల్ తెరిచి ఉంచిన వ్యక్తికి జైలు శిక్ష..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09 నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి వరకు హొటల్ తెరిచి ఉంచిన యజమానికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చినట్లు ఐదో టౌన్ ఎస్సై గంగాధర్ గురువారం తెలిపారు. బాబను సాహెబ్ పహాడ్ కు చెందిన అబ్దుల్ హ ఫీ అర్ధరాత్రి వరకు టీ పాయింట్ తెరిచించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈరోజు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డితో తోట లక్ష్మీ కాంతారావు భేటీ



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ స్థానిక ఎన్నికల వ్యూహాలు- ప్రణాళికలపై మంతనాలు

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుంటాయన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వ్యాఖ్యల నేపథ్యంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహాదారు,సీనియర్ రాజకీయ నాయకులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.. ప్రభుత్వం చేపడతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లటంపై ఇరువురు నేతలు మంతనాలు సాగించారు.. కామారెడ్డి జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.. సీనియర్ నాయకులైన పోచారంతో కలిసి వివిధ అంశాలపై చర్చించిన ఆయన ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాల్ని తిప్పికొట్టాలన్నారు.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు.. ఎన్నికలపై పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు దిశానిర్దేశంపై మాట్లాడారు.ఎమ్మెల్యే, వ్యాపార వేత్త భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

## అసమానతలు రూపుమాపడానికి కామన్ స్కూల్ విధానమే



### - పరిష్కారం! -టిపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి,జనవరి 09(తెలంగాణ పత్రిక): తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో టి పి టి ఎఫ్ 2025 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు, ఇన్చార్జి ఎమ్ఈఓ పి శోభారాణి, ఐ శైలజ గూడూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు రాలు పి రమేష్ రావు చెన్నూరు కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న అసమానతలను రూపుమాపడానికి కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయడమే మార్గం అన్నారు. విద్యారంగం బయటపడాలంటే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం మెనూ అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా వర్తింప చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ నర్సయ్య,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ శేషగిరిరావు బుచ్చయ్య,ఏ. శ్రీనివాస్, ఏ. దయాకర్ రెడ్డి, షాహే సుల్తానా, పారిజాత మేడం అశ్రాఫ్ సుల్తానా ఇమామాలి తదితరులు పాల్గొన్నారు.

## డి.టి.ఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శిగా శ్రీనివాస్, సూర్య ప్రకాష్ ఎన్నిక




పాలకుర్తి,జనవరి 09(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .జిల్లా అధ్యక్షులు ఇప్ప రామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దేవగిరి సూర్యప్రకాష్ ఉపాధ్యక్షులుగా పి శోభారాణి, పి కమలాకర్ రెడ్డి, ఎస్ విజయేందర్ కార్యదర్శులుగా ఎం శ్రీనివాస్, యు అశోక్, జి ప్రణయ్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎండి షరీఫ్, సిహెచ్ వెంకటాచారి ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఈ. యాకయ్య ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్ శ్రీనివాస్, మెహరున్నిసా బేగం లను ఎన్నుకున్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వక కలిసి సన్మానించిన జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నవతే ప్రతాప్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09నేడు జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నావాతే ప్రతాప్ ఆధ్వర్యంలో స్థానిక మూడవ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అమందు.హరిబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మూడో టౌన్ పరిధిలో శాంతిభద్రతలకు ఆటంకం కలుగుకుంట యువకులు నాందేవాడ మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు మరియు పలు సంఘాల నాయకులు సహకరించాలని కోరారు. జరిగింది అంతే కాకుండా యువకులు మత్తు పదార్థాలు బానిసలుగా కాకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కరిపే.సత్యం తుదిగేని.శ్రవణ్ దయవార్. గంగాధర్ అమందు.విజయ్ తదితరులు పాల్గొన్నారు

# నిత్యవసర వస్తువులు అంతా సక్రమ అక్రమ !

- పండగ మాటున నకిలీలు అమ్మకాలు ?
- పేట వ్యాపారాలన్నీ ఒకే తాటిపైకి తెచ్చిన వైనం
- అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కట్టడికి ప్రయత్నం
- ఒకే వర్గానికి చెందిన వారు అన్ని వ్యాపారాలు
- నిలువు దోపిడీలు చేస్తున్న పట్టించుకోని యంత్రాంగం
- పేట వైపు కన్నెత్తి చూడని తనిఖీల అధికారులు
- ఉప్పు నుండి బంగారం వరకు మండుతున్న ధరలు
- ధరల పట్టికలను ఏర్పాట్లు చేయని వ్యాపారస్తులు
- దోచుకున్నోడికి దోచుకున్నంతగా మింగేస్తున్న బడా బాబులు
- నిలువు దోపిడీకి గురవుతున్న అమాయక ప్రజలు






అశ్వారావుపేట జనవరి 9 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఆరు నెలలుగా రైతు శ్రమించి పండించిన పంట చేతుకు వచ్చే సమయానికి సంక్రాంతి పండుగ కూడా ఇంచుమించు ఓ ఐదు నుండి పది రోజుల్లో రావడం కుటుంబ సభ్యులు అంతా ఆనందంగా గడపటానికి ఇదే అరుదైన పండుగ చెప్పుకోవచ్చు. ఈ పండగలో కటికి నిరుపేద నుండి ధనవంతుల వరకు నిండుగా కళకళలాడుతూ కనిపించే పండగ సంక్రాంతి పండగ. ఇటువంటి పండగను కొందరు అనేక రకాలుగా ఆటలలో తమ అత్యుత్సాన్ని ప్రదర్శిస్తుంటే మహిళలు మాత్రం పిండి వంటల వైపు మొగ్గుచూపుతుంటారు. యువకులు కొత్త వస్తువులు కొనుగోలు చేసే ప్రయత్నంలో ఉంటుంటారు. అలాగే విందులు వినోదాలను జరుపుకుంటూ ఆనందంగా గడిపేదే సంక్రాంతి పండగ. ఇటువంటి పండగ మాటున కొందరు వ్యాపారస్తులు అనేక రకాల వస్తువులను అసలు మాటున నకిలీలు క్రైమ్ విక్రయాలు జరిపిస్తూ కోట్ల గడిస్తుంటారు. సామాన్య ప్రజలకు నిత్యవసర పడే వస్తువులు అయినా ఉప్పు నుండి బంగారం వరకు అంతా నకిలీలేనని చెప్పుకోవచ్చు. దీనికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను వ్యాపారం వైపు చూడకుండా ఉండేందుకు అనేక ప్రయత్నాలనుకు ప్రయత్నిస్తుంటారు. ఇటువంటి వ్యాపారాలకు ఒకే వర్గానికి చెందిన వారు అన్ని వ్యాపారాలు చేయటం ప్రజల వద్ద నుండి నిలువు దోపిడీలు చేస్తున్న అటువైపు కన్నెత్తి చూడని ప్రభుత్వ తనిఖీ అధికారులు. కనీసం దుకాణాల వద్ద ధరలు పట్టికల ఏర్పాట్లు చేసే పరిస్థితి లేదని దోచుకున్నోడికి దోచుకున్నంతగా మింగేయటం బడా బాబులకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. అమాయక ప్రజలను నిలువు దోపిడీలకు గురి అవుతున్న పట్టించుకునే పరిస్థితి కనిపించదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని కొందరు బడా బాబులు అన్ని వ్యాపారాలను యదేచ్చగా కొనసాగిస్తూ అసలు కంటే నకిలీలను గుట్టు సప్పుడు కాకుండా క్రైమ్ విక్రయాలు జరిపిస్తుంటారు. ఇటువంటి సందర్భంలో అధికారులు పర్యవేక్షణ లేకుండా అంతా తామే అన్నట్లుగా ముందుగా వారితో ఒక రహస్య ఒప్పందాలను కుదుర్చుకొని గుట్టు చప్పుడుగా వ్యాపారాలను కొనసాగిస్తుంటారు. తనిఖీలు గాని నకిలీలు గాని పరీక్షించే అధికారులు సైతం పట్టణాన్ని సందర్శించే పరిస్థితి లేదని చెప్పుకోవచ్చు. నిజానికి అశ్వరావుపేట పట్టణంలోని రింగ్ రోడ్డు నుండి ఎటు చూసినా కిలోమీటర్ మేరకు అన్ని వ్యాపార దుకాణాల సముదాయములే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇటువంటి సముదాయంలో హైదరాబాదు వంటి మహా నగరాలలో కూడా దొరకని వస్తువుల అనగా గుండు పిన్ను వద్ద నుండి బంగారం వరకు అన్ని అశ్వరావుపేట పట్టణంలోనే లభిస్తాయని భారీ స్థాయిలో వేరువేరు పట్టణాలలో ప్రచారాలు కొనసాగుతుంటాయి. నిజానికి అశ్వరావుపేట పట్టణానికి ఆనుకొని ఏజెన్సీ ప్రాంతాలు కలిగి ఉండటం ఎక్కువగా వివిధ రకాల కలిగిన వారు నివాసాలు ఏర్పాటు చేసుకోవడం వారికి నిత్యవసర వస్తువులు క్రైమ్ విక్రయాలు కొరకు అశ్వారావుపేట ప్రధాన పట్టణానికి చేరుకోవడం కిరాణా దుకాణాల సముదాయంలో క్రైమ్ విక్రమ్ జరుపుకోవడం వంటి సర్వసాధారణం. కానీ కొనుగోలు చేసుకుంటున్నా వస్తువులు నకిలీల అసలుల అన్న ప్రశ్న ఎవరి నోట వచ్చే పరిస్థితి ఉండదు. అంతేకాకుండా తాకట్టు వ్యాపారాలు సైతం పట్టణంలో జోరుగా కొనసాగుతూనే ఉంటాయి. ఇటువంటి వాటికి సరైన పత్రాలు లేకపోయినప్పటికీ ఇటువంటి వ్యాపారాలు యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత శాఖల మాత్రం ఎప్పుడు దాడులు చేసిన ఘటనలు మచ్చుకైనా కనపడే పరిస్థితి లేదు. సామాన్య ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తు దుకాణాల ముందు ధరల పట్టిక కనిపించిన పాపాన ఉండదు. దీని అంతటికి కారణం అశ్వరావుపేట పట్టణంలోని ఒకే వర్గానికి చెందిన వారు అన్ని వ్యాపారాలను కొనసాగిస్తూ అంతా తమ ఆధ్వర్యంలోని పట్టణం కొనసాగించాలని సంకల్పనతో అధికారులను సైతం దాడులు నిర్వహించకుండా ఉండేందుకు వ్యూహాలు పద్మవ్యూహాలు రచిస్తూ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తూ కోట్ల రూపాయలను గడిస్తున్న పట్టించుకున్న నాథుడు లేదని అశ్వరావుపేట పట్టణ ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. నిజానికి సంక్రాంతి పండగల సందర్భంగా నిత్యవసర దుకాణాలలో దొరికే వస్తువులు ఏది నకిలీ ! ఏది అసలు ! అన్న తేడా లేకుండా క్రైమ్ విక్రయాలను జరిపిస్తున్నారని వాదనలు లేకపోలేదు. ఉప్పు, పప్పు, ఆయిల్. అలాగే ఇంటి నిర్మాణానికి కావాల్సిన పనిముట్లు బంగారం చివరికి నకిలీ కరెన్సీ సైతం యదేచ్చిగా వ్యాపారాలను కొనసాగిస్తున్న పట్టించుకునే నాథుడు లేదని తెలుస్తుంది. అనేక మార్లు నకిలీ కరెన్సీ మరియు మారకద్రవ్యాలైన గంజాయి వంటి ఘటనలు జరగలేదని ఎవరి నోటా రాదు ఎందుకంటే అనేక మార్లు అనేక ప్రదేశాలలో దొరకటం వారిపై కేసులో నమోదు కూడా జరగటం సర్వసాధారణమైంది. ఏది ఏమైనా అశ్వరావుపేట పట్టణంలోని వందల్లో దుకాణాలు కొనసాగుతున్న ఇటువంటి నిత్యవసర వస్తువుల దుకాణాలలో సాగుతున్న కోట్లాది కోట్ల రూపాయల వ్యాపారాలన్నీ అక్రమమైన !సక్రమేనా ! అన్న తేడాని ఎవరు గుర్తించలేని విధంగా అశ్వరావుపేట పట్టణంలో ఒక వర్గానికి చెందిన వారు నడపటం రాష్ట్రంలోనే ఒక సంచలనం అని చెప్పుకోవచ్చు. ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అశ్వరావుపేట పట్టణంలోని సంక్రాంతి పండగ మాటున సాగుతున్న వ్యాపారాలపై దాడులను నిర్వహిస్తే అనేక అక్రమాల వ్యాపారాలు బయటపడే అవకాశం ఉంటుందని పట్టణం వాసులు కోరుకుంటున్నారు.

# కలెక్టరేట్ లో మహిళ ఉద్యోగులకు రంగుల పోటీలు..

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9: గురువారం సంక్రాంతి సంబరాలు 2025 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు రంగుల పోటీలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. అలాగే అడిషనల్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గం మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించినందున, న్యాయ నిర్ణేతలుగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రజిత, వ్యవహరించారు. మొదటి బహుమతి వీణ, స్రవంతి, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారికి, ద్వితీయ బహుమతి సౌమ్య జమున, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తృతీయ బహుమతి ప్రియాంక,పోస్టల్ శాఖ ఐడిఓసి కి, నాలుగవ బహుమతి రాజ్యలక్ష్మి స్వప్న ట్రెజరీ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి



జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని మంచి పేరును తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవోస్ సహ అధ్యక్షులు చక్రధర్, కోశాధికారి దేవరాజు ఉపాధ్యక్షులు యు. సాయిలు,



లక్ష్మణ్, రాజ్యలక్ష్మి జాయింట్ సెక్రటరీ రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఈసీ నెంబర్లు సాయినాథ్ రంజిత్, దత్తాద్రి, అర్బన్ కార్యవర్గం నుండి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు సృజన్ కార్యదర్శి పవన్ నితిన్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా.... అయితే జాగ్రత్త

రామగుండం // జనవరి 09//తెలంగాణ పత్రిక సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.-స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది.-ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి.-రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక...సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:లిఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళు తున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో



మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలిఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి.వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు..

# బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం

### - పదో తరగతి వరకు మెరుగైన విద్యను అందిస్తామని భరోసా

సిరిసిల్ల, జనవరి09,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా కు చెందిన రమావత్ చందు కొడుకు రమావత్ రోహిత్ ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్నాడు. ఇటీవల పాముకాటు తో గాయపడి దవాఖానా లో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులకు సంబంధించి రూ. 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును రమావత్ చందు భార్య రజిత కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం అందజేశారు. అలాగే విద్యార్థికి పదో తరగతి దాకా మెరుగైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కే పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...

**- క్రీడలు మానసిక ఉత్సాహానికి దోహదపడతాయి.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 9 యువతకు క్రీడలు శరీరానికి కావలసిన అత్యంత కీలకమైన పాత్ర పోషించే క్రీడలు క్రమశిక్షణకు మరియు శరీర దారుణ్యానికి, దోహదపడతాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వాళ్లలో ఉండే నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఆటలు ఉపయోగపడతాయని అవి మానసిక ఉత్సాహానికి దోహద పడతాయి అని జడచర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం నవాబ్ పెట్ మండలంలో కొల్లూరు గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని కెపిఎల్ సీజన్ 5వ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇంకా అనేక రకాలుగా యువత కు ప్రభుత్వం ప్రోత్సహించి అనేక రకాలుగా జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి ఆయన క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో. నవాబుపేట మండల అధ్యక్షులు రామచంద్రయ్య మార్కెట్ చైర్మన్ హరలింగం,వైస్ చైర్మన్,తులసిరామ్ నాయక్, దేపల్లి వెంకటేష్ గౌడ్, వాసు యాదవ్ యువజన మండల యూత్ అధ్యక్షులు నీలకంఠం ఉపాధ్యక్షులు బోవల్ల రాజశేఖర్ తానేం సురేష్ అంబదాస్, రామ్మోహన్ గౌడ్, గోపాల్ కోట్ల రాజేష్ కొండలు, మరియు కాంగ్రెస్ నాయకులు టోర్నమెంట్ నిర్వాహకులు నరసింహా చారి కృష్ణ చెన్నకేశవులు రామకృష్ణ మల్లేష్ శ్రీనివాస్ అరవింద్ బాలు గౌడ్ చిట్టెంపల్లి



రఘు భరత్ లు మరియు గ్రామ ప్రజా ప్రతినిధుల,ఆధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభం అయింది ఈ టోర్నమెంట్ దాదాపు మూడు రోజులు సాగవచ్చు అని ఆర్గనైజర్స్ తెలియజేశారు.

# కబురస్తాన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9: గురువారం కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులో కబురస్థాన్ లోని పిచ్చి మొక్కల సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి పిచ్చి మొక్కలను మున్సిపల్ అధికారులతో వెళ్లి దగ్గరుండి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, చాట్ల వంశీ,తయాబ సుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ లక్షడప్పుల యాత్రకు స్వాగతం పలికిన నాయకులు...

**- ఏబిసిడి వర్గీకరణకు తరలి రావాలి. మహమ్మదాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 9 మహబూబ్నగర్ జిల్లా. మహమ్మదాబాద్ మండలం.తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగల నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నెల రోజులపాటు కళా నేతల,ప్రచార రథయాత్ర కార్యక్రమం రాత్రి బుధవారం మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకుంది.మహమ్మదాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ




నాయకత్వంలో జరగబోయే లక్ష డప్పులు వేయిగొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి మాదిగవాడల నుండి ఇంటికి ఒక డబ్బు చొప్పున లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కొరకు 30 ఏళ్లుగా పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్నప్పటికీ తెలంగాణలో వర్గీకరణ అమలు కాకుండా కొంతమంది స్వార్థపరుల కుట్రల వల్ల ఆలస్యం అవుతుందని వర్గీకరణ సామాజిక న్యాయపరమైన సమస్య కాబట్టి మాదిగలంతా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే సభకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాములు ఉమ్మడి గండేడ్ మండల ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ ధనకారి సురేష్ పవన్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ ఆర్ మహేందర్ మరియు యువజన సంఘం నాయకులు వెంకట్ ప్రభు సి వెంకటయ్య ఎం కేశవులు కోస్గి మాసన్న దానకరి దస్తయ్య హనుమంతు గజ్జి హనుమాన్ మరియు యువజన సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

# టీజేయు పాత్రికేయుల సేవలు అభినందనియం - సిఐ హరికృష్ణ





**టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ హరికృష్ణ, ఎంపీడీఓ గుండె బాబు**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 9) తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కమలాపూర్ సిఐ హరి క్రిష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వారే జర్నలిస్ట్ లని ఆయన అన్నారు. అలాగే కమలాపూర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయ, ఎలక్ట్రికల్ విలేకరులకు మరియు మండల అధికారులకు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి , కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు జిల్లా కార్యదర్శి జూపాక విక్రం, మండల సహాయ కార్యదర్శి ఎండి సందాని,మండల కోశాధికారి కొండపర్తి సురేష్ కార్యవర్గ సభ్యులు డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26వ తేదీ నుంచి ప్రతి రైతుకు రైతు భరోసా...

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి.ఆరు నెలల్లో వనపర్తి నియోజకవర్గానికి రూ 70 కోట్ల అభివృద్ధి పనుల మంజూరు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా.భూమిలేని నిరుపేదలకు సైతం రైతు భరోసా.అధైర్యం వద్దు అందరికీ రుణమాఫీ చేస్తాం.విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభం శంకుస్థాపన అనంతరం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే అవసరం ఉన్న ప్రతి చోట విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటును చేస్తుందని, ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అభ్యర్థన మేరకు రూ. 70 కోట్ల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ ఉపకేంద్రంతోపాటు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించిన ఆయన పలు గ్రామాలకు నూతనంగా మంజూరైన మరో 7 విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలకు వర్చువల్ విధానంలో వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గార్లతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు.అనంతరం పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సాయి కార్యకర్తల



సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మొదటగా బుధవారం పుట్టినరోజు జరుపుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వారు కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను.పరిష్కరించేందుకు ఇప్పటికే 45 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ప్రస్తుతం మరో ఏడు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మించేందుకు 23 కోట్ల రూపాయలకు మంజూరు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.గత టిఆర్ఎస్ టిఆర్ఎస్ పాలనలో ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసేందుకు లక్షల్లో లంచాలు తీసుకునేవారని నేడు అలాంటి వాటికి తావు లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమను ఏర్పాటు చేయలేదని విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సైతం మొట్టమొదటిసారిగా %+ూ% ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన జ్ఞాపకం చేశారు.పదేళ్ల కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయని నాయకులు నేడు రుణమాఫీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు.నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు సైతం 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందివ్వనుందన్నారు.రానున్న కాలంలో ప్రతి ఎకరాకు సంపూర్ణంగా సాగునీటిపారుదల చేస్తామని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వోకేషనల్ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈవో..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09నిజామాబాద్ నగరంలోని వాణి వోకేషనల్ ప్రైవేట్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి (డి ఐ ఈ ఓ) రవికుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆయన మాట్లాడుతూ. ఇంటర్ బోర్డ్ రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, అతిక్రమించిన కళాశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం..

**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి.కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం జిల్లా ఎస్పీ.సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. వనపర్తి జిల్లాలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్ %ద% పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలు లను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి.

# నకిలీ ఎంబిబిఎస్ డాక్టర్ అరెస్ట్...




**ఫేక్ సర్టిఫికెట్లతో డాక్టర్ గా చలామణి..**
**మెడికల్ కౌన్సిల్ ఫిర్యాదుతో**
**అలర్ట్ అయినా పోలీస్ యంత్రాంగం...**
**నకిలీ డాక్టర్లపై నిఘా కరువు..!?**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9: డాక్టర్ పేరు మాదిరిగానే మరొకరు నకిలీ డాక్టర్ ఫేక్ సర్టిఫికెట్ సృష్టించుకుని డాక్టర్ గా చెలామని అయి చివరికి కటకటకటాల పాలు అయిన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఆర్ ఎంపీ వైద్యుల వద్ద చికిత్స వివరాలు తెలుసుకుని కామారెడ్డితో పాటు పలు ప్రాంతాల్లో వైద్యుడిగా చలా మణిఅవుతున్న వ్యక్తి గుట్టురట్టు చేశారు కామారెడ్డి పోలీసులు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫిర్యాదు మే రకు నకిలీ వైద్యుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. గురు వారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు వెల్లడిం చారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృ ష్ణాపుర్ గ్రామానికి చెందిన ముల్కల రవీందర్ డిగ్రీ ఫెయిల్ అయ్యాడు. అయితే డబ్బు సంపాదనే లక్ష్యంగా ఆర్ఎంపీ వైద్యుల వద్ద చికిత్స నేర్చుకున్నాడు. తన పేరును రవీందర్ రెడ్డిగా ఫోటో షాప్ లో ఆధార్ కార్డు, నకిలీ సర్టిఫికెట్ తయారు చేసి ఫోటో మార్పు చేసుకున్నాడు. ఫేక్ సర్టిఫికె ట్‌తో కామారెడ్డి స్టార్ హాస్పిటల్‌లో, ఆరోగ్య ఆస్పత్రిలో, లింగంపేట భీమరాజు ఆస్పత్రిలో ఎంబీబీఎస్, ఎండీ, జనరల్ మెడిసిన్,పిల్లల వైద్యుడిగా కొనసాగాడు. ఖానా పూర్‌లోని షణ్ముఖ ఆస్పత్రిలో పిల్లల వైద్యుడిగా పని చేయడానికిఈనెల 6నఅడ్వాన్స్‌గా రూ. 2 లక్షలు తీసుకున్నా డు.అయితే రవీందర్ రెడ్డి అనే వ్యక్తి అసలు వైద్యుడే కా దని తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు అతడిని పోలీసులు అరెస్ట్‌చేశారు. ఇతని వద్ద నుంచి ఫేక్ ఆధార్ కార్డు, సర్టిఫికెట్లు,మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్‌స్వాధీనం చేసుకున్నామని,కోర్టులో హాజరు పరుస్తా మని ఏఎస్పీ వెల్లడించారు. ఈ సమా వేశంలో కామారె డ్డి పట్టణ, రూరల్ సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు శ్రీరామ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## పుకార్లపై ఆలియా భట్ స్ట్రాంగ్ కౌంటర్..

*సోషల్ మీడియాలో తనపై వస్తున్న పుకార్లపై బాలివుడ్ నటి ఆలియా భట్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు ఆలియా భట్. అయితే ఈ భామకు కొన్ని రోజులుగా ట్రోలర్స్ చుక్కలు చూపిస్తున్నట్లు సమాచారం. ఆమె ఇటీవల బొటాక్స్ ట్రీట్ మెంట్ చేసుకుని ముఖం అంతా పెరాలసిస్ కు గురైందని కూడా ట్రోల్స్ చేస్తున్నారు. అందుకే ఆమె ఎక్కువగా బయటకు రావడంలేదని పుకార్లు వైరల్ చేస్తున్నారు. మరికొందరు ఓ అడుగు ముందుకేసి.. ఆమె ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేసుకున్నారని.. జీగ్రా మూవీ రిలీజ్ వేడుకల్లో ఆమె ముఖం కాస్తంత భిన్నంగా కన్పించిందని కూడా రూమర్స్ వ్యాప్తి చేశారు. రూమర్స్ పై స్పందించిన ఆలియా ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ పెట్టారు.దీంతో ఆమె చేసిన పోస్ట్ బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. గత కొన్ని రోజులుగా తన శరీరంపై సోషల్ మీడియాలో కామెంట్స్ చేసేవారికి ఆలియా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి రూమర్స్ వ్యాప్తి చేసేముందు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎలాంటి నిర్ధారణ చేయకుండా ఇలాంటి రూమర్స్ సృష్టించి వీరంతా తమాషాలు చేస్తు న్నారా..? ఎలాంటి ప్రూఫ్ లేకుండా ఎదుటి వ్యక్తులపై ఇలాంటి కామెం ట్స్ చేయడం నేరం అని మీకు తెలియదా.. అని ప్రశ్నించారు. కేవలం వ్యూస్ కోసం ఇలా చేయడంలో అర్థం లేదని.. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో మహిళలు కూడా ఉండడం సిగ్గుచేటన్నారు ఆలియా. ఆధారాలు లేకుండా అర్థం పర్థంలేని రూమర్స్ ఎందుకు వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. పెరాలసిస్ ఎఫెక్ట్ అయిందని, బాడీ షేమింగ్ కు సంబంధించి ఇష్టమొచ్చినట్టు రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది పనిగట్టుకుని ఇటీవల ఫేమస్ పర్సనాలిటీస్ పై లేని పోని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పటికే చాలామంది ఫేమస్ నటీ, నటులు సైతం ఈ ట్రోలర్స్ బారినపడి తరచుగా వార్తల్లో నిలుస్తున్నారని.. రూమర్స్ వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలీవుడ్ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇలాంటి ట్రోల్స్ పై ఆలియా స్పందిం చడం ఇదేం తొలిసారి కాదు. ప్రముఖ దర్శక, నిర్మాత మహేష్ భట్ కుమార్తెగా వెండితెరకు పరిచయమైన ఆలియా.. తనపై ఎక్కువగా విద్వేశపూరితమైన పోస్టులు పెడుతున్నారని.. అవి తన దృష్టికి వచ్చాయని గతంలోనూ తెలిపారు. ఇదిలా ఉండగా ఆలియా భట్ ఇటీవల జీగ్రా మూవీలో నటించారు. ఆలియా, వేదాంగ్ రైనాలు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు వాసన్ బాలా దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని తెలుస్తోంది.*



## నేను అలా చేస్తే ప్రేక్షకులు విసిగిపోతారు

### బాలీవుడ్‌పై సాయిపల్లవి వ్యాఖ్యలు


**'రామాయణ'తో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు నటి సాయిపల్లవి ఈనేపథ్యంలోనే బాలీవుడ్ పీఆర్ ఏజెన్సీలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారామె. తరచూ లైమ్‌లైట్‌లో నిలవడం కోసం అక్కడి నటీనటులు పీఆర్ ఏజెన్సీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారని చెప్పారు. తాను బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో ఒక వ్యక్తి తనకు ఫోన్ చేసి.. దీనిగురించే అడిగారని 'అమరన్' ప్రమోషన్స్‌లో తెలిపారు. "బాలీవుడ్‌కు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నాకు ఫోన్ చేశారు. నన్ను నేను ప్రమోట్ చేసుకోవడానికి.. తరచూ వార్తల్లో నిలవడం కోసం పీఆర్ టీమ్‌ను నియమించు కుంటారా? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉండగలను. ప్రేక్షకులు తరచూ నా గురించి మాట్లాడుకు ంటారు. దానివల్ల నాకు ఎలాంటి ఉపయోగం లేదనిపించింది. ఎందుకంటే, తరచూ నా గురించి మాట్లాడాలన్నా ప్రేక్షకులకు విసుగు వస్తుంది. అందుకే నాకు అలాంటిది ఏమీ అవసరం లేదని చెప్పా" అని సాయిపల్లవి తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారా యి. బాలీవుడ్ సెలబ్రిటీలు తరచూ వార్తల్లో ఉండటానికి కారణం పీఆర్ బృందాలేనని పలువురు భావిస్తున్నారు. ఈమేరకు కామెంట్స్ చేస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌ను నితేశ్ తివారీ ప్రతిష్మాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్నారు. సీత పాత్రలో సాయిపల్లవి.. రావణుడిగా యశ్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. 'అమరన్' విషయానికి వస్తే.. ఉగ్రదాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితాధారంగా ఈ సినిమా తెరకెక్కింది.**

## ఉదయాన్నే రస్క్‌టీ తీసుకుంటున్నారా?



ఉదయాన్నే టీలో రస్క్ తినేవారు చాలా మంది ఉంటారు. ఇంకొంతమందికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తరచుగా టీ, రస్క్ తినే అలవాటు కూడా ఉంటుంది. అయితే రస్క్, టీ కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడో ఒకసారి అయితే పర్లేదు కానీ, రోజూ అదే పనిగా తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ రస్క్, టీ తీసుకోవడం వల్ల వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రస్క్ తయారీ కోసం పిండి, చక్కెర, పామాయిల్‌ను ఉపయోగిస్తారు. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఇందులో వీటిలో తయారీలో ఉపయోగించే గ్లూటెన్ ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ఇక రస్క్‌ల తయారీలో ఉపయోగించే ట్రాన్స్ ఫ్యాన్స్ శరీర జీవక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. వీటివల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరిగే అవకాశాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. దీర్ఘకాలంలో ఇవి గుండె సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉంటాయనేది నిపుణుల మాట. అధిక మొత్తంలో చక్కెర, పిండి ఉండే ఈ రస్క్‌లు బరువు పెరగడానికి కారణమవుతాయి.ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కూడా దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రస్క్‌ల తయారీలో మైదా పిండిని ఉపయోగిస్తారు.





## ఈసారి అంతకుమించి..

### మహేష్ సినిమా కోసం జక్కన్న పెద్ద స్కెచ్

ఇంతవరకు అపజయం ఎరుగని దర్శకుల్లో రాజమౌళి మొదటి వరుసలో ఉంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటి వరకు తీసిన ప్రతీ ఒక్క సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేసుకున్నాయి. ఇక ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి తెరకెక్కిస్తోన్న చిత్రంపై ఇప్పటి నుంచే అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగిపోయాయి. ఈసారి రాజమౌళి మహేష్ బాబుతో సినిమాను తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రానుంది. బాహుబలి, త్రిపులార్‌తో ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులను ఆకట్టుకున్న జక్కన్న ఈసారి అంతకుమించిన కథతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేందుకు వస్తున్నారు. అంచనాలకు అనుగుణంగా ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రపంచ స్థాయి చిత్రంగా తెరకెక్కించనున్నారు రాజమౌళి. దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను భారత్‌తో పాటు ఇతర దేశాల్లోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా రాజమౌళి సినిమాలు అంటేనే విజువల్ ఎఫెక్ట్స్ ఓ రేంజ్‌లో ఉంటాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈసారి జక్కన్న అంతకు మించి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## అనురాధ కిషన్ రావు ను సన్మానించిన టి.డబ్ల్యూ.జే.ఎఫ్ యూనియన్ విలేకరులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక : జనవరి 9. తుంగతుర్తి : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ తిరుమల ప్రగడ. అనురాధ కిషన్ రావును జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగ ఏకగ్రీవంగా నియమితులైన సందర్భంగా గురువారం రోజున వారి స్వగ్రామానికి వెళ్లి వారికి టి.డబ్ల్యూ.జే.ఎఫ్ యూనియన్ తరపున ప్రజా వాయిస్ రిపోర్టర్ ఓరుగంటి. సుభాష్, టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ పోతరాజు వెంకన్న, టీవీ999, తెలంగాణ పత్రిక, రిపోర్టర్ మరియు పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జానీ. సన్మానించారు.

## "చర్లపల్లి డివిజన్ లో ఘనంగా క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సెలబ్రేషన్ 2025"



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 ( తెలంగాణ పత్రిక)" చర్లపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ (సి.పి.ఎఫ్)" అధ్యక్షులు పాస్టర్ రెవ. బి.వి.పాల్ లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ క్రిస్టియన్ సంఘాల కోఆర్డినేటర్ సద్గునరావు మహేష్ గౌడ్,పాస్టర్లు రెవ. జాన్ మాణిక్యాలరావు , జీ సామెల్ విద్యాసాగర్, స్టీవెన్ , జైపాల్ , నాగేశ్వరరావు,శేఖర్ , కిషోర్, సాధు సుందర్ సింగ్, డానియల్, సామెల్, సాల్మన్ రాజ్, రాజు పాస్టరమ్మలు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు, డివిజన్ నాయకులు అనిల్,లోక్నాథ్ పాల్గొన్నారు..... ఆధ్యాత్మికమైన వాక్యోపదేశాన్ని రెవ. డాక్టర్.మాదాస్ ఫిలిం పంచుకున్నారు

## ప్రవీణ్ కుమార్ ను అభినందించిన టీజీఎస్సీపిసిఆర్ చైర్పర్సన్



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 9(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ అనుబంధ సంస్థ బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ జే శ్రీనివాస రావు గురువారం రోజున హైదారాబాద్ కమిషన్ కార్యాలంలో అభినందించారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్ర స్థాయి నుంచి తీసుకోవాల్సిన చర్యలు, బాలల పరిరక్షణ కమిటీల బలోపేతం, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పరిధిలో హనుమకొండ జిల్లాలో కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల అదాలత్ కార్యక్రమం విజయవంతం కావడానికి క్రియాశీలకంగా పాత్ర పోషించినందుకు, బాలల న్యాయ చట్టం అమలు, అధికారుల సమన్వయంతో పనిచేస్తూ బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు ప్రశంసిస్తూ అభినందన పత్రాన్ని అందచేసారు. ఈ పలువురు అధికారులు ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

కేసముద్రం ప్రతినిధి, జనవరి 9( తెలంగాణ పత్రిక)గురువారం కల్వల గ్రామం నందు నిన్న చనిపోయినటువంటి కట్ట వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అలాగే గణపారపు హైమాకు సీఎం రిఫండ్ చెక్కు ఇవ్వడం జరిగింది వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, యుగంధర్ డొనికని, బొడ్డు బిక్షం, చిరగాని యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# లేఅవుట్ లోని రోడ్డును ప్లాట్లుగా విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**- రోడ్డు స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలి- భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ( ఎం సి పి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ ల డిమాండ్**



కేసముద్రం ప్రతినిధి, జనవరి 9( తెలంగాణ పత్రిక)కేసముద్రం విలేజి అంగడి ప్రాంతంలో లేఔట్ లోని రోడ్డునుఆక్రమించుకొని అక్రమంగా ప్లాట్లుగా విక్రయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎం సి పి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ లు డిమాండ్ చేశారు. కేసముద్రంలో గురువారం తాహసిల్దార్ దామోదర్ కు వినతిపత్రాన్ని వారు అందజేశారు.ఈ సందర్భంగా భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎం సి పి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ లు మాట్లాడుతూ కేసముద్రం విలేజి గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి ప్రాంతంలోని సర్వే నెంబరు 262/31లో 1) సారకండ్ల కొమురారెడ్డి, 2) సారకండ్ల సత్తిరెడ్డి, 3) సారకండ్ల వేణుగోపాల్ రెడ్డిలకు చెందిన 5305 చ.గజాల స్థలం కలదని తెలిపారు. దాదాపు 20 ఏళ్ల క్రితం ఇట్టి 5305చదరపు గజాల స్థలం లోంచి 4230 చదరపు గజాల స్థలాన్ని 19 ప్లాట్లుగా 1075 చదరపు గజాల స్థలాన్ని 20 అడుగుల వెడల్పుగల రోడ్లుగా ప్రతిపాదిత లేవుట్ తయారు చేసినట్లు తెలిపారు. ఇట్టి భూమి ప్రభుత్వ సర్వే నెంబరు కావడంతో ఇంటి నెంబరుపై రిజిస్ట్రేషన్ చేస్తూ అన్ని ప్లాట్లను దశాబ్దాల క్రితమే అసలు యజమానులు విక్రయించినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్నేళ్లకు ప్రతిపాదిత లేవుట్లోని 1075 చదరపు గజాల 20 ఫీట్ల రోడ్డు స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి కొంతమంది అక్రమంగా విక్రయించినట్లు చెప్పారు. ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో అధికారులు విచారణకు వస్తున్నట్లు తెలుసుకున్న గ్రామపంచాయతీ నిర్వాహకులు రోడ్లను ప్లాట్లుగా విక్రయించిన డోర్ నెంబర్లను అకస్మాత్తుగా రద్దు చేసినట్లు ఆరోపించారు. ఇట్టి అక్రమ విక్రయాలపై విచారణ జరిపి, ఇట్టి రోడ్డు స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రజలకు అవసర మయ్యే రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వారి వెంట దయ్యాల కుమార్, ఉల్లి ప్రతాప్, ఎస్.యాకయ్య తదితరులు ఉన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నా డ్రీమ్ రానున్న రోజుల్లో సత్తుపల్లి వైరా,గోదావరి జలాలు

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



తెలంగాణ పత్రిక ఖమ్మం: తల్లాడ (జనవరి 9)తల్లాడ మండలం నూతనకల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయితో కలిసి ప్రారంభించారు అనంతరం రాష్ట్ర వ్యవసాయ,తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.సాగర్ పై లిఫ్ట్ పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్ట పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు.ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు.రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 9 (తెలంగాణ పత్రిక)ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 06 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీసు స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తో కలిసి, వివరాలను వెల్లడించారు. గురువారం అదాలత్ సెంటర్ వద్ద సుబేదారి సబ్ ఇన్స్పెక్టర్ గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా..నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్తుండగా..., వారిని పట్టుకుని విచారించగా హనువ ుకొండ మచిలీ బజార్, పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముసుకుల అఖిల్, ముసుగుల అభిరామ్,ముస్కల సిద్ధార్థ, ముసకల మధుసూదన్ అనే వారు సుబేదారి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్, సాయి నగర్, బాలసముద్రం, భవాని నగర్,నయీమ్ నగర్, అమరావతి నగర్ ప్రాంతాలలో రాత్రి సమయాలలో ఇళ్లల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని అమ్మి, వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారని, అరెస్టు చేసిన నలుగురు నిందితుల నుండి రూ..4,60,000 విలువగల (6)ద్విచక్ర వాహనాలను 3 సెల్ ఫోన్ల స్వాధీనం చేసుకొని, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీన చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి. ఇన్స్పెక్టర్ గాలిబ్, ఏఎస్ఐ పాపయ్య, హెడ్ కానిస్టేబుల్ రోషన్ అలీ, కానిస్టేబుల్ అఖిల్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామారావు, ఫణి, ఘాలిబ్ లు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం.




ఏటూరునాగారం(ములుగు) జనవరి 09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు గారి అధ్యక్షతన టీఎన్జీవో భవన్ ములుగులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఈ క్రింది అంశాల మీద తీర్మానించడం జరిగింది. 1). ప్రిపరేషన్ ఆఫ్ క్యాలెండర్ మరియు డైరీ- 2025 2). యూనియన్ సభ్యత్వ నమోదు 3). హౌసింగ్ సొసైటీ ఏర్పాటు 4). యూనియన్ లో ఖాళీ అయిన పోస్టుల భర్తీ . ఈ సమావేశంలో అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ సమిష్టిగా కృషిచేసి యూనియన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యల్ని కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ఈ విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, అన్ని శాఖల ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కావిరి సమ్మయ్య కూతురి దిన కార్యానికి. వాజేడు మండల బి ఆర్ ఎస్ నాయకులు ఆర్థిక సహాయం



వాజేడు తెలంగాణ పత్రిక జనవరి 9. వాజేడు మండల కేంద్రంలో అయ్యవారిపేట గ్రామంలోని కావిరి సమ్మయ్య కూతురు చనిపోయిన విషయం తెలుసుకొని ఈరోజు దిన కార్యక్రమానికి వాజేడు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పి కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో దిన కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి వాజేడు మండల నాయకులు బి, సత్యనారాయణ, అల్లి సూరిబాబు, కొత్తగట్టు సాంబమూర్తి, రాములు, కీసరి రాజు, నరసింహారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కు ఘనసన్మానం



చిగురుమామిడి,జనవరి09 (తెలంగాణ పత్రిక):మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చోల్లేటి శంకరయ్యను నియమించడం పట్ల రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆర్యవైశ్య సంఘం నాయకులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్,అన్నప్రసాద వితరణ ట్రస్ట్ అధ్యక్షులు చందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చైర్మన్ శంకరయ్యకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి,స్వామి వారి భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన కమిటీ ఐక్యతతో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని వారు కోరారు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, అన్నప్రసాద వితరణ ట్రస్ట్ అధ్యక్షులు చందా శ్రీనివాస్, హుస్నాబాద్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు బాలకిష్టయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండే రాజు, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెరాల మారుతి,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టుమల్ల రవీందర్,తదితరులు ఉన్నారు.

## బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా పోలోజు సంతోష్ నియామకం



చిగురుమామిడి,జనవరి 09(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమణిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్ కుమార్ ను చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పోలోజు సంతోష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను మండల అధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు,సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డికి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోమల్ రెడ్డికి,బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ కు,హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డికి సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్సాహంగా దుద్దిపూడిలో ముగ్గుల పోటీలు

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 9) వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పాల్గొన్నారు ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొట్టమొదటి పండుగ సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని రైతులు పండించిన పంట ఇంటికి వచ్చే తరుణంలో ఆహ్లాదకరంగా జరుపుకునే ఈ పండుగను ఆస్వాదించాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. వైరా నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుడిపుడి సురేష్ మాచర్ల నాగభూషణం, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, జిల్లా కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పెనుగొండ ఉపేందర్ రావు, వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరావు, రామ్ గోపాల్ దాస్,బుచ్చి రామారావు, వాసిరెడ్డి భారతి, హనుమాయమ్మ, వాసవి, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం

## ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం:ఏటూరు నాగారం ఏఎస్పీ.



ఏటూరునాగారం జనవరి09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు. డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా. తెలంగాణ పోలీస్. సేవలపై. ప్రజల అభిప్రాయం. సేకరణ. పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం. క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమ తమ అభిప్రాయాలను. క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రజా సమస్యలే పరిష్కారం ద్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరు నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

# అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్..







నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా జడ్జి, కలెక్టర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రతీ యేటా దేశంలో 1.5 లక్షల వరకు ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు.రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికిమాణిక్ బండార్ పాఠశాల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ ద్వారా హెల్మెట్ లు అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ ముఖ్య అతిథులచే పుష్పగుచ్చాలు బహూకరించారు. అదేవిధంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్న చైనా మాంజాను వినియోగించ కూడదని, దీనిని నిషేధించడం జరిగిందని తెలిపారు. చైనా మాంజా నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ముద్రించిన గోడ ప్రతులను జిల్లా జడ్జి, కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి.శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమినర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని చీల్చిన జ్ఞాన కిరణం ఫాతిమా షేక్

## - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక):భారత దేశం మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు, శూద్రులు, మహిళల విద్య కోసం తన జీవితాంతం పోరాడిన మాతా ఫాతిమా షేక్ జాతిపిత జ్యోతిబా పూలే తల్లి సావిత్రీబాయి పూలే యొక్క సహచరులు మాతా ఫాతిమా షేక్ 194వ జయంతోత్సవాన్ని గురువారం సంగాపూర్ గ్రామంలోని జెహెచ్ఆర్ హైస్కూల్ లో విద్యార్థుల సమక్షంలో డిబిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రాచీన కాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా కేవలం అగ్రకులాల వాళ్ళుమాత్రమే విద్యాభ్యాసం చేయడానికి అర్హులుగా పరిగణించబడేవారన్నారు. మిగతా వారెవరూ చదువుకు అర్హులు కారని, శూద్రులు, దళితులు, మహిళలు విద్య నేర్చుకోవడం నేరం, పాపమని, సనాతన మతసాంప్రదాయంలో శూద్రులెవరైనా వేదం విన్నా, ఉచ్ఛరించినా కఠిన శిక్షలు విధించేవారని తెలిపారు. అలాంటి అజ్ఞాన కాలంలో విద్యావ్యాప్తికోసం అనేకమంది సంస్కర్తలు కృషిచేశారన్నారు. విద్యను సర్వసామాన్యం చెయ్యడానికి అలుపెరుగని ప్రయత్నం చేశారని, అగ్రవర్ణ సమాజం నుండి ఎన్ని అవమానాలు, ఎన్ని బెదిరింపులు, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో సమాజ సంస్కరణ కోసం ఆమె పాటుపడ్డారన్నారు. ఫాతిమా షేక్ సావిత్రీబాయి పూలే స్నేహితురాలని సహోద్యోగి, భర్త సహకారంతో సావిత్రీబాయి, సోదరుని సహకారంతో ఫాతిమా విద్యార్జన చేసి సావిత్రి బాయితో కలిసి జ్యోతీరావు పూలే దగ్గరే ఆమె చదువు నేర్చుకున్నారన్నారు. సోదరుడు ఉస్మాన్ షేక్ ప్రోత్సాహంతో ఉన్నత చదువులూ అభ్యసించారని తెలిపారు. సోదరుని సహకారంతోనే విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారన్నారు. పూలే దంపతులు గృహ బహిష్కరణకు గురైనప్పుడు వారికి ఆశ్రయం కల్పించి ఆదుకున్నారని పేర్కొన్నా రు. తమ హవేలీనే పాఠశాల నిర్వహణకోసం పూలే దంపతులకు వితరణగా ఇచ్చిఅండగా నిలిచారన్నారు. సావిత్రీబాయి పూలేతో కలిసి ఉపాధ్యాయురాలిగా విద్యావ్యాప్తిలో కీలక పాత్ర పోషించారన్నారు. 1851 లో ఆమె స్వయంగా ముంబైలో రెండు పాఠశాలలు స్థాపించారని, దళితుల ఇళ్ళకు వెళ్ళి పిల్లల చదువు విషయంలో వారిని చైతన్య పరిచారని, గంటలు గంటలు సమయం వెచ్చించి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. మహిళలకు విద్య ఆవశ్యకతను వివరించి వారిలో జ్ఞాన జ్యోతులు వెలిగించారన్నారు. ఆరోజుల్లో సనాతన మనువాదులు మహిళా విద్యను నిర్ద్వందంగా వ్యతిరేకించేవారన్నారని, రకరకాలుగా వేధించేవారని, అవమానాలకు, ఛీత్కరింపులకు గురిచేసేవారని, బెదిరింపులకు పాల్పడేవారని, అయినా ఆమె ఏమాత్రం లక్ష్య పేట్టలేదని, లెక్క చేయలేదని, దుమ్మెత్తి పోసినా, పేడ నీళ్ళు కుమ్మరించినా, రాళ్ళువిసిరినా చలించలేదన్నారు. ఈనాడు హరిజన, గిరిజన, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా విద్యాపరంగా ముందడుగు వేస్తున్నారంటే, అది ఫాతిమా షేక్, ఉస్మాన్ షేక్, సావిత్రిబాయి, జ్యోతిరావు పూలేల వంటి సంస్కర్తల పుణ్యమే అని గ్రహించాలన్నారు. సోదరుడు ఉస్మాన్ షేక్ సహకారంతో సావిత్రిపూలే, జ్యోతిబా పూలేలతో కలసి ఫాతిమా విద్యావ్యాప్తితో పాటు, అనేక సేవా కార్యకలాపాల్లో పాల్గొన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత సంవత్సరమే ఫాతిమా షేక్ సేవలను గుర్తించి, 8 వ తరగతి పాఠ్యపుస్తకాలలో ఆమె రచనలపై పాఠాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆమె కేవలం ముస్లిం సమాజం కోసమే పనిచేయలేదని, సమాజంలో వివక్షకు, అన్యాయానికి, అణచివేతకు, అవిద్యకు గురైన అన్ని వర్గాల ప్రజల కోసం ఆమె పాటు పడ్డారన్నారు. అగ్రకులాధిపత్యంలో తీవ్ర వివక్షకు గురైన వితంతువుల్లో చైతన్యం తీసుకురావడానికీ ఆమె శక్తివంచనలేని ప్రయత్నం చేశారని తెలిపారు. ఎలాంటి అసమానతలూ లేని సమ సమాజాన్ని ఆమె కాంక్షించారని, దేవుని దృష్టిలో అందరూ సమానమే అయినప్పుడు మానవుల మధ్యనే ఈవివక్ష ఎందుకన్నది ఆమె ప్రశ్నని, ఇంతటి స్ఫూర్తి ప్రదాత అయిన ఫాతిమా షేక్ కు సంబంధించిన పూర్తి వివరాలు, ఆమె చేపట్టిన సేవా కార్యక్రమాలు, విద్యావ్యాప్తికోసం ఆమె చేసిన అసామాన్య కృషిని చరిత్రకారులు వెలికి తీసి, వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెహెచ్ఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్, డిబిఎఫ్ మండల అద్యక్షులు ఊశగారి చంద్రం, ఖాధర్ తదుతరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ గ్రామంలో కామ్రేడ్ పాడి మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డి 44 వ వర్ధంతి



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 9(తెలంగాణ పత్రిక)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం 65వ డివిజన్ గురువారం కామ్రేడ్ పాడి మల్లా రెడ్డి 44వ వర్ధంతి పాడి చంద్రారెడ్డి ల వర్ధంతి లను వారి కుమారుడు పాడి. రామకృష్ణారెడ్డి ఘనంగా నిర్వహించగా హనుమకొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మల్లారెడ్డి ,చంద్రారెడ్డి ల ఫోటోలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని సిద్ధాంతమే ప్రాణంగా జీవించిన వ్యక్తులు పాడి మల్లారెడ్డి, చంద్రా రెడ్డిలదని తమ చివరి శ్వాస వరకు కమ్యూనిజం వర్ధిల్లాలి కమ్యూనిజమే మానవాళి మనుగడకు దిక్సూచి లాంటిదని ఆరాట పడిన వ్యక్తులు పాడి మల్లారెడ్డి, చంద్రారెడ్డి ల దని, వారు మన మధ్యలో లేకపోవచ్చు కానీ భావితరాలకు తగిన స్ఫూర్తి నిచ్చి , ఆ స్ఫూర్తి తో రాష్ట్రంలో సిద్ధాంత రూపంలో వారు మన మధ్యలోనే ఉన్నారని వారి త్యాగానికి రెడ్ సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

## ఈనెల 11వ తేదీన మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయండి.

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి .

వాజేడు తెలంగాణ పత్రిక జనవరి 9. వాజేడు మండల కేంద్రంలో ధర్మారం గ్రామంలోని అత్యవసర సమావేశం ఏర్పాటు ఈరోజు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశ నికి ముఖ్యఅతిథులుగా వావిలాల స్వామి మాదిగ నిర్వహించగా వాజేడు మండల ఇన్చార్జిలి పాల్గొని ఈనెల 11వ తేదీన మాదిగల కళాకారుల బస్సు యాత్ర గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రారంభం గానున్న సందర్భంగా ఈరోజు ధర్మారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డబ్బులు తో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగలు హైదరాబాద్ నడి బొడ్డున డప్పు కొట్టి దండోరావేచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మాదిగ పల్లెలకు వస్తున్న మాదిగ కళాకారుల బస్సు యాత్రను



విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బలుసుపాటి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిట్యాల రాకేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కర్ని ఓంకార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు లేగల రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కీసరి రాజు మాదిగ మండల కోశాధికారి గుగ్గిళ్ళ ప్రవీణ్ మాదిగ మండల నాయకులు చిప్పనపల్లి తరుణ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ముగింపు

### రికార్డ్ స్థాయిలో కొనుగోళ్లు... దస్రు నాయక్

కేసముద్రం ప్రతినిధి, జనవరి 9( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలంకాట్రపల్లి గ్రామం లో పి ఏ సి ఎస్, దన్నసరి వారి ఆధ్వర్యంలో ధాన్యం, కొనుగోలు కేంద్రం, ముగింపు కార్యక్రమం జరిగింది. ఇన్చార్జి : జల్లే మహేష్ ఆధ్వర్యంలో 25 వేల బస్తాలతో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వము ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక క్వింటాలకు 500 బోనస్ తో సహా నగదు రైతుల అకౌంట్లో జమ చేస్తూ ఎన్నడు లేని విధంగా రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గతంలో రైతుల ధాన్యం లో నుండి ఒక క్వింటాలకు ఐదు కిలోల చొప్పున తరుగు పేరుతో దోపిడి చేస్తూ తేమ శాతం తాలు ఉందని కటింగ్ చేస్తూ రైతులను ఎన్నో, ఇబ్బందులకు గురి చేశారని రైతుల వద్ద కాంటాలు కాగానే సంబంధిత మిల్లులకు ప్రభుత్వమే వాహనాల ద్వారా రైతులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా



సరఫరా చేస్తూ సకాలంలో రైతులను ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు , అండగా ఉంటూ మార్కెట్ యాజమాన్యం కి సహకరించినటువంటి రైతు హమాలి కూలీలకు ధన్యవాదాలు తెలియజేస్తూ అమాలి కూలీలను మార్కెట్ ఇన్చార్జి జల్లే మహేష్ శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ జల్లి ఏలియా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదురబోయిన సురయ్య జల్లి రవీందర్ అడప రవీందర్ రైతులు అమాలి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బోడ గుట్ట తండాలో సంక్రాంతి ముగ్గుల పోటీలు...

కేసముద్రం ప్రతినిధి, జనవరి 9( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిల తల్లులకు, విద్యార్థినిలకు వేరువేరుగా నిర్వహించగా ఈ పోటీలు అలరించాయని అన్నారు. రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణం ఆకట్టుకుందని. తల్లులు, పిల్లలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు అని తెలిపారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టి పడేలా వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయులు గనెయాదగిరి గనె పవన, గ్రామ కార్యదర్శి నివాస్, అంగనవాడి టీచర్ నీల తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని సన్మానించిన మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09 నిజామాబాద్ పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్వాగతం పలికి సన్మనించిన రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి. అదేవిధంగా వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్ రెడ్డి, భవనీ రెడ్డి, రాం రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ లను సన్మానించడం జరిగింది. వీరితో పాటు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్య,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్,వేల్పూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూమా రెడ్డి, ఎన్.ఎస్. యు. ఐ.నాయకులు శివ,చింటూ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు ఆలయ అధికారుల ఘన సన్మానం

- నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..
- ముక్కోటి ఏకాదశి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు..
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి...





చిగురుమామిడి,జనవరి 09(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతనఉత్సవ కమిటీకి ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత,ఆలయ అర్చకులు శేషం నరసింహచార్యులు,శేషం నవీన్ చార్యులు శాలువాలు కప్పి గురువారం ఘన స్వాగతం పలికారు.ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, డైరెక్టర్లు గందె రాజయ్య,పూల లచ్చిరెడ్డి,బంక గట్టుమల్లు యాదవ్,దుబాల శ్రీనివాస్ వరాల, బూర వీరేశంలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా,డైరెక్టర్లుగా తమకు అవకాశం రావడం సంతోషించదగ్గ విషయమని,తమ నియామకానికి కృషి చేసిన దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు నూతన కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.తమపై నమ్మకంతో తమకు అప్పగించిన బాధ్యతకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈనెల 10న శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుండి జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ శంకరయ్య కోరారు.ఆలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో అధికారులు, అర్చకులు,స్వామివారి భక్తులతో పూర్తిస్థాయిలో చర్చించి త్వరలోనే ప్రణాళిక తయారు చేస్తామని చైర్మన్ తెలిపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.ముక్కోటి ఏకాదశి వేడుకలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టుమల్ల రవీందర్,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ను పెట్టుకోవాలి

## సీఐ శ్రీనివాస్, ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ వెల్లడి






తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి 9. తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ద్విచక్రవాహ నాదారులు ఇంటి నుండి బండి పై బయటికి వెళ్లే ముందు హెల్మెట్ ను ధరించాలని ఎప్పుడైనా వాహనం పైన నుంచి పడ్డ ఎక్కడైనా అనుకోకుండా యాక్సిడెంట్ అయిన మీ తలకు బలమైన గాయం తగలకుండా కాపాడుతుందని తుంగతుర్తి పట్టణంలో మెయిన్ రోడ్డు పై పలు గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వాహనం నడిపే ముందు బండి లైసెన్సు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ ఉన్నవాళు బండిని నడపడం చట్టరీత్యా ఒప్పుకుంటారని లేనియెడల ఫైన్ వేయడం తప్పదన్నారు కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు అన్ని కాగితాలు ఉ ండి హెల్మెట్ ను ధరించాలని లేనియెడల ఫైన్ కొట్టడం ఖాయమన్నారు. ప్రతి వాహనదారుడు కూడా తాగి బండి నడపడం నేరమన్నాడు కావున ప్రతి ఒక్కరూ వాహనం నడిపే ముందు వెనక చూసుకొని ఎక్కడ మూల మలుపులలో ఉన్న తక్షణమే వాహనానికి సైడ్ ఇండికేటర్లు ఇస్తూ చెయ్యి చాపి వాహనాలను నడపాలన్నారు. మండలంలోని వాహనదారులు 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇయ్యరాదని చట్టరీత్యా నేరమని వారు ప్రజలను ఉద్దేశించి అవగాహన సదస్సులో తెలిపారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ పలువురు పోలీసులు గ్రామ ప్రజలు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## కొండపర్తిని మోడల్ గ్రామంగా

# తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు

### గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన:జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్.

ఏటూరునాగారం (ములుగు) జనవరి09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామం గా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడువాయి మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలోరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టంమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రణాళికబద్ధంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలి: వసుంధర దేవి




వేములవాడ, జనవరి 09 తెలంగాణ దినపత్రిక :వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం తెలంగాణ ఇంటర్ బోర్డ్ పర్యవేక్షణ అధికారి వసుంధర దేవి సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కళాశాల విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలు, సోషల్ మీడియాకి బానిస కావొద్దన్నారు. ప్రతిరోజు ప్రణాళికబద్ధంగా చదువుకొని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక పోతున్న టిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , యూత్ అధ్యక్షులు జక్క జంగారెడ్డి కంచనపల్లి గ్రామం




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 9:జక్కజంగారెడ్డి యూత్ అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని, జక్క జంగారెడ్డి యూత్ అధ్యక్షులు అన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని, జక్కజంగారెడ్డి యూత్ అధ్యక్షులు ,అన్నారు.

## బోడె రామచంద్ర యాదవ్ గారికి నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ ధన్యవాదాలు,







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 (తెలంగాణ పత్రిక) ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ తాడుపర్రు గ్రామం లో బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ విగ్ర ఆవిష్కరణ ఏర్పాటులో నలుగురు యువకులు అసురులు బాసిన తెలిసిందే. బహుజన బిడ్డ , భారత చైతన్య యువజన పార్టీ (బిసి వై పార్టీ ) వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆ నలుగురు యువకులు కుటుంబాలను పరామర్శించి వాళ్ళకి ఆర్థిక సహాయం అందించి అని విధాలుగా బిసి వై పార్టీ తోడు ఉంటుంది అని మనోధైర్యాన్ని నింపిన రామచంద్ర యాదవ్ కు నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ బిసిఎఫ్ అధ్యక్షుడు రాములు ముద్రాజ్ సీఎం మల్లేష్ యాదవ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ తెలంగాణ బహుజన తరుపున ధన్యవాదాలు చెప్పడం జరిగింది. భారతదేశంలో బాలికల కోసం 1848 లో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసిన సంస్కర్త సావిత్రిబాయి పూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి , ప్రధాన మంత్రి లకు లేఖ రాసిన రామచంద్ర యాదవ్ బహుజనుల రాజ్యాధికారం కోసం బహుజనుల యొక్క సామాజిక అభివృద్ధి కోసం వారి చేస్తున్న కృషి కు , భవిష్యత్తులో ఆయన తీసుకునే నిర్ణయాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాం.

# సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 09 తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణాన్ని గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు స్కూల్ సిబ్బందితో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 నుండి టీఎస్ ఈడబ్ల్యు ఐడిఎస్సి ద్వారా 11 లక్ష రూపాయలు మంజూరు కావడంతో నేరెళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేయడం జరిగిందని, తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల జిల్లాఉన్నత పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మంజూరు కావడం చాలా సంతోషకరమైన విషయమని దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం చేకూరుతూ వారిని చదువులో రాణించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా న్యాయమైన విద్యను అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకుగాను తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరారు. అనంతరం సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి నాయకులు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి ఆహారం అందించే విధానం నాణ్యతను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోని), గ్రామ శాఖ అధ్యక్షులు కోల శంకర్, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, నేరెళ్ల మాజీ సర్పంచ్ మంజుల మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్లు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు

# చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా నడపాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 9(తెలంగాణ పత్రిక)హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువ పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం. స్వయం సహాయక సంఘాల ద్వారా

# 1000 మెగావాట్ల ఉత్పత్తి. త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### . కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 09మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన



ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు.గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని,



గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నందున వీటి పైన పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వ భూములను పరిరక్షించుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు.అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

## " వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన
## జిల్లా సన్నాక ప్రదర్శనకు ఈనెల 19న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక ..."

### మంద కుమార్ మాదిగ ఎంఎస్పి జాతీయ నేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 09 (తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల 19 న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగు సన్నాహక ప్రదర్శనకు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని అంబేద్కర్ సెంటర్ కు రావాలని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. హరిత కాకతీయ హొటల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో మంద కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు ఇప్పటికే



సమాజంలోని కవులు కళాకారులు మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం కంకణ బద్ధమైందని గుర్తు చేశారు. ఈనెల 19 న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జిల్లా కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంక నేసుకుని అంబేద్కర్ కుడాకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎం ఎస్ పి జాతీయ నేత వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ ,ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ ,మంద రాజు మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద చిన్నరాజు మాదిగ, ఎం వై ఎస్ జాతీయ నాయకుడు చాతల్లా శివ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు చిలువేరు సంపత్ మాదిగ, అక్కనకుంట వెంకటస్వామి మాదిగ,రాజారపు భిక్షపతి మాదిగ, హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు సందెల రాజు మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ, నద్దునూరి ప్రసాద్ మాదిగ, మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్ల సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, మాదిగ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి రామంచ రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోయిల రవి మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బీజేపీ కొత్తగూడ మండల నూతన అధ్యక్షుడి గా యాదగిరి మురళి నియామకం



పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- జనవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలం, బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కొత్తగూడ బీజేపీ మండల అధ్యక్షుడిగా యాదగిరి మురళిని నిమమించినట్లు, బీజేపీ ములుగు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెసరు విజయచందర్ రెడ్డి, బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం లు ప్రకటించారు. ఈ ఎన్నిక పట్ల కొత్తగూడ మండల బిజెపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన'లో పేద ప్రజలకు ఒరిగిందేమిటి

### - సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్

గరిడేపల్లి,జనవరి 09(ప్రజా జ్యోతి) :
ప్రజాపాలన'లో పేద ప్రజలకు ఒరిగిందేమిటని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో దోసపాటి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.సర్వేల పేరుతో ప్రజలను మభ్యపెట్టటం సరైన పద్ధతి కాదన్నారు.ఇచ్చిన హామీ అమలు చేసి స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మాదిరి అవలంబిస్తే ప్రతిపక్షంలో కూర్చునే పరిస్థితి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు తుమ్మల సైదయ్య,జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం,మాజీ సర్పంచ్ హేమగని వెంకటేశ్వర్లు,మండల కమిటీ నాయకులు అర్జున్, దోసపాటి భిక్షం,సైదులు,ఎనాల సోమయ్య మాజీ ఎంపీటీసీ సుశీల బి శ్రీనివాస్ సైదిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున స్థానిక ఎంఈఓ. కార్యాలయం లో, పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల శాఖ క్యాలెండర్ ను ఎం ఈ ఓ. జె. రవి కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి బాలికల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎ. సుజాత, మచ్చర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి. మంగీలాల్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ. పి. సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ. మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అందరూప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాసమల్ల లక్షపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల, పెండింగ్ బిల్లుల పట్ల, పెండింగ్ డి ఎ ల పట్ల దృష్టి సారించాలని, వాటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరునగరి నమ్మాలవార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల సాధనే ఎజెండాగా ఏర్పడిన, పి ఆర్ టి యు టి ఎస్ గత యాభై రెండు సంవత్సరాలుగా, ఉపాధ్యాయ సమస్యలను ఎన్నింటినో సాధించిందని అన్నారు. అదేవిధంగా ఎస్ ఎస్ ఎ, ఉద్యోగుల సమ్మెలోను వారికి సహకరించిందని, సమ్మె అనంతరం వారికి రావలసిన వేతనాలను కూడా ఇప్పిచ్చేందుకు కృషి చేసిందని, భవిష్యత్తులోనూ ఎస్ ఎస్ ఎ ఉద్యోగులందరికి, ఉద్యోగ భద్రత కల్పించే అంతవరకు పి ఆర్ టి యు టి ఎస్ తోడు ఉంటుందని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ అలీ మాట్లాడుతూ.. ప్రభుత్వం



గతంలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సోదర, సోదరీమణులందరికీ పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండలం శాఖ తరపున అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనక విజయ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఊక లక్ష్మయ్య, ఎం. బాల మురళీధర్, వాంకుడోత్ రాముడు, జిల్లా కార్యదర్శి కమలాకర్ రెడ్డి, అనిల్ కుమార్ జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు బి. రేణుక, మండల కార్యదర్శి మంచోజు మనోహర్, బోల్లం గోపి, డి.పగడయ్య, వి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 09 (తెలంగాణ పత్రిక): జిల్లాలోఎన్ ఆర్ఈజిఎస్, 15వ ఆర్థిక సంఘం ద్వారా వివిధ అభివృద్ధి పనుల కొరకు మంజూరై చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కలెక్టర్ కార్యాలయములో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా గ్రామపంచాయతీ, అంగన్ వాడి, సిసి రోడ్డు తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అనుమతులు పొందిన అంగన్ వాడి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులకు భూ సమస్యలు ఉన్న వాటి వివరాలు అందించాలని, ఇంకా ప్రారంబించాల్సిన పనుల వివరాలు అంధించాలని తెలిపారు. పనులకు అదనంగా నిధులు అవసరమైతే వాటి వివరాలను తెలియజేయాలన్నారు. అదే విధంగా 15వ ఆర్థిక సంఘం ద్వారా చేపడుతున్న సబ్ సెంటర్ ల నిర్మాణాలను పూర్తి చేయాలని... పనుల పురోగతిని ప్రతివారం సమీక్షిస్తానని చెప్పారు. అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే కొన్ని నిర్మాణ పనులు ప్రారంభించగా... అట్టి పనులను ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోగా పూర్తి చేయాలన్నారు. టెండర్ దశలో ఉన్న వాటిని త్వరగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులను పరామర్శించిన ప్రతాపరెడ్డి

కొండపాక, జనవరి 09, (తెలంగాణ పత్రిక):
దుద్దెడ కేంద్రంగా నిర్వహిస్తున్న కొండపాక సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులను విచక్షణారహితంగా చితకబాదిన పీడీ వాసుపై వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. గురువారము పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన ఉపాధ్యాయులే క్రమశిక్షణ తప్పితే ఎలా అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల జరిగిన నష్టాన్ని సవరించాలని కోరారు. కార్యక్రమంలో కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా దృక్పథం ఎంతో గొప్పది

## -జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నంగునూరు, జనవరి 9 (తెలంగాణ పత్రిక):సేవా దృక్పథం ఎంతో గొప్పదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ లోహిత్ సాయి హాస్పిటల్ వైద్యులు, సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రొఫెసర్ డాక్టర్ అమిర్ శెట్టి భాస్కర్ సహకారంతో 100 మంది విద్యార్థులకు రూ.35 వేల విలువ చేసే స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందన్నారు. గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం ఎక్కువ అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థికి అందే విద్య అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండటమే దీనికి కారణమన్నారు. విద్యార్థుల వయసులకు అనుగుణంగా వారి మానసిక ఆరోగ్యం పై ఉపాధ్యాయులకు అవగాహన ఉంటుంది అన్నారు. దీనివల్ల విద్యార్థులకు ఎలా బోధిస్తే వారు నేర్చుకోగలుగుతారో ఉపాధ్యాయులు తెలుసుకుని అందుకు అనుగుణంగా విద్యను అందిస్తారని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో బట్టి విధానం వల్ల విద్యార్థులకు సమస్యల పట్ల అవగాహన కలగడం కష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్లిష్ట సమయాలలో అందుకు అనుగుణంగా స్పందించే గుణాన్ని సహజంగానే అలవర్చుకుంటారని చెప్పారు. దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దృఢంగా ఉంటుందని చెప్పారు. విద్యా ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని



ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలలోనే అనే విషయాన్ని విషయాన్ని వ్యక్తుల తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన అధ్యాపకులచే మెరుగైన విద్యా లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు వస్తే పిల్లోడిని తీర్చిదిద్దే బాధ్యత తమదేనని చెప్పారు. విద్యార్థులను టీవీలకు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెడితే మంచి ప్రయోజకులవుతారని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ అమిర్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ పేదరికం చదువులకు అడ్డురాదని తాను కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ రోజు మంచి డాక్టర్ అయ్యానని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకొని విద్యను అభ్యసించాలన్నారు. పార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడితో తాను సంపాదించిన దానిలో కొంత పేద విద్యార్థుల చేయూతనిచ్చేందుకు తన వంతు సహాయంగా పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు రూ30 వేల విలువచేసే స్పోర్ట్స్ దుస్తులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ప్రయోజకులుగా మారి సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. నర్మెట మాజీ ఎంపీటీసీ సభ్యుడు కూతురు రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహాయాన్ని వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి, నర్మెట గ్రామ ప్రత్యేక అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. నర్మెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన వైద్యులు అమీర్ శెట్టి భాస్కర్ కు విద్యాశాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, మాజీ సర్పంచులు అజిత్, శ్రీనివాస్, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ కమిటీ చైర్మన్, ఆస్పత్రి సిబ్బంది తిరుపతి రెడ్డి, శేఖర్ దితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు వృద్ధులకు తప్పని తిప్పలు

## పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వాలంటే 18 మెట్లు ఎక్కాలి









కొడిమ్యాల జనవరి 09.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రం లోనీ పోలీస్ స్టేషన్ ఎత్తయిన ప్రాంతం మెట్లు ఎక్కువగా ఉండటం వలన వృద్ధులు,వికలాంగులు,నడవలేని పరిస్థితిలో ఉన్నవారు,అనారోగ్యంతో ఉన్నవారు,దరఖాస్తు ఇవ్వడానికి మెట్లపై ఎక్కి వెళ్లడం చాలా ఇబ్బంది అవుతుందని గతంలో ఉన్న అధికారులు స్టేషన్ పై వరకు వాహనం వెళ్లే విధంగా సిసి రోడ్డు,ఏర్పాటు చేసి ప్రజలకు దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాటుపడినారు.కానీ ఇప్పుడు ఉన్న ఎస్సై సందీప్ స్టేషన్ మార్గ మధ్యలో భారీ గేట్లు ఏర్పాటు చేయడం వలన వాహనాల పైన వెళ్ళలేక వాటిని మధ్యలో పార్కింగ్ చేసి మెట్ల మా ర్గాన మెట్ల ద్వారా వెళ్ళవలసి వస్తుంది కానీ వికలాంగులు,నడవలేని స్థితిలో ఉన్నవారు,వృద్ధులు,అనారోగ్యంతో ఉన్నవారు,మెట్ల మార్గాన దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లాలంటే చాలా అసౌకర్యంగా ఉండి నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది అయినా కూడా ఎస్సై సందీప్ కనికరించకపోవడం చాలా బాధాకరంగా ఉందని వికలాంగుల్లో మరియు గ్రామస్తులు ప్రజలు అనుకుంటున్నారు.దారి మధ్యలో ఉన్న భారీ గేట్లు తీసి ఫిర్యాదుదారుల వాహనాలు స్టేషన్ పై వరకు వెళ్ళినట్లయితే వికలాంగులకు,వృద్ధులకు,నడవలేని స్థితిలో ఉన్నవారికి,ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రజలు, గ్రామస్తులు,చర్చించుకుంటున్నారు.

# ఆంగ్లభాషలో ప్రావీణ్యం పెరుగుదలకు ఇఎల్ టిఎ రంగారెడ్డి కృషి అభినందనీయం



రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 09,తెలంగాణ పత్రిక..జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఆంగ్లం నైపున్యాలు ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా డిఇఓ సుసింధర్ రావు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టరెట్ ప్రాంగణంలోని డీఈవో కార్యాలయంలో ఎస్సీఈఆర్టీ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఇఎల్ టిఎ)ఆధ్వర్యంలో నిర్వహించబోయో జిల్లాస్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ (టీఈఓ) ఉపన్యాస పోటీలకు సంబంధించిన పోస్టర్ని విడుదల చేశారు.ఈ భాషా పోటీలను విజయవంతం చేయాలని ఆంగ్ల ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఇఎల్ టిఎ టీమ్ చే తయారు చేయబడిన ఐ–పాస్,10వ తరగతి స్టడీ మెటీరియల్ విడుదల చేస్తూ మాట్లాడుతూ..మెటీరియల్ తయారీలో ఇఎల్ టిఎ కృషి అభినందనీయమని అదేవిధంగా విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల్ని పెంపుదలకు కృషి చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపిరు.ఇఎల్ టిఎ కృషి వల్ల ప్రభుత్వ బడుల్లోనీ విద్యార్థుల్లో భాష నైపుణ్యాలు మెరుగుపడుతాయని తద్వారా వారికి ఉన్నత విద్యల్లో అవకాశాలు మెరుగుపడతయని అన్నారు.జీవితంలో స్థిరపడాలంటే ఇంగ్లీష్ ప్రావీణ్యం ఎంతో అవసరమని ఆ విధంగా కృషి చేస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపిరు.ఈ కార్యక్రమంలో ఇఎల్ టిఎ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొగులయ్య,ప్రధాన కార్యదర్శి సలోమి స్నేహలత,కోశాధికారి జి.వీరప్ప,మీడియా ఇన్చార్జి లక్ష్మణ్,స్టేట్ కౌన్సిలర్ కృష్ణయ్య,రజిని,జిల్లా కార్యవర్గ సభ్యులు బాలాజీ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడిపై చర్యలకు ఆదేశాలు ఇస్తాం

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ స్వాతి రెడ్డి- గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్- పత్రికా కథనాలతో స్పందించినట్లు వెల్లడి

కొండపాక, జనవరి 09, (తెలంగాణ పత్రిక):సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించి, విచక్షణారహితంగా కొట్టిన వ్యాయామ ఉపాధ్యాయుడు వాసుపై చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ జస్టిస్ స్వాతి రెడ్డి అన్నారు. గురువారము దుద్దెడ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అంతకుముందు బుధవారం చోటు చేసుకున్న పరిణామాలపై ఆరా తీశారు. విద్యార్థులతో విడివిడిగా ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని స్టోర్ రూము, కిచెన్ షెడ్డు, మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థులకు జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థులను అనవసరంగా చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్ వాసుపై చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను తనిఖీ చేశారు.



# కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షునిగా సంపత్ రెడ్డి



కుకునూరుపల్లి, జనవరి 09,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా అనుముల సంపత్‌రెడ్డి రెండవ సారి నియామకం అయ్యారు. ఈ సం దర్భంగా సంపత్‌రెడ్డిమాట్లాడుతూ రెండవసారి తనపై నమ్మకం ఉంచిమండల అధ్యక్షునిగా నియామకం చేసినందుకు పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభతో మామిడిపల్లిలో మాఘ అమావాస్య జాతర నిర్వహించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి- కళ్యాణ వేదిక నిర్మాణానికి ప్రణాళికలు-మాఘ అమావాస్య జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్



వేములవాడ, జనవరి 09,(తెలంగాణ పత్రిక)మాఘా అమావాస్య జాతర కు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్త దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.జనవరి 29 రోజున మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్ళు వేయాలని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధాంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# వేములవాడ: డప్పు కళానాయకుల జిల్లా అధ్యక్షుడిగా గజ్జల అశోక్



వేములవాడ జనవరి 09 తెలంగాణ దినపత్రిక:ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ డప్పు కళా నాయకుల జిల్లా అధ్యక్షుడిగా గజ్జల అశోక్ను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తామస్ మాదిగ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఏడవ తేదీన హైదరాబాద్లో వేల గొంతుకలతో లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా నూతన కమిటీ నియమించినట్లు తెలిపారు.

# నర్సంపేట పట్టణ బి జె పి నూతన అధ్యక్ష గ గూడురు సందీప్ నియామకం



నర్సంపేట జనవరి 9( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వం –2024 లో భాగంగా నర్సంపేట పట్టణ నూతన అధ్యక్ష పదవి ఎన్నికలో నాపై నమ్మకం ఉంచి సహకరించిన నన్ను ఎన్నుకున్న నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు, క్రియాశీలకృతజ్ఞతలు ,సభ్యులు మరియు పార్టీ నాయకులకు అలాగే నాపై నమ్మకం వుంచి నన్ను నియమించిన వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ రావు కి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి కి, బంగారు శృతి అక్క కి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి అందరికీ పేరు పేరున నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు.

# టీఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గ్రామ పంచాయతీ ఉద్యోగులు



కుకునూరుపల్లి, జనవరి 09,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఎన్జిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్ ను గురువారం గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘంను ఎన్జిఓల సంఘములో కలిపినందుకు వారు ఆయనకు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యుగుల రెగ్యులరైజ్ సమస్యను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ద్రుష్టికి తీసుకవెల్లి సమస్య పరిష్కారం జరిగే దిశగా అడుగులు వేస్తామని ఆయన హామీ ఇచ్చినట్టు ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘాన్ని తమలో విలీనం చేసుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి నర్సింహులు, ఉపాధ్యక్షులు, ర్యాగల లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీధర్ యాదవ్, సంఘాల నాయకులు ఉన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 09 తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో గురువారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు మరియు కాలేజీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆదేశాల మేరకు రెసిడెన్షియల్ స్కూల్లో మనసుకు వైద్యనిపులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు పరీక్ష ఒత్తిడి లేకుండా మానసికంగా బాధపడుతున్న వారికి వైద్యం కలిగించి సముతుల ఆహారం తీసుకోవడం విద్యార్థులు పరీక్ష సమయంలో మానసిక బాధపడకుండా ఉండడానికి వారి యొక్క మానసిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఏ సమయంలోనైనా మానసిక ఒత్తిడి గురికాకుండా చదువులో ఆటపాటలతో ముందు ఉండాలని వారి యొక్క మానసిక స్థితిగతులపై అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డాక్టర్ల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం



కొండపాక, జనవరి 09, (తెలంగాణ పత్రిక):కళాశాల విద్యాభ్యాసాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థి కౌన్సిలర్ రాములు తెలిపారు. కొండపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ హరిప్రసాద్ నాయుడు అధ్యక్షతన జరిగిన హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చెడు వ్యసనాలు మానుకొని విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారినపడి భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకొని నిలదొక్కుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం వంటి నైపుణల నేర్చుకోవాలన్నారు. సమయస్ఫూర్తితో సమస్యలను ఎదుర్కొని ఒత్తిడికి గురి కాకూడదని తెలిపారు. దేశ ఆర్థిక అభివృద్ధికి, సమాజాభివృద్ధికి నేటి యువత ప్రధాన ఆధారమని తెలిపారు. మరో కౌన్సిలర్ హిమబిందు మాట్లాడుతూ బాలికలు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికి చదువుపై మనసు లగ్నం చేయాలని సూచించారు. ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన డాక్టర్ల బృందంతో ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని కోరారు. 14416 నంబర్ కు ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కనుక్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్, సీనియర్ ఆధ్యాపకులు శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, శ్రీలీల, వెంకన్న, అనిత, సత్యనారాయణ, శివప్రసాద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### భూనిర్వాసితులకు ప్లాట్ల డాక్యుమెంట్లను

# పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్మాణం కోసం భూములు కోల్పోయిన కొండపాక మండల పరిధిలోని దుద్దెడ, రాంపల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్లకు సంబంధించి డాక్యుమెంట్లను కొండపాక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం స్వంత ఖర్చులతో నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లను రెగ్యులరైజ్ చేసి దస్తావేజులు అందజేయడం పట్ల నర్సారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో భూనిర్వాసితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము నిర్వాసితుల సంక్షేమానికి కట్టుబడివుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిట్టి దేవేందర్ రెడ్డి, మడుపు భూంరెడ్డి, తహసిల్దార్ దిలీప్ నాయక్, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మంచాల కనక రాములు, మంచాల చిన్న శ్రీనివాస్, మిట్టపల్లి ఋషి, కందూరి ఐలయ్య, కొయ్యడ వెంకటేశం, అనంతుల నరేందర్, సురేందర్ రావు, ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, మల్లేశం, పంజా చిరంజీవి, మల్లికార్జున్, ఏర్పుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


### బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులుగా

# దేవులపల్లి మనోహర్ యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక): సిద్దిపేటజిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులుగా దేవులపల్లి మనోహర్ యాదవ్ ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో దేవులపల్లి మనోహర్ యాదవ్ గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఆస్పత్రిలో శిశువు మృతి... వైద్యుల నిర్లక్ష్యంతో..



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 9:కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో శిశువు జన్మించిన కాసేపటికే మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండల కేంద్రానికి చెందిన భవానికి బాన్సువాడ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయిలుతో గతంలో వివాహమైంది. భవానికి బుధవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో జిల్లా ఆస్పత్రికి ప్రసవం కోసం తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించారు. కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేయాలని వేడుకున్నా వినిపించుకోలేదు. నొప్పులు ఎక్కువ కావడంతో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఆపరేషన్ చేయగా ఆడపిల్ల జన్మించింది. మొదటి కాన్పులో మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే లోపే శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు వైద్యులతో వాగ్వాదానికి దిగారు. తాము చెప్పినట్టుగా బుధవారమే ఆపరేషన్ చేసి ఉంటే బిడ్డ బతికేదని, వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డను చంపేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## దొండాయిపల్లి: జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ పత్రిక : పాన్గల్ మండలం ప్రతినిధి జనవరి 9 పానుగల్ మండలం దొండాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయికి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు పుల్లారావు, రాము యాదవ్ లు ప్రారంభించారు. పాన్ గల్, దావాజిపల్లి క్రీడా జట్లను పరిచయం చేసుకున్నారు. గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించడంతో స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. పోటీల్లో జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి 30 జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### ఏఐసీసీ నేతలను కలిసిన టీపీసీసీ

## అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 09, (తెలంగాణ పత్రిక):** టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గురువారం టిపిసిసి కార్యాలయం గాంధీభవన్లో ఏఐసిసి పెద్దలను కలిశారు.

ఏఐసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షిలను ఆయన మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం తీసుకోవాల్సిన చర్యల పైన చర్చించినట్లు బండారు శ్రీకాంత్ రావు తెలిపారు.

## 100 తో ప్రజల్లోకి.. లక్ష తో హైదరాబాదుకు

### డప్పు కళాకారుల సంఘం జి.ప్ర.కా.పవన్



**(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 9:** 30 రోజుల్లో 100 డప్పులతో ప్రజల్లోకి పోయిలక్ష డప్పు లతో ఫిబ్రవరి 7న హైదరాబాద్ దండోరా బల ప్రదర్శన సభకు తరలి వెళ్దామని ఎమ్మార్పీఎస్ కళాకారుల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి తమ్మడి పెల్లి పవన్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పు లు 1000 మంది కళాకారుల దండోరా ప్రదర్శన,మాదిగల బల ప్రదర్శన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా నుంచి మాదిగలు ఉప కులాలు,డప్పు కళాకారులు,రచయితలు భారీగా తరలిరావాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ పాటిస్తామని అమలు చేయడం లేదని విమర్శించారు.

# పురపాలక వాహనాల నిర్వహణపై నిర్లక్ష్యం!



కొత్తగూడెం:కొత్తగూడెం పురపాలకంలో చెత్తను తరలించే ట్రాక్టర్లు, స్వచ్ఛ ఆటో ట్రాలీలకు కనీసం బీమా చేయించడం లేదు. కొంతకాలంగా ఆయా వాహనాల నిర్వహనను అధికార యంత్రాంగం గాలికొదిలేసింది. నిత్యం రహదారులపై తిరిగే వాహనాలకు కనీసం బీమా చేయించకపోవడం ఏమిటని పుర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా జరిగితే బాధిత కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని నిలదీస్తున్నారు. పురపాలకంలో మొత్తం 36 వార్డులున్నాయి. ఇంటింటా చెత్త సేకరణకు వార్డుకు ఒకటి చొప్పున స్వచ్ఛ ఆటో ట్రాలీలను కేటాయించారు. గతంలో అనుభవం గల ఆటో డ్రైవర్లు వీటిని నడిపేవారు. పురపాలకం వేతనాలు ఇవ్వకపోవడం, యూజర్ ఛార్జీలు వసూలు చేసుకునే పరిస్థితుల్లేక చాలామంది విధులను మానేశారు. ఈ క్రమంలో సరైన అనుభవం, అర్హత లేని వారితో వాహనాలను నడిపస్తూ అధికార యంత్రాంగం పబ్బం గడుపుతోంది. చెత్త వాహనాలు నడిపేవారికి లైసెన్స్తో పాటు బ్యాడ్జీలు తప్పనిసరిగా ఉండాలనేది నిబంధన. కానీ 'గూడెం'లో అసలు లైసెన్సే లేనివారికి వాహనాల్ని అప్పగించేశారు. వార్డుల్లో చెత్త పేరుకుపోతే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే భయంతో స్థానిక కౌన్సిలర్లు కూడా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఇతర వాహనాల విషయంలోనూ బీమా చేయించడంలో నిర్లక్ష్యం చేస్తుండటం అధికారుల వంతవుతోంది. గతంలో ఓ పారిశుద్ధ్య కార్మికురాలు ట్రాక్టర్ పై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయింది. ఆ వాహనానికి బీమా లేకపోవడంతో బాధిత కుటుంబానికి పరిహారం దక్కలేదు. అయినా యంత్రాంగంలో మార్పు రావడం లేదు. సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ లేని వాహనాలను రోడ్లపై తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంపై శానిటరీ ఇన్స్పెక్టర్ వీరభద్రాచారి 'న్యూస్టుడే' వివరణ ఇస్తూ.. 'లైసెన్స్, పత్రాల్లేకుండా స్వచ్ఛ ట్రాలీలు నడిపే నిర్వాహకులతో వెంటనే మాట్లాడతాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పురపాలక ట్రాక్టర్లకు కాల పరిమితి ముగిసిన వెంటనే బీమా రెన్యువల్ చేయించాం. స్వచ్ఛ వాహనాలకూ జీవితకాల బీమా చేయించాం' అని అన్నారు.

## బ్యాంకర్లు సకాలంలో

# పంట రుణాలు అందించాలి: కలెక్టర్



కొత్తగూడెం : ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సకాలంలో పంట రుణాలు అందించాలని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదేశించారు. బ్యాంకర్లతో కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లా రైతులకు రూ.2,710 కోట్ల పంట రుణాలు అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటివరకు రూ.1,400.24 కోట్లను విడుదల చేశామన్నారు. రుణాల రెన్యువల్పై బ్యాంకులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన సాయాన్ని రుణ బకాయిల కింద జమచేసుకోవడానికి వీలు లేదని స్పష్టం చేశారు. హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంకులు లక్ష్యం మేరకు రుణాలు అందించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి రుణాలు అందించి ప్రోత్స హించాలన్నారు. గిరిజనులకు కూరగాయల సాగు, నర్సరీల పెంపకం, కోల్డ్ స్టోరేజీలు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. నాబార్డ్ రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. డీఆర్డీఓ విద్యాచందన, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, డీడబ్ల్యూఓ సంజీవరావు, డీహెచ్ఓ సూర్యనారాయణ, ఏడీఏ రవి, ఆర్బీఐ అధికారులు పృథ్వీ, సుజీత్కుమార్, తదితరులు పాల్గొన్నారు. 'ధరణి' దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఆర్డీఓలు మధు, దామోదర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మీ-సేవలో.. అక్రమాలకు చెక్



రాజపేట:వేగంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో అప్పట్లో ప్రభుత్వం మీ-సేవ కేంద్రాల వ్యవస్థను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా ధ్రువపత్రాలు, ఇతర అవసరాలకు రైతులు, విద్యార్థులు రాతపూర్వక దరఖాస్తు చేసుకునే వారు. ఇప్పుడంతా ఆ సేవలన్నీ మీ-సేవ కేంద్రాల్లోనే కొనసాగుతున్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇందులో ఆయా సేవలకు సంబంధిత రుసుంలను ప్రభుత్వం నిర్దేశించింది. ఆ రుసుం వివరాలను వినియోగదారులు కనిపించేలా కేంద్రాల్లో బోర్డులు ప్రదర్శించాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ, టీఆర్ఎస్, టీజీటీఎస్ కలిపి మొత్తంగా 76 మీ సేవ కేంద్రాలున్నాయి. కొందరు నిర్వాహకులు నిర్దేశించిన రుసుంతో పాటు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గత కొంత కాలంగా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం నగదు రహిత చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టింది. మీ సేవ కేంద్రాల్లో రుసుం చార్టుల్లో ఉన్న మొత్తానికి, వసూలు చేస్తున్న దానికి పొంతన ఉండటం లేదనే వాదనలున్నాయి. అదనపు వసూళ్లపై ప్రశ్నిస్తే జిల్లాలో అక్కడక్కడ నిర్వాహకులు దురుసుగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

ఇదే విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులందినా, తరచూ అధికారులు తనిఖీలు చేపట్టినా వ్యవహారంలో మార్పు కనిపించడం లేదనేది వాస్తవం. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అదనపు వసూళ్లకు అడ్డుకట్ట పడే అవకాశం ఉండనుంది. చెల్లింపులు నగదు రహితం కావడంతో ఎంత వసూలు చేశారన్నది ఉన్నతాధికారులకు ఇట్టే తెలిసిపోతుంది. అదనంగా తీసుకునే వారిపై తక్షణ చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# సీఎంఆర్ బకాయిల వసూలుకు.. రంగం సిద్ధం



హుజూర్నగర్ : సీఎంఆర్ బకాయి బియ్యం వసూలు చేసేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేశారు. చివరకు బకాయిపడిన మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు లేకుండా చేశారు. అలాంటి మిల్లర్లు రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ఉండగా, ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 16 మంది ఉన్నారు. వీరందరినీ డీఫాల్టర్లుగా ప్రకటించారు. కోర్టుకు వెళ్తే తమకు బియ్యం చెల్లింపుపై వాయిదా దొరుకుతుందని వారు అధికారులను బెదిరిస్తూ వచ్చారు. ఒక్క సూర్యాపేటలోనే రూ.64 కోట్ల విలువైన బియ్యం పెట్టాల్సి ఉండటంతో అధికారులు దూకుడుగా వ్యవహరించారు. కోదాడ, సూర్యాపేటలోని కొందరు మిల్లర్లు కోర్టును ఆశ్రయించడంతో వారికి అక్కడ చుక్కెదురైంది. తీసుకున్న ధాన్యానికి బియ్యం వెంటనే ఇవ్వాలని, లేకుంటే ఏసీబీని రంగంలోకి దించుతామని, ఆర్ఆర్ యాక్టునూ అమలు చేస్తారని కోర్టు వ్యాఖ్యానించడంతో పౌరసరఫరాల అధికారులు ఆనందంవ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లకు ఇది మింగుడు పడకుండా ఉంది. 2019-20, 2020-21, 2021-22 వానాకాలం,యాసంగి, 2022-23 వానాకాలం సీజన్ల బకాయిల వసూలుకు మిల్లర్లపై కఠినంగా వ్యవహరించడంతో పాటు జప్తులు, అవసరమైతే క్రిమినల్ కేసులైనా నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి.

# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి. అవగాహన ర్యాలీలో జిల్లా జడ్జి, కలెక్టర్..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09**ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా జడ్జి, కలెక్టర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రతీ యేటా దేశంలో 1.5 లక్షల వరకు ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం



అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు



చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి మాణిక్ బండార్ పాఠశాల సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా హెల్మెట్ లు అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ ముఖ్య అతిథులచే పుష్పగుచ్చాలు బహూకరించారు.

అదేవిధంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రాణాంతకంగా పరిణమిస్తున్న చైనా మాంజాను వినియోగించ కూడదని, దీనిని నిషేధించడం జరిగిందని తెలిపారు.

చైనా మాంజా నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ముద్రించిన గోడ ప్రతులను జిల్లా జడ్జి, కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి.శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమినర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి టి యు క్యాలెండర్ ఆవిష్కరణ



**వెల్దుర్తి మండలం జనవరి 09తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వనరుల కార్యాలయం వద్ద గురువారం ఎస్ జి టి యు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. 2025 ఎస్జీటీయూ క్యాలెండర్ ను మండల విద్యాధికారి ఎ,యాదగిరి, జిల్లా కార్యదర్శి వీరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు జి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వీరేందర్, ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, జిల్లా బాధ్యులు బి రమేష్, మండల మహిళా అధ్యక్షులు సునీత, ప్రధాన కార్యదర్శి సరళ, వెల్దుర్తి మండల ఉపాధ్యక్షులు భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## మహిళ అదృశ్యం పై కేసు మోదు

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదు జనవరి 9**: మండల కేంద్రం నెల్లికుదురు లో బాదం మాణిక్యమ్మ అదృశ్యం కావడంపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. భర్త కన్నుమూసినప్పటినుంచి మాణిక్యమ్మ నెల్లికుదురులోని తన కూతురు కోల లలిత ఇంటి వద్దనే ఉంటోంది. ఈనెల 2న,లలితతో పాటు వారి కుటుంబం వ్యవసాయ పనుల కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి మాణిక్యమ్మ ఇంటిలో కనపడ లేదు. చుట్టుపక్కల తో పాటు బంధువుల ఇళ్లలో వెతికారు .ఎక్కడ ఆచూకీ కనపడలేదు. దీంతో లలిత గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఫార్ములా ఈ రేస్ బేఖారు కేసు

### అవినీతి అంటూ ఇది కాంగ్రెస్ లేపిన పుకారు..





**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09**కేటీఆర్ కడిగిన ముత్యంఇది కాలం చెప్పే సత్యంకేటీఆర్ నిఖార్సయిన ఉద్యమకారుడుప్రజాక్షేత్రంలో మిస్టర్ క్లీన్ కేటీఆర్అక్రమ కేసులతో బీఆర్ఎస్ ను అడ్డుకోలేరు-కాంగ్రెస్ కుట్రల నుంచి తెలంగాణ ను కాపాడుకుంటాంమాజీ ఆర్మూర్ఎమ్మెల్యే జీవన్ రెడ్డిఫార్ములా ఈ రేస్ ఒక బేఖారు కేసు అని, కేటీఆర్ ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక అవినీతి అంటూ ఇది కాంగ్రెస్ లేపిన పుకారు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికీకేటీఆర్ కడిగిన ముత్యమని, ఇది కాలం చెప్పే సత్యమని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన కేటీఆర్ నిఖార్సయిన ఉద్యమకారుడన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం కదం తొక్కిన పోరు బిడ్డ అని ఆయన పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో కేటీఆర్ ను మిస్టర్ క్లీన్ గా ఆయన అభివర్ణించారు. కేటీఆర్ ఫార్ములా ఈ కారు రేసింగ్ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ప్రయత్నం చేశారే తప్ప సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగా తన సోదరులకు, బావమరుదులకు దోచిపెట్టడానికి కాదని ఆయన అన్నారు. రేవంత్ లాగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వెళ్లి పట్టుబడిన నేర చరిత్ర కేటీఆర్ కు లేదన్నారు. కేటీఆర్ అరపైసా అవినీతికి పాల్పడలేదని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై ఏదో రకంగా బురదజల్లి తాత్కాలిక ప్రయోజనం పొందాలని చూస్తున్నదని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా కేటీఆర్ కడిగిన ముత్యంలా ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడతారని ఆయన తెలిపారు. ఇలాంటి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కాంగ్రెస్ 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటామని, సర్కార్ దాష్టీకాలను అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను కాపాడేదాకా పోరాటం చేస్తూనే ఉంటామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# డిగ్రీ కాలేజీలో ముగ్గుల పోటీలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీల ను కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాలుగా వివిధ రంగులతో అందంగా వేశారు పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులుప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి టీఎస్



కేసి కోఆర్డినేటర్ శ్రవణ్ మనోహర్ కృష్ణ ప్రసాద్ మహేష్ శ్రీనివాస్ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గంభీరావుపేట లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం


**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9** రాజన్నసిరిసిల్ల గంభీరావుపేట మండలంలో తెలుగుదేశం పార్లమెంట్ నియోజకవర్గఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరు దయాకర్ రావు మరియు పార్టీ మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్ గార్ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టడం జరిగింది ఉత్సాహవంతులు తటస్తులు మేధావులు చాలామంది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహం చూపడం జరిగింది పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి ఆవునురి దయాకర్ రావు చేపూరి ప్రభాకర్ నూతనంగా సభ్యత్వం పొందిన వారిని అభినందిస్తూ మండలంలో అధిష్టానం చూపిన పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని




మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరడమైనది గతంలో తెలుగుదేశం పార్టీని విడి బిఆర్ఎస్ లో చేరిన అనేక మంది నాయకులు తిరిగి పార్టీలో చేరి సభ్యత్వం పొందడం జరుగుతుందని ప్రభాకర్ అన్నారు

# లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవములు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి 09**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము, మట్టపల్లి మహక్షేత్రములో



వైకుంఠ ఏకాదశి ఉత్సవములు సందర్భముగా వివిధ సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమములు నిర్వహించబడును. 09-01-2025న శాస్త్రీయ సంగీత కచేరి, హరికథ, బుర్రకథ కార్యక్రమములు మరియు ది:10-01-2025న శ్రీ స్వామి వారికి అభిషేకములు, వేదమంత్ర పఠనములు, నాదస్వర కచేరి, వైకుంఠ ఏకాదశి మహత్యం కార్యక్రమములు జరుగును. ది:10-01-2025 శుక్రవారం ఉదయం గం౹౹ 5-00లకు శ్రీ స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనము అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఇట్టి ఉత్సవమునకు వేలాది మంది భక్తులు విచ్చేయుచున్నందున భక్తుల సౌకర్యార్థం క్యూలైన్స్, షెవర్స్, దేవాలయ పరిసర ప్రాంతములు పారిశుధ్యం, డ్రెసింగ్ రూమ్స్, పార్కింగ్, మెడికల్క్యాంప్, లడ్డూ పులిహోరిర ప్రసాదములు తయారి, శ్రీ సాయి సేవాసంఘం వారు 60 మందిని



ఏర్పాటు చేయుటజరుగును. ఇట్టి ఉత్సవములకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు నిమిత్తం సుమారు 60మంది పోలీస్ సిబ్బంది హుజూర్నగర్ సి.ఐ చరమందరాజు యస్.ఐ పి.బాబు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. మరియు వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ స్వామి వారికి ప్రాతః కాలము నుండి విశేష అర్చనలు, లక్షఆరేపత్రి పూజ మరియు శ్రీ స్వామి వారిని మట్టపల్లి పుర వీధులలో గరుడసేవ శాస్త్రోక్తముగా దేవాలయ అర్చకులచే నిర్వహించబడును. ఇట్టి విషయమును దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, మరియు కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్లు తెలియజేశారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 9 (తెలంగాణ పత్రిక)**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఈ నెల 12వ తేది నాడు పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయం వరకు నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీకి రావాలని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన కార్తీక్ ను తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి మంత్రి పొంగులేటి వెన్నుదన్నుగా ఉంటారని, క్షేత్రస్థాయిలో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులైన కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు



పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయ సూర్య లను చీకటి కార్తీక్ పరిచాయం చేసారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)గురువారం రోజు వాసవి వనిత క్లబ్ జమ్మికుంట ఆధ్వర్యంలో విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు చేసిన ముగ్గులు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి. వాటిలో సెలెక్ట్ చేసి ఫస్ట్ సెకండ్ థర్డ్ ఫోర్త్ కన్సిలేషన్ ప్రైస్ లు కూడా ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామి శెట్టి అఖిలాండం,కార్యదర్శి నూక




సంధ్యారాణి, ట్రెజరర్ దోమ కుంట జ్యోతి, మరియు మాజీ ప్రెసిడెంట్ మద్ది లావణ్య, వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు, మాతృమండలి సభ్యులు. ముక్క జయంతి, చిదురాల జ్యోతి,గుడిపాటి పద్మ, పాఠశాల ప్రధాన ఆచార్యులు మరియు ఆచార్యులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి09**ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలని, లక్ష్యం మేరకు ఓపీ సేవలందించాలని సూచించారు. ఫీల్డ్ కు వెళ్తే మూవ్‌మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని, పీహెచ్‌సీ పరిధిలోని హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు రమేష్, రాజు, జిల్లా టీకాల నియంత్రణ



అధికారి అశోక్, జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి తుకారాం రాథోడ్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఫాం నిర్మాణానికి భూమిపూజ

**చెన్నూర్/జనవరి 9(తెలంగాణ పత్రిక):** మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా మంజూరైన పౌల్ట్రీ ఫామ్ నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ భూమి పూజ నిర్వహించారు. గురువారం గ్రామంలో లబ్దిద్దారురాలు రామటెంకి విజయ కు మంజూరైన పౌల్ట్రీ ఫాం ఆమె వ్యవసాయ క్షేత్రంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ. మూడు లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈజిఎస్ టీఏ లు రాజమల్లు, కుమార్, మాజి సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య,,ఫీల్డ్ అసిస్టెంట్ శెట్టి సత్యనారాయణ లు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## దేవాదాయ, ప్రభుత్వ, అటవీ, వక్ఫ్ భూముల రికార్డులను సిద్ధం చేయండి ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 9:-** గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణ నియంత్రణ, ధరణి దరఖాస్తుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. మండలాల వారీగా నది, వాగులు వంటి ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, రహదారులు, భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు వంటి వాటికి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇసుక అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, వాణిజ్య తదితర వాటికి రుసుము చెల్లించిన వారికే ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణ జరుగకుండా గుర్తించిన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రధాన రహదారులపై తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ, తహసీల్దార్ లు సమన్వయంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను గుర్తించి సీజ్ చేయాలనీ, భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలనీ ఆదేశించారు. రెవెన్యూ,మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణా ను నియంత్రించాలని సూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల ను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తమ్ 1665 దరఖాస్తు లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా చర్చించి త్వరితగతినపరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, దేవాదాయ, అటవీ,వక్ఫ్ తదితర భూములను సర్వే నెంబర్ల వారీగా రికార్డులను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబందించిన రిపోర్టులను అందజేయాలన్నారు. అలాగే మండలాల వారిగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, ఈడిఎం నదీమ్, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో గ్రంథాలయం ఏర్పాటు

## ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



మంగపేట జనవరి 09(తెలంగాణ పత్రిక)మంగపేట మండలంలో రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు వారి ఆధ్వర్యంలో గ్రంధాలయం ఏర్పాటు చేశారు పింగళి నాగరాజు 25 వేల రూపాయల విలువైన గ్రంథాలయ పుస్తకాలు 30- కుర్చీలు, మూడు రాక్స్ (బీరువాలు)లను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్రం సుమతి ట్రస్ట్ చైర్మన్ పింగళి నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ లు కలసి ప్రారంభించారు. గ్రంధాలయ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ములుగు జిల్లాలో ఉన్న రాజుపేట పాఠశాలకు ఇంత విలువైన పుస్తక బాండాగరాన్ని అందించినందుకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు విజ్ఞాన సర్వస్వాన్ని వారి మెదళ్లలో లో నింపడమే ప్రధాన లక్ష్యంగా భావించి ఈ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. కోట్ల విలువైన ధనాన్ని అయినా కొన్ని రోజులకు తింటుంటే కరిగిపోతుంది కానీ విజ్ఞాన భాండాగారం ఎన్ని రోజులైనా ఎంతమందికి అందించిన తరగదు అనే సదుద్దేశంతో ఏజెన్సీలో అందునా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మీద ఇంతటి అభిమానాన్ని విజ్ఞాన సర్వస్వాన్ని గ్రంథాలయ బండాగారాన్ని అందించాలన్న చక్కటి ఆలోచనతో మంచి లక్ష్యంతో పాఠశాలకు విలువైన పుస్తకాలను అందించినందుకు నాకు చాలా ఆనందాన్నిచ్చింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దయానంద్ యోగ గురువు రాంబాబు పాఠశాల ఉపాధ్యాయులు మద్దెల నాగమణి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్ చీపురు రామారావు, కారం గణేష్, రసమల సురేందర్, టి ప్రమీల పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం

## 'కార్పొరేషన్' ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుంది : పల్లపోతు సాయి.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 9(తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం : పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిందేనని, కార్పొరేషన్ ఏర్పాటుతో అభివృద్ధిలో తడబడుతున్న కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి సాదిస్తుందని యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సాయి అన్నారు. పట్టణంలోని పెద్దబజారులో మర్చంట్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూనంనేని సాంబశివరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సాయి మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు కొత్తగూడెం ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు ఊహించని కానుకని, అభివృద్ధి కాముకుడు కూనంనేని ముందుగాని ఆలోచించి కార్పొరేషన్ సాధించిపెట్టాడని తెలిపారు. అనతికాలంలో కొత్తగూడెం ప్రాంతం నగరాలకు ధీటుగా అభివృద్ధి సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో విమానాశ్రయం, హరిత హెటల్ అందుబాటులోకి రానున్నాయని ఇది మరింత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చారుగుండ్ల మురళి, ప్రేమ్ కుమార్ కాండేల్వాల్, దామోదర్ దాస్ అతసీనియా, మనీష్ అగ్రవాల్, పల్లపోతు శ్రీనివాస్, కాపుగంటి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, మొగలి తదితరులు పాల్గొన్నారు.

# పవర్ అఫ్ యుటూబ్ న్యూస్ ఛానల్స్ అసోసియేషన్ జాతీయ, జిల్లాల నియామకం




**తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక : జనవరి 9**.పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శిగా బండ మీది రవి ముదిరాజ్ నియామకం, నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా కొండ లలితా బాయ్ నియామకం,మేడ్చల్ జిల్లా అధ్యక్షునిగా:మిర్యాల నాగరాజు గుప్త నియామకం. హైద్రాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్డు లోని పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షునిగా ఆర్ టి వి 9 మేనేజింగ్ డైరెక్టర్ మిర్యాల నాగరాజు గుప్త ను గురువారం రోజున పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్ అధికారికంగా నియమించడం జరిగింది. అనంతరం బండమీది రవి ముదిరాజ్, కొండా లలితా బాయి, మిర్యాల నాగరాజు గుప్త వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్,అంతర్జాతీయ గౌరవ సలహాదారు పంజాల జైహింద్ గౌడ్, అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా సభ్యులు రెంటాల కరుణ కుమార్,లక్కీరెడ్డి నరసింహ రెడ్డి,చందాలూరి రాంకుమార్,ముత్యాల బాలకృష్ణ, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, వరంగల్, ఖమ్మం జిల్లాల నూతన కమిటీ చైర్మన్ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు షేక్ జానీ, చిరుమర్తి సైదులు,మహ్మద్,గఫూర్,బ్రహ్మచారి,జూకంటి లక్ష్మి,రాజు గౌడ్,రామగిరి కార్తీక్,తీగల చంద్రశేఖర్,మచ్చ నర్సయ్య,బద్రు నాయక్,షరీఫ్,మామిడి అంజయ్య గౌడ్,ఆవుల రాంబాబు నాయుడు,నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కొండ లలితా బాయి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## 146 మంది లబ్ధిదారులు 1,46,16,936 రూపాయల చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ లక్ష్మణ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ బిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్శ హన్మాడ్లు మాట్లాడుతూ ప్రజలు కి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుసున్నది ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారు రైతులకు రుణమాఫీ తో పాటు సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నది జనవరి 26 నుండి రైతు భరోసా సంవత్సరానికి 12000 వేలు భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు వేస్తున్నది కొత్త రేషన్ కార్డు లను జనవరి 26 నుండి మంజురు చేస్తుంది పేద ప్రజలకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం సిఎంరాజశేఖరరెడ్డి ఉచిత కరెంటు ఆరోగ్య శ్రీఅమలు చేశారు నేడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహాలకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 10 లక్షల కి పెంచింది ఈ కార్యక్రమం లో తహసీల్దార్ భూపతి, ఎంపీడివో రాజేందర్ ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ నాయకులు బిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్శ హన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి పర్శరాములు గంగి స్వామి రాంచంద్ర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల తో పాటు గౌరీ శంకర్ జంగం రాజు లక్కం నాంపల్లి బంగ్లా రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# విద్య సకల సమస్యలకు సరిపోయిన పరిష్కారం

## మోడరన్ ఇక్క స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 9 (తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం : విద్యే సకల సమస్యలకు సరిఅయిన పరిష్కారం అని మోడ్రన్ ఇఖ్రా స్కూలు కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. భారత దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు కొత్త గూడెం మున్సిపాల్టీ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో వ ఆడపిల్లల విద్య పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక పురుషుడు విద్యావంతుడు అయితే అది అతని వరకే పరిమితం అని, ఒక మహిళ విద్యావంతురాలు అయితే తరతరాలకు ఉపయోగం కనుక మహిళలు సావిత్రి భాయ్ పూలే, ఫాతిమా షేక్ మార్గం లో నడిచి మహిళలందరిని విద్యావంతులు గా మలచడానికి కృషి చేయాలని కోరారు.ఇస్లాం లో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అని, మానవాళి మార్గదర్శి ఖురాన్ గ్రంథం మొదటి వాక్య అవతరణ "ఇఖ్రా " అంటే చదువు అనే పథం తో ప్రారంభించిబడిందని, 1450 సంవత్సరాలకు పూర్వమే స్త్రీ పురుషులు ఇరువురు తప్పని సరిగా విద్యను అర్జించాలని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అన్నారు.ఈనాడు ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించడం వెనుక ఉన్న ఆ మహనీయులను స్మరించుకుంటూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, విజయ లక్ష్మి, సల్మా, అనితా, నుసరత్, లక్ష్మి ప్రసన్న, నీలా, స్వర్ణ లతీఫా, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొత్తపల్లి విద్యార్థిని ఎంపిక



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9**రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ అండర్17 ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలు అక్టోబర్ 3 నుంచి 5వ తారీఖు వరకు నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలంలో 2024 సంవత్సరంలో నిర్వహించడం జరిగింది దీనిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. దీనిలో జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల విద్యార్థిని కె అక్షయ టెన్త్ క్లాస్ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి మరియు హ్యాండ్ బాల్ కోచ్ భాను తెలియజేశారు జాతీయ స్థాయి పోటీలు జనవరి 10 నుండి 14 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థిని కె అక్షయ తెలంగాణ టీం హ్యాండ్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది ఇందులో భాగంగా జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు కొత్తపల్లి పాఠశాల నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందున కొత్తపల్లి పాఠశాల పేరు ప్రతిష్టలు మరింత పెరిగాయని విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు విద్యార్థినిని కోచ్ భాను ని అభినందించడం జరిగింది కొత్తపల్లి పాఠశాల క్రీడలకు నిలయంగా మారాలని వ్యాయామ ఉపాధ్యాయుడు భాను సేవలను వినియోగించుకోవాలని క్రీడాకారులను అత్యున్నత స్థానానికి ఎదగాలని గ్రామస్తులు కోరుకుంటున్నాను

# జై శ్రీమన్నారాయణ వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి

## ముస్తాబు అయిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం.



**కొడిమ్యాల జనవరి 09. ( తెలంగాణ పత్రిక)**రేపు వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి)ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మూల విరాట్ కు, ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు.శుక్రవారం ఉదయం స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించి,గజమాలలతోపూలమాలలు,తులసి మాలలచే విశేషంగా అలంకరించి,ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని భక్తులకు దర్శనానికి అనుమతిస్తారు.ఇట్టి కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు, దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.భక్తులు సకాలమునకు ఆలయానికి విచ్చేసి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరు.

# కౌడిపల్లి మండలం బిజెపి అధ్యక్షుడిగా రాకేష్ నీ నియమించడం జరిగింది



**నర్సాపూర్ ప్రతినిధి జనవరి:09( తెలంగాణ దినపత్రిక )**మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో బిజెపి అధ్యక్షులగా వెల్మకండ గ్రామానికి చెందిన కాజీపేట రాకేష్ నియమించిన ఎన్నికల ఇంచార్జ్ చంద్రయ్య, జిల్లా కౌన్సిలర్ మెంబర్గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నీరుడి మైపాల్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఎన్నికల అబ్జర్వర్ మీ సార చంద్రయ్య మరియు ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్ రాష్ట్ర నాయకులు మల్లేష్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి పంబ విజయ్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# చిలిపిచాడు మండల బిజెపి అధ్యక్షుడిగా మల్కానీ నాగేష్ నియమించరు



**నర్సాపూర్ ప్రతినిధి జనవరి:09( తెలంగాణ దినపత్రిక )**మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో చిలిపిచేడ్ మండల అధ్యక్షునిగా మల్కాని నాగేష్ అజ్జమర్రి గ్రామానికి చెందిన వ్యక్తిని నియమించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఎన్నికల అబ్జర్వర్ మీసల చంద్రయ్య మరియు ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్ రాష్ట్ర నాయకులు మల్లేష్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి పంజా విజయ్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ పాల్గొనడం జరిగింది.